RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం




Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 13 | సంచిక : 28 | ఆదిలాబాద్ | శుక్రవారం, మే 30, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12



జైహింద్ యాత్ర సభలో సీఎం రేవంత్ హైదరాబాద్‌లోని నిజాంపేటలోగల కొలన్ గోపాల్ రెడ్డి కన్వెన్షన్ లో గురువారం జైహింద్ యాత్ర సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ప్రభుత్వ సలహాదారులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు హాజరయ్యారు.



## ‘ఆపరేషన్ సిందూర్’ ఇంకా ముగియలేదు

### ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారందరిపై భారత్ నిర్ణయాత్మకంగా చర్యలు

### మరోసారి స్పష్టం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

న్యూ డిల్లీ 29 : ‘ఆపరేషన్ సిందూర్’ ఇంకా ముగియలేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారందరిపై భారత్ నిర్ణయాత్మకంగా చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. పాక్ పై ఇప్పటికే మూడుసార్లు వారి సొంతగడ్డపైనే దాడులు చేశామని గుర్తు చేశారు. పశ్చిమ బెంగాల్‌లోని అలీపుర్దువార్ లో ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.‘బెంగాల్ గడ్డ నుంచి 140 కోట్ల మంది భారతీయుల తరఫున ప్రకటిస్తున్నా.. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. పాకిస్థాన్‌ను ఇప్పటికే దాని సొంత గడ్డపై మూడు సార్లు దాడులు చేశాం. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారందరిపై భారత్ నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తుంది. భారతీయ మహిళల గౌరవాన్ని అవమానించిన ఉగ్రవాదులపై దేశ సాయుధ దళాలు ప్రతీకారం తీర్చుకున్నాయి. ఉగ్రవాదులు మన సోదరీమణుల సింధూరాన్ని తుడిచివేశారు. మన సైన్యం సింధూరం శక్తిని వారికి తెలిసేలా చేసింది. ఉగ్రవాదం పట్ల భారత్ జీరో–టాలరెన్స్ విధానాన్ని అవలంభించింది. పాక్ ఎన్నడూ ఊహించని సరిహద్దు ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసింది. వారి భూభాగంలోకి చొచ్చుకెళ్లి మరీ మూడుసార్లు దాడులు చేశాం. ఆపరేషన్ సిందూర్‌తో.. భారత్‌పై దాడి చేస్తే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ప్రపంచానికి చాటిచెప్పాం. ఈ విషయాన్ని పాకిస్థాన్ అర్థం చేసుకోవాలి’ అని ప్రధాని వ్యాఖ్యానించారు.

## డిసెంబర్ నుంచి వచ్చే ఏడాది జూన్ మధ్య బంగ్లాదేశ్‌లో ఎప్పుడైనా ఎన్నికలు

### డిసెంబర్ నుంచి వచ్చే ఏడాది జూన్ మధ్య బంగ్లాదేశ్‌లో ఎప్పుడైనా ఎన్నికలు



న్యూ డిల్లీ మే 29 : పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో నిరసనలు కొనసాగుతున్నాయి. ముహమ్మద్ యూనస్ సారథ్యంలోని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వంపై స్థానికంగా ఒత్తిడి పెంచింది. డిసెంబర్ కల్లా దేశంలో ఎన్నికలు నిర్వహించాలని పలు పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో వేలాది మంది యువజనులు, బీఎన్‌పీ కార్యకర్తలు దేశ వ్యాప్తంగా నిరసన చేపడుతున్నారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ ఎన్నికలపై ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ స్పందించారు. ఈ ఏడాది డిసెంబర్ నుంచి వచ్చే ఏడాది (2026) జూన్ మధ్య ఎప్పుడైనా ఎన్నికలు జరగొచ్చని చెప్పారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న యూనస్.. టోక్యోలో నిర్వహించిన ఓ పబ్లిక్ ర్యాలీలో ఈ మేరకు ప్రకటన చేశారు. కొన్ని సంస్కరణలు చేపడుతున్నట్లు చెప్పారు. సంస్కరణల అమలు తీరును బట్టి ఈ ఏడాది డిసెంబర్ నుంచి వచ్చే ఏడాది జూన్ మధ్యలో ఎన్నికలను నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. గతేడాది బంగ్లాలో రాజకీయ అస్థిరత నెలకొన్న విషయం తెలిసిందే. ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మొదలైన విద్యార్థుల ఉద్యమం హింసాత్మకంగా మారింది. వేలాది మంది నిరసనకారులు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ప్రజా ఉద్యమానికి జడసి ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసి దేశం వీడారు. దీంతో రంగంలోకి దిగిన ఆర్మీ దేశాన్ని తమ చేతుల్లోకి తీసుకుంది. ఆ తర్వాత బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ చీఫ్ అడ్వయిజర్‌గా నోబెల్ బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ బాధ్యతలు చేపట్టారు. గతేడాది ఆగస్టు 8న ఆయన తాత్కాలిక ప్రభుత్వాధినేతగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ దేశంలో మళ్లీ రాజకీయ సంక్షోభం రాజుకుంటున్నది. తన పదవికి రాజీనామా చేస్తానని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మొహమ్మద్ యూనస్ హెచ్చరించినట్లు వార్తలు వెలువడ్డాయి. ఆర్మీ చీఫ్‌కి వ్యతిరేకంగా మరో ఉద్యమాన్ని నిర్వహించాలన్న ఆలోచనతోనే యూనస్ రాజీనామా బెదిరింపులు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ప్రస్తుత రాజకీయ వాతావరణం, నిరసనల మధ్య తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించలేకపోతున్న కారణంగానే రాజీనామా చేయాలని యూనస్ యోచిస్తున్నట్లు విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న నేషనల్ సిటిజన్ పార్టీ(ఎన్‌సీపీ) కన్వీనర్, విద్యార్థి ఉద్యమ నాయకులలో ఒకరైన నహీద్ ఇస్లామ్ బీబీసీకి తెలిపారు. డిసెంబర్ కల్లా దేశంలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది యువజనులు, బీఎన్‌పీ కార్యకర్తలు బుధవారం ఢాకాలో ప్రదర్శన నిర్వహించారు. డిసెంబర్ కల్లా జా తీయ ఎన్నికలు జరగాలని, వెంటనే ఇందుకు సన్నాహాలు ప్రారంభించాలని బీఎన్‌పీ తాత్కాలిక చైర్మన్ తారీఖ్ రెహ్మాన్ డిమాండు చేశారు. లండన్ నుంచి వర్చువల్‌గా ఆయన ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు. యూనస్ ఆశీస్సులతో కొత్తగా విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పడిన నేషనల్ సిటిజెన్ పార్టీకి వ్యతిరేకంగా తమ బలాన్ని ప్రదర్శిస్తూ వేలాది మంది విద్యార్థులు నేటి ర్యాలీలో పాల్గొన్నారు.

## రక్షణ రంగంలోని ప్రధాన కాంట్రాక్టులపై సంతకాలు జరుగుతాయి

### కానీ.. డెలివరీలు మాత్రం ఉండవు

### రక్షణ రంగంలోని కాంట్రాక్టులపై ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ కీలక వ్యాఖ్యలు



న్యూ డిల్లీ మే 29: రక్షణ రంగంలోని కాంట్రాక్టులపై ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం దిల్లీలో జరిగిన బిజినెస్ సమ్మిట్‌లో ఏపీ సింగ్ పాల్గొని మాట్లాడారు. ‘మేము సత్యమార్గాన్ని ఎంచుకున్నాం. దేవుడు కూడా ఇందులో మాకు తోడుగా ఉన్నాడని భావిస్తున్నా. అందుకే ఆపరేషన్ సిందూర్ విజయవంతంమైంది. ఇది దేశ విజయం. ఈ ఆపరేషన్‌ను త్రివిధ దళాలు పకడ్బందీగా ప్రణాళిక ప్రకారం నిర్వహించాయి. ఈ ఆపరేషన్ విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి భారతీయుడికీ నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను’ అని ఆయన తెలిపారు. ఇదే కార్యక్రమంలో రక్షణ రంగంలోని కాంట్రాక్టులపై కీలక వ్యాఖ్యలు చేశారు. రక్షణ రంగంలోని ప్రధాన కాంట్రాక్టులపై సంతకాలు జరుగుతాయి కానీ.. డెలివరీలు మాత్రం ఉండవని వ్యాఖ్యానించారు. ఇక్కడ టైమ్‌లైన్ ప్రధాన సమస్యగా మారిందని పేర్కొన్నారు. ఒక్క ప్రాజెక్టు కూడా సకాలంలో పూర్తైన దాఖలాలు లేవన్నారు. తేజస్ ఎంకే1 చాలా ఆలస్యమైందంటూ తన అసంతృప్తి వెలిబుచ్చారు. ఇక తేజస్ ఎంకే2 ప్రొటోటైప్ అందుబాటులోకే రాలేదన్నారు. ఇక ఆమ్కా ఫైటర్‌కు సంబంధించి ఇప్పటి వరకు నమూనా విమానం కూడా రాలేదంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సాక్షాత్తు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఎదుటే ఎయిర్ చీఫ్ మార్షల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ దేశ విజయం అని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ అన్నారు. త్రివిధ దళాలు కలిసి ఈ ఆపరేషన్‌ను సమర్థవంతంగా అమలు చేసినట్లు చెప్పారు. ఈ ఆపరేషన్ విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి భారతీయుడికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు

## జూన్ 1న బీసీల రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బీసీ రిజర్వేషన్ల అమలు, దేశవ్యాప్తంగా సమగ్ర కులగనన, భవిష్యత్తు బిసి ఉద్యమ కార్యాచరణ పై చర్చించడానికి జూన్ 1వ తేదీన హైదరాబాదులోని బంజారాహిల్స్ లో ఉన్న కళింగ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేడు ఒక ప్రకటనలో వెల్లడించారు ఈ సమావేశానికి రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి బీసీ సంక్షేమ సంఘం, అనుబంధ సంఘాల బాధ్యులు, బీసీ సంఘాల ప్రతినిధులు, నియోజకవర్గ నేతలు హాజరు కావాలని ఆయన కోరారు రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, స్థానిక సంస్థలలో 42% బీసీ రిజర్వేషన్ అమలు, త్వర%ౌళి8:34



జూఎ, 29/05/2025రిూాఎం ఛ్మీఁట%: కంపెనీ సమాచారం కోసం బెదిరించే వారిని లెక్క చేయవద్దు గోప్యత గల కంపెనీ డాక్యుమెంట్లను బయటి వారికి ఇస్తే కఠిన చర్యలుబెదిరింపులకు, ఒత్తిడికి గురి చేసే వారి సమాచారం యాజమాన్యానికి తెలియజేయండి -సింగరేణి ఉద్యోగుల అధికారులకు సింగరేణి డైరెక్టర్ (పీపీ అండ్ పర్సనల్ ) సూచనసింగరేణి భవన్, మే 29, 2025...సింగరేణి సంస్థకు సంబంధించిన గోప్యనీయ సమాచారాన్ని తమకు ఇవ్వాల్సిందిగా కొందరు వ్యక్తులు కంపెనీ ఉద్యోగులని, అధికారులని బెదిరిస్తున్నట్లు, ఒత్తిడికి గురి చేస్తున్నట్లు తెలుస్తోందని, ఇటువంటివారు ఏ స్థాయిలో ఉన్న వారైనా లెక్క చేయాల్సిన అవసరం లేదని, కంపెనీకి సంబంధించిన సమాచారాన్ని, కానీ డాక్యుమెంట్లను కానీ ఇతరులెవ్వరికీ ఇవ్వకూడదని సంస్థ డైరెక్టర్ పి పి మరియు పర్సనల్ గురువారం నాడు ఒక సర్క్యులర్ లో పేర్కొన్నారు. కీలకమైన శాఖల్లో ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తున్న అధికారులు, ఉద్యోగులు తమ విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా ఉండాలని, గోప్యత పాటించాలని, బయటి వ్యక్తుల బెదిరింపులు లేదా ఒత్తిడులకు లోనై, కీలక సమాచారాలను, డాక్యుమెంట్లను ఇతరులకు అందజేయడం దుష్ప్రవర్తనగా భావించటం అవుతుందని హెచ్చరించారు. ఎవరి ప్రలోభాలకు, బెదిరింపులకు గురికావాల్సిన అవసరం లేదని తెలిపారు. గోప్యత గల సమాచారం కోసం డిమాండ్ చేస్తూ, ఒత్తిడి చేసే వ్యక్తుల సమాచారాన్ని యాజమాన్యానికి తెలియజేయాలని, ఈ విధంగా ఫిర్యాదు చేసే వారి సమాచారం బయటకు వెల్లడి కాకుండా కంపెనీ జాగ్రత్త వహిస్తుందని, బెదిరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ హెచ్చరిక తర్వాత కూడా ఎవరైనా కంపెనీ యొక్క కీలకమైన, గోప్యనీయ సమాచారాన్ని బయటకు వెల్లడించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన ఆదేశించారు. అలాగే కంపెనీలో వివిధ కింది శాఖల నుండి పై శాఖల వారికి పంపించే నోట్ ఫైల్స్, ముఖ్యమైన పత్రాలను అత్యవసర సందర్భంలో కంపెనీ మెయిల్ ద్వారా పంపించవచ్చని, కానీ వాట్సాప్ ద్వారా మాత్రం పంపించకూడదని మరొక సర్క్యులర్ లో డైరెక్టర్ పా హెచ్చరించారు. వాట్సప్ ద్వారా పంపిస్తున్న సమాచారం ఇతరులకు లీక్ అయ్యే అవకాశం ఉంది. కాబట్టి దీనిని కంపెనీ నోట్ ఫైల్స్, సమాచార ఫైల్స్ పంపించడానికి వినియోగించవద్దని ఆయన ఆదేశించారు.

## సురవరం ప్రతాపరెడ్డి జయంతి అధికారికంగా నిర్వహణకు కృషి చేస్తా

### సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన సురవరం ప్రతాపరెడ్డి

### రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి



హైదరాబాద్ :సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన సామాజికవేత్త, కవి, రచయిత, ప్రముఖ సంపాదకులు, బహుముఖ ప్రజ్ఞాశాలి, బహు బాషా కోవిదులు, గ్రంథాలయాల అభివృద్ధికి తపించిన సురవరం ప్రతాపరెడ్డి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం తరఫున అధికారికంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి అన్నారు. గురువారం రవీంద్ర భారతిలో నిర్వహించిన సురవరం ప్రతాపరెడ్డి 129వ జయంతి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ సురవరం ప్రతాపరెడ్డి దశాబ్దం క్రితమే తెలంగాణ గళం గట్టిగా వినిపించారని, అన్ని సామాజిక వర్గాలలో చైతన్యాన్ని రగిల్చిన గొప్ప వ్యక్తి అని చిన్నారెడ్డి పేర్కొన్నారు.

అంతటి మహనీయుని పేరును తెలుగు యూనివర్సిటీకి పెట్టిన ఘనత ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఆయన అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేస్తానని చిన్నారెడ్డి తెలిపారు. సురవరం గొప్ప పరిశోధకులు అని, సొంతంగా 11 వేల పుస్తకాలు సేకరించి భావి తరాల కోసం రెడ్డి హాస్టల్ లైబ్రరీలో భద్ర పర్చారని చిన్నారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ వెలుదండ నిత్యానంద రావు, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి, ప్రముఖ సాహితీ విమర్శకులు, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారి ఏనుగు నర్సింహా రెడ్డి, సురవరం కృష్ణ వర్ధన్ రెడ్డి, నిర్వాహకులు బడే సాబ్, మనోహర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, సరోజినీ దేవి, కొండా లక్ష్మీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు పుస్తకాలను చిన్నారెడ్డి ఆవిష్కరించారు.

# సంపాదకీయం

## నేతల మాటలు.. రగిలిన మంటలు

బాధ్యతాయుతమైన వ్యక్తులు మాట్లాడే మాటలు, వ్యవహార శైలి సమాజంలో సామాన్య ప్రజానీకానికి ఆదర్శంగా ఉండాలి. రాజ్యాంగబద్ధమైన పదవులలో ఉన్న ఎంఎల్ఎలు, ఎంపిలు, మంత్రులు జాతి గౌరవాన్ని, దేశ సమగ్రతను పెంపొందించే విధంగా మాట్లాడాలి. దురదృష్టవశాత్తు నేడు దేశంలో ప్రజాప్రతినిధులు మాట్లాడే భాష రోజుకురోజుకూ దిగజారిపోతోంది. జాతి ఐక్యతకు పాటుపడుతామని ప్రమాణం చేసిన వారే జాతి సమగ్రతకు హాని కలిగించేలా మాట్లాడుతున్నారు. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకొని సైనికుల త్యాగాలను, సామర్థ్యాన్ని కీర్తిస్తూ వారికి అండగా ఉండాల్సిన రాజకీయ నాయకత్వం సైనికులను అవమానకరపు మాటలతో వేధిస్తోంది. కులాలను, మతాలను సైన్యానికి ఆపాదిస్తూ దిగజారుడు మాటలతో దేశపరువును మంటగలుపుతున్నారు. వారానికో ఎపిసోడ్ మాదిరిగా ప్రజా ప్రతినిధులు చేస్తోన్న అడ్డగోలు, రోత వ్యాఖ్యలతో ప్రజలు దిగ్భ్రాంతికి లోనవుతున్నారు. సైన్యాధికారిణి కల్నల్ సోఫియా ఖురేషిపై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి విజయ్ షా నిసిగ్గుగా చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా దేశప్రతిష్టను దిగజార్చాయి. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి మీడియాకు వివరాలు అందించిన కల్నల్ సోఫియా ఖురేషికి మతాన్ని ఆపాదిస్తూ ఉగ్రవాదుల సోదరిగా వర్ణించి దేశగౌరవానికి తలవంపులు తెచ్చాడు. మంత్రి విద్వేషపు మాటలపై మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు ప్రవర్తించింది. చివరకు ఆ రాష్ట్ర హైకోర్టు మంత్రి వ్యాఖ్యలను సుమోటాగా తీసుకుని కేసు పెట్టమని ఆజ్ఞాపించటంతో అతని నోటిదూల తీవ్రత తెలుస్తోంది. హైకోర్టు కేసు నుంచి విముక్తి కోసం విజయ్ షా సుప్రీం కోర్టు మెట్లెక్కితే క్షమాపణలు చెప్పమని ఆజ్ఞాపించింది.

విజయ్ షా క్షమాపణ చెప్పిన విధానాన్ని కూడా సుప్రీం కోర్టు ఆక్షేపించింది. మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పడానికి అభ్యంతరం ఏంటని నిలదీసింది. ముగ్గురు సభ్యులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయమని మధ్యప్రదేశ్ డిజిపిని ఆదేశించడంతో సిట్ ఏర్పాటు కాబడి మంత్రి వ్యాఖ్యలపై దర్యాప్తు చేస్తోంది. మంత్రి నోటి దురుసుతనంపై దేశంలోని వివిధ వర్గాల ప్రజలు, మేధావులు నిరసనను వ్యక్తం చేసినప్పటికీ మధ్యప్రదేశ్ ప్రభుత్వం అతనిని మంత్రివర్గం నుంచి తప్పించే ప్రయత్నం చేయలేదు. సుప్రీం కోర్టు ఈ వ్యవహారంలో పలు దఫాలుగా విజయ్ షా వ్యాఖ్యలపై అసహనాన్ని, ఆగ్రహాన్ని వ్యక్తం చేసినప్పటికీ భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం అతనిపై ఏ చర్యా తీసుకోకపోవడం దేశప్రజలను కలవరపెడుతోంది. ఉత్తరప్రదేశ్ సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు మాజీ ఎంపి రామ్ గోపాల్ యాదవ్ బిజెపి నాయకులకు తానేమి తక్కువ కాదన్నట్లు అవాకులు, చవాకులు పేలాడు. సైనికాధికారులకు కులం, మతం అంటగడుతూ విద్వేషాన్ని రాజేశాడు. కల్నల్ సోఫియా ఖురేషిని మత ప్రాతిపదికపై బిజెపి మంత్రి విమర్శలు చేశాడని తను పనికిమాలిన వ్యాఖ్యలు చేశాడు. కల్నల్ సోఫియా ఖురేషి తోపాటు మీడియా బ్రీఫింగ్‌లో పాల్గొన్న వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, వైమానిక దాడులను వివరించిన ఎయిర్ మార్షల్ ఎకె భారతి కులాలను ఎంచి అనుచితంగా మాట్లాడాడు. రాజకీయ నాయకులు ఓటు బ్యాంకును స్థిరం చేసుకోవడానికి దేశంలో కుల, మత, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడం పరిపాటి. దేశ రక్షణకోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడి పనిచేసే సైనికుల మధ్య కులాల అడ్డుగోడలు కట్టడం సరైంది కాదనే ఇంగిత జ్ఞానం కూడా అతనికి లేకపోయింది. రేయింబవళ్లు కంటిమీద కునుకు లేకుండా సరిహద్దులో కాపలాకాస్తున్న సైన్యానికి కులాల, మతాల ముసుగు తొడగడంతో పొరుగు దేశాల ముందు దేశం పరువు మసకబారింది.

మధ్యప్రదేశ్ మంత్రి మాట్లాడిన మాటల మంటలు చల్లారక ముందే ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జగదీష్ దేవ్డా ప్రజలపై, సైన్యంపై విషం చిమ్మాడు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు ప్రజలు, సైన్యం ప్రధాని మోడీ కాళ్లకు మొక్కాలని అవమానించే రీతిలో మాట్లాడాడు. వాస్తవానికి ఇతరులకు గౌరవ మర్యాదలు ఇవ్వడంలో మోడీ ఎప్పుడు ముందుంటారు. ప్రధాని తనను కలవడానికి వచ్చే ప్రతిభావంతుల కాళ్లకు నమస్కారం చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. మోడీకి ఇటువంటి నేపథ్యం ఉన్న పరిస్థితులలో దేశ ప్రజలు, సైన్యం ప్రధాని కాళ్లు మొక్కాలని ఉప ముఖ్యమంత్రి చెప్పడంలో ఔచిత్యం ఏమిటో తెలియడం లేదు. సైనికులు తమ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి తెలియజేసినందుకు కాళ్లు మొక్కాల్సి ఉండేనా? సైన్యం ధైర్యసాహసాలతో ఉగ్రవాద స్థావరాలు నేలమట్టం చేసి పాకిస్తాన్‌ను కాళ్ళబేరానికి తీసుకొచ్చినందుకు సాగిలపడాలా? ప్రధానమంత్రి తీసుకునే నిర్ణయానికి ప్రజలు, ప్రతిపక్షాలు మద్దతు ఇచ్చి ఐక్యంగా నిలబడినందుకా? మొదలగు ప్రశ్నలకు కమలనాథుల నుంచి సమాధానం ఆశించడం వృథా ప్రయాసే అవుతుంది. దేశవ్యాప్తంగ ఓ వైపు పాకిస్తాన్ కుతంత్రాలను ప్రపంచానికి చాటిచెప్పేందుకు దౌత్యప్రచారానికి కమిటీలను నియమిస్తున్న కేంద్ర ప్రభుత్వం, మరోవైపు దేశంలోపల సైన్యంపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్న తమ నాయకులను అదుపులో పెట్టలేకపోవడం విస్మయం కలిగిస్తోంది. దేశంలో పహల్గాం ఉగ్రదాడి,

అనంతరం జరిగిన ఆపరేషన్ సిందూర్ పరిస్థితులపై బిజెపి నాయకులు మాట్లాడే మాటలకు అడ్డూ అదుపు లేకుండాపోతోంది. తాజాగా హర్యానా బిజెపి రాజ్యసభ సభ్యుడు రామచందర్ జంగ్రా ఉగ్రదాడిలో భర్తల ప్రాణాలు కోల్పోయిన మహిళలపై నోరు పారేసుకున్నాడు. భర్తలను కోల్పోయిన మహిళలకు స్ఫూర్తి, విరోచిత లక్షణాలు లేవని ఉగ్రవాదులను వేడుకునే బదులు తిరగబడాల్సిందని నాలుకకు పని చెప్పాడు. విచక్షణా రహితంగా కాల్పులు జరుపుతున్న ఉగ్రమూకలపై నిస్సహాయులైన మహిళలు ఏ రకంగా పోరాటం చేస్తారో అతని మేధస్సుకే తెలియాలి. గతంలో జాతిపిత మహాత్మా గాంధీని హత్య చేసిన నాథూరామ్ గాడ్సేను దేశభక్తుడిగా పార్లమెంటు సాక్షిగా బిజెపి ఎంపి ప్రజ్ఞా సింగ్ ఠాకూర్ కీర్తించింది. రూ. 100 కోసం రైతు చట్టాల వ్యతిరేక నిరసన దీక్షలో మహిళా రైతులు కూర్చున్నారని ఎంపి కంగనా రనౌత్ ఎగతాళి చేసింది. జాతిపితపై, రైతులపై చేసిన విషపూరిత వ్యాఖ్యలకు గాను ప్రజ్ఞా సింగ్ ఠాకూర్, కంగనా రనౌత్ పై బిజెపి ఆనాడే కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకుని ఉంటే నేడు ప్రజలు, సైనికులు, వితంతువులపై అవమానకర, విద్వేష మాటలు వచ్చి ఉండేవి కావు. కొంతమంది ప్రజాప్రతినిధులు ప్రధాన వార్తా స్రవంతిలో ఉండటానికి ఆలోచన రహితంగా ఏదిపడితే అది మాట్లాడటం, తరువాత క్షమాపణలు చెప్పటం, వ్యాఖ్యలను మీడియా వక్రీకరించిందని బుకాయించటం అలవాటైపోయింది. ఢిల్లీలో జరిగిన ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల సిఎంలు, డిప్యూటీ సిఎంల మీటింగ్‌లో కీలకమైన అంశాలపై మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాలని, నోరు జారొద్దని సుతి మెత్తగా మోడీ చేసిన హెచ్చరిక ఏమాత్రం పని చేస్తుందో వేచి చూడాలి. దేశఐక్యత, సంస్కృతి సంప్రదాయాలు, గౌరవ మర్యాదలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పే బిజెపి తమ నాయకులు ఇష్టాను రీతిగా మాట్లాడే మాటలను అదుపు చేయనట్లయితే ప్రజల విశ్వాసాన్ని కోల్పోక తప్పదు.

# తెలుగు చిత్రసీమలో దాసరిది నూతన ఒరవడి

తెలుగు సినిమా రంగంలో ఆయన ఒక ట్రెండ్ సెట్టర్. చిత్ర నిర్మాణంలో ఏ విభాగంలో నైనా ఆయనది ప్రత్యేక శైలి. అయన ప్రత్యేక గుర్తింపు పొందిన సినిమా దర్శకులు, విలక్షణ నటులు, గీత, సంభాషణ రచయిత, చిత్ర నిర్మాత. అత్యధిక చిత్రాల దర్శకునిగా తెలుగు, హిందీ భాషల్లో 151 సినిమాలకు దర్శకత్వం వహించడం ద్వారా 'లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు'ల్లోకి ఎక్కారు. గిన్నిస్ బుక్ లో స్థానం పొందారు. 53 సినిమాలు స్వయంగా నిర్మించారు. 250 పైగా చిత్రాలలో సంభాషణ రచయితగా లేదా గీత రచయితగా పని చేశారు. తెలుగు, తమిళం , కన్నడ భాషా చిత్రాలలో నటించి, నటనకుగాను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ నటునిగా బహుమతి కూడా పొందారు. అంతేకాదు రాజకీయ నాయకులు, కేంద్ర మంత్రిగా సుపరిచితులు. ఆయనే బహుముఖ ప్రజ్ఞాశాలి దాసరి నారాయణరావు. దాసరి నారాయణరావు ( మే 4, 1947 – మే 30, 2017) కళాశాలలో చదివే రోజులలో బీ.ఏ డిగ్రీతో ఉత్తీర్ణులు కావడంతో పాటు దాసరి అనేక నాటక పోటీలలో కూడా పాల్గొనేవారు. అనతి కాలంలోనే ప్రతిభ గల రంగ స్థల నటుడిగా, నాటక రచయితగా చిత్ర దర్శకుడిగా గుర్తింపు పొందారు. మోహన్ బాబు, ఆర్. నారాయణమూర్తి, కోడి రామకృష్ణ, రేలంగి నరసింహారావు, రవిరాజా పినిశెట్టి తదితర నటులు, దర్శకులు, ఎందరో సాంకేతిక నిపుణులను దాసరి తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయం చేశారు. సినీ రంగానికి పరిచయం చేసి ఎదిగేందుకు చేయూత అందించారు. ఒక సమయంలో ఆయన పేరిట తెలుగు నేలపై 18వందలకు పైగా దాసరి అభిమాన సంఘాలు ఉండేవంటే సామాన్యం కాదు. ఆదుర్తి సుబ్బారావు దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా, శిష్యరికం చేసి సినిమా దర్శకత్వంలో తనకంటూ ఓ ప్రత్యేకశైలిని అలవర్చుకున్నారు. తర్వాత భిన్నమైన చిత్రాలను రూపొందించారు. 1974లో తాతా మనవడు సినిమాతో సినీ ప్రస్థానం ప్రారంభించిన దాసరి తొలి సినిమాకే నంది అవార్డు అందుకొని సంచలనం సృష్టించారు. తాతా మనవడు, స్వర్గం నరకం, మేఘసందేశం, మామగారు అనేక అవార్డులు తెచ్చిపెట్టాయి. మేఘ సందేశం చిత్రాన్ని కేన్స్, షికాగో, మాస్కో అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో ప్రదర్శించారు. దాసరి తిసిన బొబ్బిలి పులి , సర్దార్ పాపారాయుడు చిత్రాలు నందమూరి తారక రామారావు రాజకీయ ప్రవేశములో ప్రధానపాత్ర వహించాయి. మామగారు, సూరిగాడు, ఒసేయ్ రాములమ్మ చిత్రాలు దాసరి నటనా కౌశలానికి మచ్చు తునకలుగా మిగిలాయి. ఆ సినిమాలలో నటనకు దాసరి అనేక విమర్శకుల ప్రశంసలు, బహుమతులు అందుకున్నారు. 1947, మే 4న పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లులో జన్మించారు. ఆయన తండ్రి తరం వరకూ వారి కుటుంబంలో ఎవరూ చదువు కోలేదు. దాసరిని చదివించే క్రమంలో, ఆరో తరగతి కొచ్చేసరికి వారి ఆర్థిక పరిస్థితి బాగా దెబ్బతింది. స్కూలు ఫీజు మూడుం పావలా కట్టడానికి కూడా డబ్బులేక బడి మాని, ఒక వడ్రంగి దుకాణంలో నెలకు రూపాయికి పని చేయాల్సి వచ్చింది. అయితే ఒక మాస్టారు సాయంతో మళ్ళీ చదువు కొనసాగించారు.రామోజీ రావు వార్తాపత్రిక ఈనాడుకు ధీటుగా భావించి ఉదయం దినపత్రికను ఆయన ప్రారంభించి, కొత్త జర్నలిజానికి పురుడు పోశారు.

ఎందరినో జర్నలిస్టులు తీర్చిదిద్దారు. రాజీవ్ గాంధీ పాలనా కాలములో, దాసరి కాంగ్రెస్ పార్టీ పక్షాన ఔత్సాహికులై ఎన్నికల ప్రచారము సాగించారు. రాజీవ్ హత్యానంతరం పార్టీకి కాస్త దూరంగా జరిగారు. 1990 దశకం చివరిలో ఆయన తెలుగు తల్లి పేరిట రాజకీయ పార్టీని ప్రారంభించారు. ఈ పార్టీకి కోస్తా ప్రాంతాలలోని కాపు వర్గాల నుండి మంచి స్పందన లభించింది. తర్వాత మాత్రం కాంగ్రెస్ పార్టీకి అనుకూలురై, కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభకు ఎన్నిక అయ్యారు. బొగ్గు, గనుల శాఖకు కేంద్ర మంత్రిగా వ్యవహరించారు. సోనియా గాంధీకి సన్నిహితులుగా మెదిలారు. 1974లో తాతా మనవడు చిత్రానికి నంది అవార్డు, స్వర్గం నరకం సినిమాకు ఉత్తమ చిత్రంగా బంగారు నంది బహుమతి , 1983లో మేఘ సందేశం చిత్రానికి గాను ఉత్తమ దర్శకుడిగా నంది అవార్డు, 1992లో మామగారు చిత్రానికి గాను ఉత్తమ నటుడు నంది అవార్డు, 1986లో తెలుగు సంస్కృతి , తెలుగు చిత్ర రంగం నకు ఆయన చేసిన సేవలకు గాను ఆంధ్రా విశ్వ విద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్, ఫిల్మ్ ఫేర్ అవార్డు 6 సార్లు, మద్రాసు ఫిల్మ్ ఫాన్స్ అవార్డ్ 5 సార్లు, సినీ హెరాల్డ్ అవార్డ్ 10 సంవత్సరాలు వరసగాను పొందారు. జ్యోతిచిత్ర నుండి సూపర్ డైరెక్టర్ అవార్డ్ కు 3 సార్లు, పాత కాలం నాటి ఆంధ్రపత్రిక నుండి ఉత్తమ దర్శకుడిగా 6 సార్లు ఎంపిక అయ్యారు. తెలుగు సినీ పరిశ్రమలో ఎన్టీఆర్, దాసరి నారాయణ రావు సూపర్ హిట్ కాంబినేషన్ కాగా... ఎన్టీఆర్ రాజకీయాల్లో ప్రవేశించిన సమయానికి దాసరి తెరకెక్కించిన చిత్రాలు ప్రధాన పాత్రలు పోషించాయి. ఎన్టీఆర్, దాసరి నారాయణ రావు కలయికలో మొదటి సారి 'మనుషులంతా ఒక్కటే' సినిమా రాగా, బాక్సాఫీస్ సూపర్ హిట్‌గా నిలిచింది. ఎన్టీఆర్, దాసరి నారాయణ రావు కలయికలో వచ్చిన రెండో చిత్రం 'సర్కస్ రాముడు'. మూడో చిత్రం 'సర్దార్ పాపారాయుడు'. నాలుగో చిత్రం 'విశ్వరూపం'. ఐదో చిత్రం 'బొబ్బిలి పులి' ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ సక్సెస్ అయింది. తెలుగు ప్రజల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన దాసరి నారాయణరావు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ 2017 మే 30న మరణించారు.

# దైవసమానులు గుండి రాజర్షి

ఆయన కర్మయోగి. అష్టాదశ పురాణాలను ఔపోసన పట్టి, వేద వేదాంగ సకల శాస్త్రాలపై సాధికారికత కలిగి ఎలాంటి పౌరాణిక సందేహాన్ని అయినా నివృత్తి చేయగలిగిన అపర వేదవ్యాసుడు ఆయన. నిరంతర తపోనిష్టతో, నిత్యభాగవత పారాయణము మందే మునిగి తేలి, సిద్ధిపొందిన తాపసి ఆయన. దివంగత ప్రధాని పి.వి. నరసింహా రావు మొదలుగాగల అగ్ర నేతలు, కవిసామ్రాట్ విశ్వనాథ లాంటి సాంప్రదాయ కవులు, ప్రాచ్య పాశ్చాత్య విద్యావేత్తలు ఎందరి చేతనో పలుమార్లు దర్శింపబడి మహామహులచే పూజింప బడిన పరమ భాగవతోత్తముడు ఆయన. ఆయనే గుండి రాజర్షిగా పేరెన్నిక గన్న గుండి రాజన్న శాస్త్రి. ధర్మపురి క్షేత్ర గోదావరి తీరాన గుడి నిర్మించబడి, విగ్రహ ప్రతిష్ఠ జరిగి, నిత్య పూజలు అందుకుంటున్న దైవ సమానులు గుండి రాజర్షి. భారతీయ ప్రాచీన ఆర్ష విద్యలకు నెలవై, హైందవ సనాతన సాంప్రదాయాలకు పట్టుకొమ్మయై, వేద సంస్కృతి సభ్యతలకు ఆలవాలమై, వరదాయినిగా, భక్తి ముక్తి ప్రదాయినిగా తెలుగునేలపై వాసికెక్కిన, గోదావరి తీరస్త పవిత్ర తీర్థ రాజం ధర్మపురి క్షేత్ర కీర్తి ప్రతిష్టలను, దశదిశలా వ్యాపింప జేశారు, అపర వేదవ్యాసులుగా కీర్తించబడే గుండి రాజర్షి... వ్యాస, వాల్మీక, కాళిదాస, కాణాద, పైల, జెమిని, పరాశర ఆపస్తంభ అది మునులు ఋషులు, యోగులు, కర్మిష్ఠులు, పరివ్రాజకుల, ఆధ్యాత్మికుల వార సత్వాన్ని కొనసాగిస్తూ, దేవతా పూజలతో, ఆధ్యాత్మిక ఆది భౌతిక కార్యక్రమాలను, అక్షయ నిధులైన పురాణ ప్రవచనాలను, క్షేత్ర రాజం పరిరక్షిస్తూనే ఉంది. ఆ సంప్రదాయ ఆచరణ క్రమంలో "అపర వేదవ్యాసులు" గా పేరెన్నికగన్న రాజన్న శాస్త్రి తన స్వగృహంలో ప్రవచనాలను నిర్వహించగా, దివంగత భారత ప్రధాని పీవీ నరసింహారావు, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, ఆచార్య దివాకర్ల వెంకటావధాని, తెన్నేటి విశ్వనాథం, విశ్వనాథ సత్యనారాయణ లాంటి మహామహులు ఎందరో, ప్రత్యేకించి ఈ క్షేత్రానికి వచ్చి, రాజన్న శాస్త్రి, భాగవత ప్రవచనాలను విని, ఆధ్యాత్మిక లోకాలలో విహరించి, ఆయనకు ప్రణమిల్లిన సంఘటనలు, క్షేత్ర వాసులకు చర్విత చర్వణలే. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణచే "మ్రోయు తుమ్మెద" లో వర్ణించ బడినట్లుగా, గుండి రాజన్న శాస్త్రి అష్టాదశ పురాణాలను, నిరంతరం అధ్యయనం చేస్తుండగా పాశ్చాత్య పండితులెందరో, పౌరాణిక సందేహ నివృత్తికై శాస్త్రి వద్దకు వెళ్లిన సంఘటనలు, క్షేత్రవాసులకు నిత్యజ్ఞాపకాలే. సాక్షాత్తు "వేదవ్యాస అవతారం"గా భావించబడే రాజన్న శాస్త్రి విగ్రహ ప్రతిష్ట చేసి, ఆలయం నిర్మించి, నిత్య పూజలు జరపడం విశేషం. ధర్మపురి క్షేత్రంలో గుండి లక్ష్మీ నరసింహ ఘనాపాఠి లక్ష్మీ నరసమ్మ దంపతులకు 1893 డిసెంబర్ 9న జన్మించిన శాస్త్రి, గుండి పాపయ్య కుటుంబానికి దత్తపుత్రులైనారు. బాల్యం నుండే ప్రహ్లాదాదుల వలె పరమాత్మ చింతనాపరులై, దివ్య ప్రబంధాదుల గానం చేస్తూ, ప్రాథమిక విద్య ఉర్దూ భాషలో జరిగినా, అష్ట వర్షములకే ఉపనయన సంస్కారులై, గాయత్రీ మంత్రోపాసకులై, వేదాధ్యయనాలు తండ్రి వద్ద చేసి, లీలావతి గణిత సాధన, మంథని చెందిన గట్టు కృష్ణశాస్త్రి వద్ద అమర భాష శాస్త్రాలను నేర్చుకున్నారు. అనంతరం వేద వేదాంగ, శాస్త్ర ఆగమ, ప్రస్థాన త్రయ, సాయణ భాష్య, శాంతి పాఠాలను రామాయణ, భారత, భాగవతాది పురాణాలు, ప్రధానంగా భాగవత బ్రహ్మసూత్రాలను కంఠోపాఠంగా చెప్పగలిగిన, అసాధారణ ధారణ శక్తి సంపన్నులైనారు. స్థానిక లక్ష్మీనరసింహ ఆలయంలో, కొంతకాలం నిరంతర భాగవత సప్తాహ యజ్ఞాలను నిర్వహించారు. ఉష: కాల మందే లేచి, నిత్య గోదావరి స్నానం, సంధ్యావందనం, ధ్యాన, ధారణ, పూజ, ఉపాసన, పారాయణ ఆది సత్కార్యా చరణలు నిత్య కృత్యాలుగా కలిగి ఉండేవారు. సమకాలీన సలక్షణ వేద ఘనాపాటిల సన్నిధిలో, వేదార్థ, ఉపనిషత్, భాష్య ప్రవచనం గావించేవారు.

భక్త బృందం సమేతంగా, రాత్రి సత్సంగ, భక్తి మయ జాగరణలు, సంగీత సభలు, సాహితీ గోష్టులు, భజనలతో గడిపేవారు. ప్రధానంగా ధర్మపురి దేవస్థానంలో, వైకుంఠ ఏకాదశి, నరసింహ నవరాత్రులు, శివరాత్రులు, ఉగాది, ఆదిగా పర్వదిన వేడుకలను ప్రారంభించి ఆచరింప చేశారు. పిత్ర స్వార్జితములను, దానధర్మాలకు సన్మానాలకు ధారపోసి, దాన గుణం సంపన్నులైనారు. బాలబాలికలచే, సంస్కృతం మాట్లాడింప చేస్తూ బాలురను శృతి, స్మృతి, పురాణ, కావ్య భక్తిరస ప్రధాన శ్లోకాలు, పద్యాలను కంఠస్తం చేయించేవారు. 1966 విజయదశమి నాడు క్షేత్ర రామలింగేశ్వరాలయంలో, సంస్కృతాంధ్ర డిగ్రీ ప్రాచ్య కళాశాల ప్రారంభించి, ప్రాణప్రతిష్ట గావించారు. నాటికీ, నేటికీ ఈ కళాశాల వేలాది మంది భాషా పండితుల తయారీ కేంద్రంగా భాసిల్లుతుండడానికి కారణ భూతు లైనారు. దేశ విదేశీయులు, శాస్త్రి దర్శనం చేసుకొని, పలు సందేహాలు నివృత్తి చేసుకునేవారు. శ్రీ శ్రీ శ్రీ శృంగేరి, కంచి కామకోటి, పుష్పగిరి, హంపి, పీఠాధిపతులు, శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ పెద్ద జీయర్ స్వామి, తదితర జగద్గురు వులు క్షేత్రానికి విచ్చేసిన అన్ని సందర్భాలలోనూ, వారి సన్నిధిన అష్టాదశ పురాణ సందర్భాలను ప్రవచించి, వారిచే సన్మానితులు అయినారు. పి.వి. నరసింహా రావు, బూర్గుల రామకృష్ణారావు, మర్రి చెన్నారెడ్డి, దామోదరం సంజీవయ్య తెన్నేటి విశ్వనాథం, విశ్వనాథ సత్యనారాయణ, దివాకర్ల వెంకటావధాని, బిరుదు రామరాజు, మార్కండేయ శాస్త్రి, కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, మల్లాది చంద్రశేఖర శాస్త్రి తదితరులు, పలుమార్లు రాజర్షి వద్దకు ఏతెంచి పునీతుల మైనా మని భావించి, అపర వేదవ్యాసులుగా కీర్తించిన సందర్భాలు అనేకానేకాలు. 84 సంవత్సరాలు జీవించి, ధర్మపురి వాసులను సన్మార్గమున నడిపి, 1975 మే 30న జీవన్ముక్తులై శివైక్యం పొందారు. శాస్త్రి మనమడు గుండి విష్ణు ప్రసాద్ చొరవతో, ఆయన సతీమణి ప్రొఫెసర్ వారిజా రాణి సంపాదకత్వంలో, లబ్ద ప్రతిష్టులైన వారి ప్రత్యేక వ్యాసాలతో అపూర్వ, అపురూప, అమూల్య పుస్తకం అచ్చు వేసి, రాజర్షి గురించి పలు అంశాలు పొందు పరచ గలిగారు. "భగవత్ సాన్నిహిత్య సాధనకు సాధువులే కానక్కరలేదని, కౌటింబిక జీవన విధానంలోనూ, భగవానుని భక్తితో కొలిస్తే, ముక్తి లభించగలదని", కొత్త సంప్రదాయానికి పురుడు పోసి, నిత్య నిరంతర పురాణ ప్రవచనాలు నిత్యానందంగా భావించి, సిద్ధి పొందిన తాపసి రాజ రుషికి గోదావరి తీరాన, రామమందిర సమీపాన, స్థిర విగ్రహ ప్రతిష్ట గావించి, గుడి కట్టి నిత్య పూజలు నిర్వహించడం, ధర్మపురి వాసులు చేసుకున్న పురాకృత సుకృతం.

# తెలుగు సాహిత్యానికి తత్వశిఖరం

తెలుగు సాహిత్యాన్ని తన అద్భుత కవిత్వంతో, లోతైన విమర్శలతో, విశ్లేషణాత్మక వ్యాసాలతో కొత్త దిశల్లో నడిపించిన మహాకవి గుంటూరు శేషేంద్ర శర్మ. ఆయన కేవలం ఒక కవి మాత్రమే కాకుండా, సమాజంలో చైతన్యాన్ని రేపే ఒక విప్లవాత్మక శక్తి. ఆధునిక తెలుగు కవిత్వానికి ఊతమిచ్చిన మహోన్నత వ్యక్తిత్వం. శేషేంద్ర సాహిత్య ప్రపంచం వర్ణనాత్మకత, తత్త్వచింతన, సామాజిక చింతన, భాషా వైవిధ్యం, అంతర్జాతీయ దృక్పథం లతో విస్తరించి ఉంది.శేషేంద్ర శర్మ జననం 1927 అక్టోబర్ 20న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం నాగరాజుపాడు గ్రామంలో జరిగింది. ఆయన తండ్రి సంస్కృత సాహిత్యంలో ప్రావీణ్యం కలిగిన పూజారి గుంటూరు సుబ్రహ్మణ్య శర్మ. చిన్ననాటి నుంచే శేషేంద్రకు వేదాలు, ఉపనిషత్తులు, సంస్కృతం మీద మక్కువ పెరిగింది. విద్యాభ్యాసం తొటపల్లి గూడూరు పాఠశాలలో ప్రారంభమై ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడిగా, మద్రాసు లా కాలేజీ నుండి న్యాయ శాస్త్రంలో డిగ్రీతో కొనసాగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మునిసిపల్ కమిషనర్‌గా ఉద్యోగం చేసినప్పటికీ, సాహిత్యపట్ల ఆయన ఆసక్తి ఎప్పటికీ తగ్గలేదు. శేషేంద్ర శర్మ సాహితీ ప్రస్థానం అసాధారణం. ఆయన కవిత్వంలో ఉన్న అద్భుత ఊహాశక్తి, సామాజిక చింతన, తత్త్వ విచారణ, వ్యక్తిత్వ విశ్లేషణ తెలుగు కవిత్వాన్ని కొత్త శిఖరాలకు చేర్చింది. కేవలం రూపకాలు, అలంకారాలతోనే కాదు, కవిత్వంలో లోతైన భావాలను మేళవించి సమాజాన్ని ఆలోచింపజేసే విధంగా రచనలు చేశారు. తన కవిత్వంలో తర్కం, ఆచారవిచారం, చరిత్ర బోధ, తత్త్వచింతన మేళవించి ఒక ప్రత్యేక శైలిని రూపొందించారు. "నా దేశం – నా ప్రజలు" అనే కావ్యం శేషేంద్రగారిని దేశవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి తెచ్చింది. ఇందులో సామాజిక అసమానతలు, దేశభక్తి, మానవీయత వంటి అంశాలను రసప్రధంగా, ఆవేశ పూరితంగా వ్యక్తీకరించారు. "మంథర", "షోడశి – రామాయణ రహస్యాలు", "ఆధునిక మహాభారతం", "స్వర్ణహంస", "సముద్రపు రెక్కలు", "నెమలికన్ను" వంటి రచనలు శేషేంద్రను ఆధునిక తెలుగు సాహిత్యంలో దృఢంగా నిలిపాయి. "మంథర"లో భారతీయ తత్త్వశాస్త్రం పట్ల ఆయన అవగాహన, అంతరంగా పొందిన అనుభూతులు ప్రతిఫలిస్తాయి. "షోడశి"లో రామాయణంలోని రహస్యాలను లోతుగా పరిశీలిస్తూ శ్రీవరాలను సరికొత్త దృక్పథంలో ఆవిష్కరించారు. శేషేంద్ర వచన కవిత్వం కేవలం వర్ణనాత్మకతకు పరిమితం కాకుండా, జాతీయ మరియు అంతర్జాతీయ సాహిత్య ధోరణులను అద్భుతంగా మిళితం చేసింది. అందులో భాషా వైవిధ్యం, సంస్కృత పదసముపేతం, ప్రతీకలు, చిహ్నాల విశేష ప్రయోగం, శబ్ద సౌందర్యం సమ్మేళనం సాహితీ పాఠకులను విశేషంగా ఆకర్షిస్తుంది. కవిత్వం అంటే కేవలం భావాలను వ్యక్తీకరించడం మాత్రమే కాదు, అది ఒక చైతన్య ప్రవాహం అని ఆయన నిరూపించారు.శేషేంద్ర కవిత్వం మనసుకు హత్తుకునే రూపంలో, ఒక వేళ వినిపిస్తే సంగీతంలా, చదివితే తత్త్వ రససుధగా అనిపిస్తుంది. "సముద్రం నా పేరు", "గొరిల్లా", "మండే సూర్యుడు", "కవిసేన మేనిఫెస్టో", "రక్తరేఖ", "కాలరేఖ", "జనవంశమ్" వంటి రచనలు కాలంతో పోరాడే కవిత్వానికి, సమాజాన్ని చైతన్యపరిచే సాహిత్యానికి ప్రతీకలు. శేషేంద్రకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు (1994లో "నా దేశం – నా ప్రజలు"కు), తెలుగు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్, కలకత్తా రాష్ట్రీయ హిందీ అకాడమీ అవార్డు, విశ్వకవి పురస్కారం లాంటి అనేక ప్రతిష్టాత్మక బహుమతులు లభించాయి. కవిసేనాని, కవి చక్రవర్తి, రాష్ట్రేంద్రులాంటి బిరుదులు ఆయన సాహిత్య ప్రస్థానానికి గౌరవ తీర్థాలు.శేషేంద్ర శర్మ కేవలం కవి కాదు – తత్త్వవేత్త, చింతకుడు, సమాజానికి మార్గదర్శకుడు. ఆయన రచనలు తెలుగులోనే కాదు, అనేక భాషల్లోకి అనువదించబడి విశ్వ సాహిత్యంలోనూ తనదైన స్థానం సంపాదించు కున్నాయి. 2007 మే 30న ఆయన భౌతికంగా మన మధ్యనుండి వెళ్లిపోయినా, ఆయన సాహిత్యమూర్తి తెలుగువారి హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతుంది. తెలుగు సాహిత్య చరిత్రలో శేషేంద్ర శర్మ ఒక మహానామం. ఆయన కవిత్వం, విమర్శ, తత్త్వచింతనలు ఈ తరానికి మాత్రమేకాదు, రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలవనున్నాయి.

# భారతీయ జర్నలిజం ఆద్యుడు

రెండు దశాబ్దాలకు పూర్వం ఆంగ్లం, పార్సియన్ లాంటి భాషల్లో మాత్రమే పాఠకులకు పత్రికలు అందుబాటులో ఉండేవి. హిందీ భాష అత్యధికంగా మాట్లాడే భారతంలో నాడు హిందీలో పత్రికలు ఉండేవి కాదు. ఈ లోటును గ్రహించిన కాన్పూర్‌కకు చెందిన పండిట్ జుగల్ కిషోర్ శుక్లా 30 మే 1826 రోజున కొల్‌కతాలో తొలిసారిగా "ఉదంత్ మార్తాండ్ (ఉద్యమించే సూర్యుడు)" అనే వార పత్రికను అందుబాటులోకి తేవడంతో భారతీయ భాషల్లో పత్రికల విప్లవం ప్రారంభమైంది. ఈ మహత్తర సంఘటనకు గుర్తుగా ప్రతి ఏట 30 మే రోజున "హిందీ జర్నలిజం దినోత్సవం (హిందీ జర్నలిజమ్ డే)"ను పాటించుట ఆనవాయితీగా మారింది. ఈ వేదిక ఆధారంగా హిందీ జర్నలిస్టులు, ఎడిటర్లు, ఫోటోగ్రాఫర్లు, కరస్పాండెంట్లు లాంటి వర్గాల త్యాగాలు, అంకితభావాలను గుర్తు చేసుకోవడంతో పాటు విధి నిర్వహణలో ప్రాణాలు సహితం కోల్పోయిన వారికి నివాళులు అర్పించడం జరుగుతుంది. నాడు హిందీ పాఠకులు తక్కువగా ఉండడంతో పాటు ఆర్థిక ఇబ్బందుల కారణంగా కేవలం 79 వారాలు మాత్రమే పత్రికలను విడుదల చేసి ఆ తర్వాత ఆపి వేయడం జరిగింది. అయినప్పటికీ నాడు జుగల్ కిషోర్ శుక్లా నాటిన చిన్న హిందీ పత్రిక బీజం కాలక్రమంలో విస్తరించి నేడు పాఠకులకు అనేక రకాలైన పత్రికలు, ఆన్‌లైన్ పత్రికలు, టీవీ చానెల్స్ లాంటివి అందుబాటులోకి రావడం జరిగింది. పత్రిక అంటే సమాచార వితరణ మాత్రమే కాదని, ఇవి ప్రజలను ఏకం చేసే శక్తివంతమైన మాద్యమాలని, సమస్యలను పరిష్కరించే వేదికలని తెలుసుకోవాలి. నేటి పత్రికలు మానవ హక్కులు, సజావుగా ఎన్నికల నిర్వహణ, విద్య, సమకాలీన అంశాలు, రాజకీయం, సామాజిక సమస్యలను బహిరంగ పరిచే వేదికలుగా అమూల్య సేవలను అందిస్తున్నాయి. 1826లో ప్రారంభమైన తొలి హిందీ పత్రిక తర్వాత దినదినం అభివృద్ధి చెందుతూ నేడు వందల, వేల పత్రికలు అందుబాటులోకి వచ్చాయి దైనిక్ జగరన్, అమర్ ఉజాల, హిందూస్థాన్, రాజస్థాన్ పత్రిక లాంటివి అనేకం పాఠకులకు సమాచార, విద్య, విజ్ఞాన, సామాజిక చైతన్య విందులను వడ్డిస్తున్నాయి. 1990ల్లో హిందీ టీవీ చానెల్స్ అందుబాటులోకి రావడం, తర్వాత యూట్యూబ్ చానెల్స్, మొబైల్ ఆప్‌లు లాంటి రావడంతో నేడు అరచేతిలో అన్ని పత్రికలు ఇమిడిపోయాయి. హిందీ జర్నలిజం దినం వేదికగా యూనివర్సిటీలు, పత్రికా సంస్థలు, ప్రెస్ క్లబ్‌లు, పాఠక సంఘాలు పలు చైతన్య కార్యక్రమాలను నిర్వహించాలి. డిజిటల్ ఏఐ టెక్నాలజీ కొత్తపుంతలు తొక్కుతున్న వేళ నేడు పత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతూ పలు సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. నీతి నిజాయితీ, జవాబుదారీతనం, ప్రజా సేవ అనే పునాదుల మీద జర్నలిజం నిలబడాలి. పత్రికలు పక్షపాతంతో దారి తప్పితే ప్రజలకు భారీ నష్టం జరుగుతుంది. చీకటిలో బతుకుతున్న అభాగ్యుల జీవితాల్లో పత్రికలు వెలుగులు నింపాలి. ప్రతి వార్తను క్షణాల్లో అందిస్తున్న డిజిటల్ విప్లవంతో పత్రికల మనుగడ మసకబారరాదు.

పత్రికల ప్రాధాన్యాన్ని ప్రత్యామ్నాయం లేదని గమనించాలి. పత్రికలు పోషించడానికి ప్రజలు పాఠకులుగా మారి ముందుకు రావాలి.

# భూసేకరణ ప్రక్రియలో జాప్యం జరిగితే కఠిన చర్యలు,

**ప్రాజెక్టులకు భూసేకరణను జూన్ 6లోగా పూర్తి చేయండి,**
**భూ సేకరణ పనులపై ప్రతిరోజూ టెలి కాన్ఫరెన్స్ నిర్వహిస్తాను,**
**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



నాగర్ కర్నూల్ మే 29(వుదయం ప్రతినిధి) ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రాజెక్టుల భూసేకరణ విషయంలో అలసత్వం ప్రదర్శిస్తున్న అధికారులపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పూర్తి చేయాలని తలపెట్టిన పాలమూరు రంగారెడ్డి, మార్కండేయ, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి మిగిలిపోయిన భూసేకరణ పనులు అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్, తో కలిసి నీటిపారుదల , రెవెన్యూ, సర్వే ల్యాండ్ అధికారులతో నాగర్ కర్నూల్ జిల్లాలో కొనసాగుతున్న ప్రధాన ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ అంశము పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... నాగర్ కర్నూల్ జిల్లాలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టుల పనులపై ఎప్పటికప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్షిస్తున్నారని, అందుకు అనుగుణంగానే రెవిన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు కూడా నిబద్ధతతో పనిచేసి జిల్లాలోని పాలమూరు రంగారెడ్డి, మహాత్మ గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, మార్కండేయ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా తమతమ పరిధిలో ఉన్న పనులను నిర్ణీత గడువుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రెవిన్యూ ఇరిగేషన్ శాఖల అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల నిర్మాణ నిర్వహణకు సంబంధించిన పనులకు ఆటంకం కలగకుండా అవార్డు పూర్తి అయిన భూముల యజమానులకు వెంటనే చెక్కులను అందజేయాలని, భూసేకరణ పనుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించిన కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. అత్యంత మొదటి ప్రాధాన్యతగా భూసేకరణ పనులు జూన్ 6 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నీటిపారుదల శాఖ నుండి వచ్చిన ప్రతిపాదనలను రెండు రోజుల్లోనే భూసేకరణకు సర్వే పూర్తి చేయాలని సర్వే ల్యాండ్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. సర్వే చేసేందుకు సర్వే ల్యాండ్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో వెళ్లి పూర్తి చేయాలని ఆదేశించారు. మార్కండేయ ఎత్తిపోతల పథకం కింద గంగారం, షోహిన్ పల్లి గ్రామంలో వెంటనే సర్వేలు పూర్తి చేయాలని ఆదేశించారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా ప్యాకేజ్ నెంబర్ 28, ప్యాకేజీ నెంబర్ 29, ప్యాకేజీ నెంబర్ 30 లో భూసేకరణ చేయాల్సిన తాడూరు, తెలకపల్లి, కల్వకుర్తి వంగూరు వెల్దండ అచ్చంపేట మండలాల్లోని ఆయా గ్రామాల వారీగా చివరి దశలో ఉన్న సేకరించాల్సిన భూముల వివరాలు ప్రస్తుతస్థాయిలను కలెక్టర్ సమీక్షించి, జూన్ 6వ తేదీ లోగా అధికారులకు అవార్డు ప్రక్రియలను పూర్తి చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆయా మండలాల్లో చేయాల్సిన భూసేకరణ పై కూలంకషంగా చర్చించారు. భూసేకరణకు అవసరమైన సర్వే పూర్తిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పూర్తిచేయాలని తలపెట్టిన జిల్లాలో ఇరిగేషన్ కు సంబంధించి భూసేకరణ సకాలంలో పూర్తి చేసి ఆయకట్టు పెంచేందుకు చర్యలు తీసుకోవడంలో ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం ప్రదర్శించిన అందుకు పూర్తి బాధ్యత ఏ స్థాయి అధికారి నైనా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అరుణ, నీటిపారుదల శాఖ అధికారులు సత్యనారాయణ రెడ్డి, పార్థసారథి, మురళి, జిల్లా సర్వే ల్యాండ్ అధికారి నాగేందర్, ఆర్డీవోలు మాధవి, సురేష్, భూసేకరణ విభాగం కలెక్టరేట్ సూపరిండెంట్ నారాయణ, తహశీల్దార్లు, రెవిన్యూ నీటిపారుదల శాఖల అధికారులు తదితరులు సమీక్షలో పాల్గొన్నారు.

# ఆదివాసీ పై దాడి చేసిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పై చర్య తీసుకోవాలి - తుడుం దెబ్బలి

కొత్తగూడ మే 29(వుదయం ప్రతినిధి ): మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ముస్మి గ్రామం లో ఈ నెల 27 న సాయంత్రం 06:00 గంటలకు ఆదివాసీ కోయ వ్యవసాయ రైతు అయిన అయిలబోయిన కాంతారావు అనే రైతును కొత్తగూడ మండలం రేంజ్ పోగుళ్ల పల్లి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అల్లునూరి రాజేష్ తన సిబ్బంది తో ఇంట్లో ఉన్న కాంతారావు నీ బలవంతంగా ద్విచక్ర వాహనం పై రేంజ్ ఆఫీస్ కీ తీసుకు వచ్చి చీకటి గదిలో బంధించి అసభ్య పదజాలం తో బూతులు తిడుతూ కొట్టడం జరిగింది.అనంతరం,ఇట్టి విషయాన్ని బయట ఎవరికైనా చెపితే చంపుత అని బెదిరించి భయభ్రాంతులకు గురి చేసి రాత్రి 11 గంటలకు వదిలి పెట్టారు ఇట్టి విషయం ని బలవంతంగ వీడియో చిత్రికరించడం జరిగింది.ఇట్టి విషయాన్ని ఆదివాసీ హక్కుల పోరాట సమితి “తుడుం దెబ్బ” దృష్టికి రావడంతో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి జరిగిన సంఘటనపై మాట్లాడుతూ ఆదివాసీ లకు అడవీకి విడదీయారని అనుబంధం ఉంది. పూర్వం నుండి ఆదివాసీలు అడవి పై ఆధార పడి జీవన విధానం కొనసాగిస్తున్నారని, ఆదివాసీలకు అటవీ హక్కుల చట్టాలు ఉన్నాయి. ఆదివాసీలు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కీ వ్యతిరేకం కాదని ఆదివాసీ రైతులు తప్పు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి గాని చట్టాన్ని అటవీ శాఖ అధికారులు చేతుల్లోకి తీసుకోకూడదు.కాంతారావు నీ ఇంటి నుంచి తీసుకు వచ్చి కొట్టిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సదరు అధికారులను సస్పెండ్ చేయాలనీ “తుడుం దెబ్బ” నాయకులు డిమాండ్ చేస్తూ కొత్తగూడ రేంజ్ ఆఫీసర్ కీ మెమోరాండం



ఇవ్వడం జరిగింది..కాంతారావు ను అనవసరంగా కొట్టిన సెక్షన్ అధికారి అల్లునూరి రాజేష్ పై %ూజ/ూ% అట్రాసిటీ కేసు నమోదు చేయాలనీ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు ఇవ్వడం జరిగిందని తక్షణమే కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో తుడుం దెబ్బ నాయకులు సువర్ణ పాక వెంకట రత్నం, కుంజ నర్సింగ రావు చుంచ శ్రీను, బీర బోయిన చెన్నయ్య, ముస్మి గ్రామ రైతులు కాంతారావు, ఐలబోయిన నరేష్, నర్సింగ రావు, గట్టి రమేష్, సురేష్, నాగేంద్ర బాబు,పద్మ, లక్ష్మి శారదా, సుశీల మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి,

**-రాష్ట్ర అవతరణ దినోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు,**
**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



నాగర్ కర్నూల్ మే 29(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,అధికారులను ఆదేశించారు. జూన్ 2న నాగర్కర్నూల్ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో జరగబోయే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, సంబంధిత శాఖ అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ %ూూ%.. జూన్ 2న నాగర్ కర్నూల్ జిల్లా పట్టణంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల కు ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఓవర్సీస్ స్కాలర్షిప్ స్కీం, మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ, వ్యవసాయం, వైద్యారోగ్యం తదితర శకటాలను ప్రదర్శించాలని సూచించారు. అదేవిధంగా వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి, పశు సంవర్ధక, విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం, ఇరిగేషన్ తదితర శాఖల పనితీరును చాటేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. వేదికను అత్యంత సుందరంగా అలంకరణ చేయాలని హార్టికల్చర్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఘనంగా నిర్వహించేందుకు శాఖల అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వర్తించేలా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.

# అంతర్ జిల్లా చెక్ పోస్ట్ వద్ద ముమ్మర తనిఖీలు...

**-గోవద అనేది చట్టరీత్యా నేరం...**
**-అక్రమంగా గోవులను రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయి...**
**-మండల పశువైద్యాధికారిని డాక్టర్ మనీషా పటేల్**



మెట్ పల్లి మే 29 (వుదయం విలేఖరి) పశుసంవర్ధక శాఖ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెట్పల్లి మండలం బండలింగాపూర్ గండి హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్టును గురువారం మెట్పల్లి మండల పశువైద్యాధికారిని డాక్టర్ మనిషా పటేల్ సందర్శించి వాహనాలను తనిఖీ చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ గోవద అనేది చట్టరీత్యా నేరం అక్రమంగా గోవులను రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని అలాగే ఆంధ్రప్రదేశ్ తెలంగాణ గోవధ నిషేధ పశు సంరక్షణ చట్టం 1977 ప్రకారం ఆవులను దూడలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉద్దేశపూర్వకంగా చంపకూడదు ఎద్దు దున్న గేదె మొదలైన వాటిని చంపాలంటే వాటి వయస్సు కచ్చితంగా 14 సంవత్సరాలు దాటి ఉండాలి అలాగే వ్యవసాయానికి బ్రీడ్ డెవలప్మెంట్ కి పూర్తి నిరుపయోగంగా ఉన్నాయని ప్రభుత్వం నియమించిన పశు వైద్యులు ధ్రువీకరించిన సర్టిఫికెట్ ఇవ్వాలి ప్రభుత్వ వైద్యుడు సర్టిఫికెట్ ఉన్నప్పటికీ వాటిని ప్రభుత్వ అనుమతి ఉన్న కబేలా (పశువధశాలా) లలో మాత్రమే వధించాలన్నారు ఇండ్లలో ఎక్కడపడితే అక్కడ పశువులను వధించడం మాంసం విక్రయించడం నేరమని కాగ్నిజబులు నేరం కింద వస్తుందన్నారు అక్రమ గోవుల రవాణా వాహనాలు మనకు కనబడగానే వాటిని ఆపి 100 కి కాల్ చేసి పోలీసు వారికి తప్పనిసరిగా సమాచారాన్ని ఇవ్వాలి పట్టుకున్న గోవులను పోలీసులు సురక్షితంగా రిజిస్టర్ అయిన గోషాలకు తరలించాలని అలాగే అక్రమ రవాణా చేస్తున్న వారి మీద అమ్మినవారు కొన్న వారి మీద శిక్షపడేలా కేసులు నమోదు చేయాలని తెలిపారు కావున పశువుల విక్రయదారులు వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలు తప్పకుండా పాటించాలని కోరారు

# తెలంగాణ ఉద్యమంలో టీజేఎఫ్ పాత్ర అమోఘం

**-ఇందిరమ్మ ఇండ్ల పథకం రెండవ విడతలో అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇండ్లు**
**-ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్లా రాజేష్ రెడ్డి**
**-టీజేఎఫ్ సిల్వర్ జూబ్లీ పోస్టర్ ఆవిష్కరణ**







నాగర్ కర్నూల్ మే 29(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం పాత్ర అమోఘమని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్లా రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం సిల్వర్ జూబ్లీ ఉత్సవాల క్యాలెండర్ ను క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్లా రాజేష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో ఐక్యంగా ఉద్యమించడమే కాకుండా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర అవశ్యకతను చాటిన యూనియన్ గా తెలంగాణ జర్నలిస్టు ఫోరం చరిత్రలో నిలుస్తుందని అన్నారు. సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు జరుపుకుంటున్న టీజేఎఫ్ యూనియన్ నాయకత్వానికి ఆ సంఘంలోని జర్నలిస్టులు అందరికీ ఆయన అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అర్హులైన జర్నలిస్టు లు అందరికీ రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల పథకంలో సొంత ఇంటి కలను నెరవేరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. గతంలోనే తాను అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్రంలోని జర్నలిస్టులు అందరికీ ఇందిరమ్మ పథకంలో సొంత ఇంటి కలను నెరవేర్చాలని కోరడం జరిగిందని రాజేష్ రెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు ఇవ్వాలని సంకల్పంతో ఉందని ఆయన అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కూడా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇందిరమ్మ పథకంలో ఇండ్లు అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. టియుడబ్ల్యూజే (హెచ్ 143) రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్లా ఖాన్ మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టు ఫోరం అల్లం నారాయణ సారిధ్యంలో తెలంగాణ ఉద్యమంలో చేపట్టిన కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రం సాధించేవరకు టీజేఎఫ్ సాగించిన పోరాట అంశాలు, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం ఆవిర్భావం తదితర అంశాలను వివరించారు. జర్నలిస్టులకు ప్లాట్లు,ఇండ్లు అందించడానికి కృషి చేయాలని కోరగా ఎమ్మెల్యే తన ప్రసంగంలో సానుకూలంగా స్పందించి తమ అభిమాతాన్ని వెళ్ళబుచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్ 143) రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్లా ఖాన్, సంఘం జాతీయ నాయకులు జెమిని సురేష్, హూదే కార్ ఉమాశంకర్, రాష్ట్ర నాయకులు శ్రీనివాన్ గౌడ్, టీయూడబ్ల్యూజే(హెచ్143) జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు, ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఖానాపురం ప్రదీప్, సీనియర్, ఫోటో జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కపిలవాయి రాజు, నాయకులు గోరటి శ్రీరాములు, షేక్ ఫరీద్ అహ్మద్, ఆవుల భాస్కర్ బాబు, సత్యం,బాలస్వామి, అహ్మదుల్లా ఖాన్ లతోపాటు యూనియన్ కు చెందిన ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫోటో,వీడియో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో టీజేఎఫ్ పాత్ర అమోఘం

**-ఇందిరమ్మ ఇండ్ల పథకం రెండవ విడతలో అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇండ్లు**
**-ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్లా రాజేష్ రెడ్డి**
**-టీజేఎఫ్ సిల్వర్ జూబ్లీ వాల్ పోస్టర్ ఆవిష్కరణ**







నాగర్ కర్నూల్ మే 29(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం పాత్ర అమోఘమని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్లా రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం సిల్వర్ జూబ్లీ ఉత్సవాల వాల్ పోస్టర్ ను క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్లా రాజేష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో ఐక్యంగా ఉద్యమించడమే కాకుండా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర అవశ్యకతను చాటిన యూనియన్ గా తెలంగాణ జర్నలిస్టు ఫోరం చరిత్రలో నిలుస్తుందని అన్నారు. సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు జరుపుకుంటున్న టీజేఎఫ్ యూనియన్ నాయకత్వానికి ఆ సంఘంలోని జర్నలిస్టులు అందరికీ ఆయన అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అర్హులైన జర్నలిస్టు లు అందరికీ రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల పథకంలో సొంత ఇంటి కలను నెరవేరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. గతంలోనే తాను అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్రంలోని జర్నలిస్టులు అందరికీ ఇందిరమ్మ పథకంలో సొంత ఇంటి కలను నెరవేర్చాలని కోరడం జరిగిందని రాజేష్ రెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు ఇవ్వాలని సంకల్పంతో ఉందని ఆయన అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కూడా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇందిరమ్మ పథకంలో ఇండ్లు అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. టియుడబ్ల్యూజే (హెచ్ 143) రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్లా ఖాన్ మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టు ఫోరం అల్లం నారాయణ సారిధ్యంలో తెలంగాణ ఉద్యమంలో చేపట్టిన కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రం సాధించేవరకు టీజేఎఫ్ సాగించిన పోరాట అంశాలు, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం ఆవిర్భావం తదితర అంశాలను వివరించారు. జర్నలిస్టులకు ప్లాట్లు,ఇండ్లు అందించడానికి కృషి చేయాలని కోరగా ఎమ్మెల్యే తన ప్రసంగంలో సానుకూలంగా స్పందించి తమ అభిమాతాన్ని వెళ్ళబుచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్ 143) రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్లా ఖాన్, సంఘం జాతీయ నాయకులు జెమిని సురేష్, హూదే కార్ ఉమాశంకర్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, టీయూడబ్ల్యూజే(హెచ్143) జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు, ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఖానాపురం ప్రదీప్, సీనియర్, ఫోటో జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కపిలవాయి రాజు, నాయకులు గోరటి శ్రీరాములు, షేక్ ఫరీద్ అహ్మద్, ఆవుల భాస్కర్ బాబు, సత్యం,బాలస్వామి, అహ్మదుల్లా ఖాన్ లతోపాటు యూనియన్ కు చెందిన ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫోటో,వీడియో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు జీలుగు విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి:సొసైటీ ఛైర్మన్ కటికల సీతారామిరెడ్డి



మధిర, మే29 (వుదయం ప్రతినిధి) రైతులు జీలుగు విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ ఛైర్మన్ కటికల సీతారామిరెడ్డి అన్నారు. గురువారం సిద్ధినేనిగూడెం సొసైటీలో రైతులకు సొసైటీ ఛైర్మన్ కటికల సీతారామిరెడ్డి చేతుల మీదుగా రైతులకు జిలుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు జీలుగులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీనివలన రసాయన ఎరువుల ఉపయోగం తగ్గుతుందన్నారు. గ్రామంలో గతంలో జిలుగుల పంపిణీ రైతులకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని సొసైటీ ఛైర్మన్ సీతారామిరెడ్డి ఏఈఓ ను సొసైటీ సెక్రటరీ ఆదేశించారు. అంతేకాక జిలుగుల పంపిణీ విషయాల్లో ఫీల్డ్ సర్వే చేయాలన్నారు. సుబాబులు రైతులకు జీలుగులు పంపిణీ చేయరాదన్నారు. జీలుగులు పంపిణి ని సక్రమంగా అందేలా సహకరించాలని రైతులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సొసైటీ సెక్రెటరీ స్వప్న సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఎంపీ అరవింద్ చొరవతో ఈ విద్యా సంవత్సరం నుండి నవోదయ తరగతులు ప్రారంభం...

**-నవోదయ విద్యాలయ సమితి డిప్యూటీ కమిషనర్ గోపాలకృష్ణకు లేఖ...**
**-నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్**

కోరుట్ల మే 29 (వుదయం ప్రతినిధి) నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని నిజామాబాద్ జగిత్యాల జిల్లాలలో రెండు జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన సంగతి తెలిసింది కాగా ఇటీవల నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించారని నవోదయ అధికారులను ఆదేశించారు ఇందులో భాగంగా విద్యాలయాల శాశ్వత తాత్కాలిక స్థలాలకు సంబంధించి అవసరమైన చర్యలు ప్రారంభించాలని నవోదయ విద్యాలయాల సమితి డిప్యూటీ కమిషనర్ గోపాలకృష్ణ కు లేఖ రాశారు జగిత్యాల జిల్లాలో శాశ్వత భవన నిర్మాణానికి కోరుట్ల మండలం శివారులో గల సర్వే నెంబర్ 923లో తాత్కాలిక వసతి కొరకు కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్టలో గల బీఎస్సీ హానర్స్ అగ్రికల్చర్ కాలేజ్ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ ఎంపిక చేయబడ్డాయని ఆలేఖలో పేర్కొన్నారు జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని ఎలాంటి వివాదాలు లేని కోరుట్ల శివారులోని 30 ఎకరాల భూమి నవోదయ విద్యాలయ సమితి పేరుపై భద్రయింపు చేసుకోవాలని సూచించారు అదేవిధంగా శాశ్వత తాత్కాలిక భవనాల్లో రోడ్లు నీరు విద్యుత్ టెలికమ్యూనికేషన్ లాంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని లేఖలో ఆయన పేర్కొన్నారు ఈ విద్యా సంవత్సరం నుండి విద్యాసంస్థ తాత్కాలిక భవనంలో ప్రారంభం అయ్యేందుకుఅవసరమైన మరమ్మతుల పనుల స్థితిపై నివేదిక అందజేయాలని జవహర్ నవోదయ విద్యాలయ చొప్పదండి కరీంనగర్ ప్రిన్సిపాల్ ను ఆదేశించారు కాదా నవోదయ విద్యాసంస్థను మంజూరు చేయడంతో పాటు ఈ సంవత్సరం నుండి తరగతులు ప్రారంభమయ్యేలా చొరవ తీసుకోవడం పట్ల జిల్లా ప్రజలు పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ కు ధన్యవాదాలు తెలియజేశారు

# టియుడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులుగా బండారి శివ



మెట్ పల్లి మే 29 (వుదయం విలేఖరి) టియుడబ్ల్యూజే హెచ్ 143 మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులుగా బండారి సదాశివ కుమార్ నియామకమయ్యారు ఈ ఎన్నిక తక్షణమే అమల్లోకి వస్తోందని ప్రింట్ మీడియా జిల్లా అధ్యక్షులు శికారి రామకృష్ణ ఎలక్ట్రానిక్ మీడియా (టీఈఎంజేయు) జిల్లా అధ్యక్షులు దొమ్మటి అంజు గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనుగుందుల గోపి గౌడ్ మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లక్కం మల్లేశ్ యాదవ్ లు తెలిపారు ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతను పూర్తి స్థాయిలో నిర్వహిస్తానని ఆయన అన్నారు ఈకార్యక్రమంలో టియుడబ్ల్యూజే హెచ్ 143 పట్టణ ప్రధాన కార్యదర్శి పుల్ల శ్రీనివాస్ గౌడ్ కోశాధికారి హరీష్ నాయిని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలనలో ధరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డుల వస్తాయా... రావా...

**-సందిగ్నంలో ప్రజలు మళ్లీ మీ సేవా ద్వారా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలా...**
**-ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలి...**
**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాసిన 35వ వార్డు కౌన్సిలర్ అనుమాండ్ల జయశ్రీ**

జగిత్యాల మే 29 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రజాపాలన కార్యక్రమం పెద్ద ఎత్తున గ్రామ గ్రామాన ఏర్పాటు చేసి ప్రజల వద్ద నుండి దరఖాస్తుల స్వీకరించారు అందులో అభయహస్తం పథకాలలో భాగంగా మహలక్ష్మి రైతు భరోసా గృహజ్యోతి యువ వికాసం ఇందిరమ్మ ఇండ్లు చేయుత వీటన్నింటితో పాటు ప్రత్యేకంగా "రేషన్ కార్డుల" కొరకు కూడ ధరఖాస్తులు తీసుకోవడం జరిగింది ప్రభుత్వం రేషన్ కార్డుల మంజారికై ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నవారి డాటా సేకరించి అందులో 4 వీలర్ భూములు ఎక్కువ మొత్తం ఉన్నా వారిని గుర్తించి మిగిలిన వారికి రేషన్ కార్డుల ఎంక్వైరీ చేయాలని ప్రతి గ్రామాన పట్టణాలలో అధికారులతో ఇంటింటికి తిరిగి ఎంక్వైరీ చేసి ఆన్ లైన్ ఎలిజిబుల్ (అర్హత) కల్గి ఉన్నవారి సమాచారం ఆన్ లైన్ చేయడం జరిగింది ప్రజా పాలనలో ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల సమాచారం సేకరించి ఆన్ లైన్ లో పొందుపర్చిన సమాచారం దాదాపు "2 మాసాల " క్రితం అర్హులుగా గుర్తించిన ఇప్పటి వరకు ఒక్కరికి కూడ రేషన్ కార్డు మంజారు కాలేదు కాని ఎవరైతే లబ్దిదారుడు "మీసేవ" ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి వారం రోజులలోనే కొత్త రేషన్ కార్డు మంజూరు అవుతుంది ఇక్కడ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డు వస్తుందా? రాదా? వీళ్ళ డాటా ఎక్కడ చూపించటం లేదు ప్రజలు అందరూ రేషన్ కార్డు వస్తుందా? రాదా? అని మీసేవల చుట్టూ ఎమ్మార్వో ఆఫీసుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ప్రభుత్వం ఒక స్పష్టమైన సమాచారం ఇవ్వగలరు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నవారు "కూడ తిరిగి మళ్లీ " మీ సేవ " లో ధరఖాస్తు చేసుకోవాలా? లేదంటే అదికారులు చేసిన ఎంక్వైరీ తో కార్డు వస్తుందా? ప్రభుత్వం ప్రజలకు ఒక క్లారిటీ ఇవ్వాల్సిందిగా కోరుకున్నట్లు 35వ



వార్డు కౌన్సిలర్ అనుమాండ్ల జయశ్రీ తెలిపారు అలాగే ప్రజా పాలన నిరంతర పక్రియ అన్నారు కాని ఇప్పటి వరకు మళ్ళీ ఒక్క సారి కూడా ఈ అభయహస్తం పథకాలకు దరఖాస్తు కొరకు ఒక్కసారి కూడా అవకాశం ఇవ్వక పోవడంతో ఆ సమయంలో ధరఖాస్తు చేసుకోలేక పోయిన ప్రజలు ఈ ప్రజాపాలన ధరఖాస్తు పెట్టుకోవడం కొరకు వేచి చూస్తున్నారు కావున ప్రభుత్వం తిరిగి మళ్ళీ ఒక్కసారి ప్రజాపాలన ధరఖాస్తులకు అవకాశం కల్పించాలని ఇక్కడ ప్రజలు గత పది సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్న రేషన్ కార్డులకు సంబందించి ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తుల ఎంక్వైరీ పూర్తయి ఆన్లైన్లో అప్డేట్ చేసిన సమాచారం ద్వారా రేషన్ కార్డులు మంజూరు అవుతాయా? లేదా? ఆన్లైన్ (మీ సేవా) ద్వారా తప్పని సరిగా చేసుకోవాలా? అనే విషయాలను ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని ప్రజలందరి పక్షాన కోరుతున్నట్లు 35 వ వార్డు కౌన్సిలర్ అనుమాండ్ల జయశ్రీ తెలిపారు

# పసుపు బోర్డు కార్యాలయం నిజామాబాద్ లో కేటాయింపు పై సంబరాలు...



జగిత్యాల మే 29 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ పసుపు బోర్డు కేంద్ర కార్యాలయాన్ని నిజామాబాద్ లో ఏర్పాటు చేసిన సందర్భంగా గురువారం జగిత్యాల పట్టణంలోని స్థానిక తాసిల్ చౌరస్తా వద్ద భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ల చిత్రపటానికి పాలాభిషేకం చేపట్టారు ఇట్టి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసా న్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి తో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ పసుపు బోర్డు తెలంగాణ నిజామాబాద్ లో ఏర్పాటు చేయడం కలలో కుడా జరగదని అనుకున్నారు కానీ అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ కేంద్ర కార్యాలయం ఏర్పాటు హర్షనీయమని అరవిందుడు భూతల్లికి దిద్దిన పసుపు తిలకం అన్నారు మోడీ ని ఒప్పించి మెప్పించి అయన చేతుల మీదుగా ప్రకటింపజేశారు అసలైన పసుపు పండగ ఇది అన్నారు ఐదు దశాబ్దాల కల పసుపు బోర్డు ఏర్పాటు 30 ఏళ్లుగా దేశంలో ఎక్కడ ఏ బోర్డు ఏర్పాటు చేయలేదని పసుపు బోర్డు ఏర్పాటు తర్వాతనే మరో మూడు బోర్డులను ఏర్పాటు అయ్యాయన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలలో పసుపు బోర్డు కోసం ఏం చేశారో చెప్పాలన్నారు వ్యక్తి గత జీవితం పక్కన పెట్టి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పసుపు బోర్డు కోసం కృషి చేశారన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నలువాల తిరుపతి జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రగిల్ల సత్యనారాయణ జంబర్తి దివాకర్ ఆముదరాజు సిరికొండ రాజన్న సాంబరి కళావతి దూరిశెట్టి మమత పట్టణ మండల అధ్యక్షులు జగిత్యాల జిల్లా పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎర్రమట్టి వీధి పాలెం బోయ నరసింహులు

**అన్న వదినమ్మకు పెళ్లిరోజు శుభాకాంక్షలు**



గద్వాల మే 29 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎర్ర మట్టి వీధికి చెందిన బోయ నరసింహులు అన్న వదినమ్మకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన జోగులాంబ గద్వాల జిల్లా సీనియర్ రిపోర్టర్ రామాంజనేయులు ఒక మీడియా ప్రతినిధి రామాంజనేయులు మాట్లాడుతూ అన్న వదినమ్మలు ఇలాంటి పెళ్లి రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని అలాగే మీ అన్యోన్య దాంపత్యం ఇలాగే వందేళ్లు గడపాలని మనస్ఫూర్తిగా ఆభగవంతుని కోరుకుంటున్నాను అని అన్నారు ఆగని ప్రయాణమై, యుగాలుగా సాగిన మీరిద్దరూ...ఓ కాలమా..., ఆగుమ, తనే నా చెంతనుండగా తరమకే ఓ దూరమా... అంటూ సాగిపోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు

# దాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



జయశంకర్ భూపాలపల్లి మే 29(వదయం ప్రతినిధి) దాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తన ఛాంబర్లో పౌర సరఫరాలు, డిఎం, జిల్లాలోని అన్ని బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేంద్రాలలో నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు రవాణాను వేగవంతం చేయాలని సూచించారు. మిల్లర్లు దాన్యం దిగుమతి కొరకు హమాలీలను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. అలాగే ధాన్యం స్వీకరించినట్లు మిల్లర్లు ఇవ్వాల్సిన అంగీకార పత్రాలను వెంటనే అందజేయాలని తెలిపారు. అధికారులు నిరంతరం మిల్లులు తనిఖీ చేస్తూ ధాన్యం మిల్లింగ్ ప్రక్రియలో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారును ఆదేశించారు .ఈ సమావేశంలో పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు కరాటే లో మారుపేరు అశోక్ మాస్టర్

**కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రధానం**



నారాయణపేట టౌన్ మే 29(వుదయం ప్రతినిధి) క్రమశిక్షణకు మారుపేరు కరాటే లో అశోక్ మాస్టర్ అని బిజెపి నారాయణపేట జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ అన్నారు. మాస్టర్ కేశవ్ ఇంటర్నేషనల్ కరాటే అకాడమీ విద్యార్థులకు నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షులు కొండా సత్య యాదవ్ బెల్టులను ప్రధానం చేశారు. జిల్లా కేంద్రంలో యస్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ లో మాస్టర్ కేశవ్ ఇంటర్నేషనల్ కరాటే అకాడమీ వారు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని గత నాలుగు నెలల నుండి కరాటే నేర్చుకుంటున్న కరాటే విద్యార్థులకు ప్రశంసా పత్రాలు బెల్టులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కరాటే విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తాను కూడా కరాటే నేర్చుకున్న విద్యార్థినే నని కరాటే నేర్చుకున్న విద్యార్థులు నిత్య విద్యార్థులని ఇందుకుగాను క్రమశిక్షణ తప్పనిసరి అవసరమని అలాంటి క్రమశిక్షణ కరాటే మాస్టర్ అశోక్ దగ్గర నేర్చుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణతో కరాటే నేర్చుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని, ఆత్మ రక్షణకు సైతం కరాటే ఎంతో ఉపయోగపడుతుందని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. మీకు శిక్షణ అందిస్తున్న మాస్టర్ అశోక్ ను నేను గత 17ఏళ్ల నుండి చూస్తున్నానని ఎంతో క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని ఆయన కొనియాడారు. మాస్టర్ అశోక్ దగ్గర ఇప్పటి వరకు దాదాపు 50 నుండి 60 మంది వరకు విద్యార్థిని, విద్యార్థులు బ్లాక్ బెల్ట్ లు సాధించారని కానీ బ్లాక్ బెల్ట్ లు సాధించిన వారందరూ చదువు, ఉద్యోగం, అనుకుంటూ సమయం వృధా చేయకుండా, పతి ఒక్క బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థి, మీ మాస్టర్ లాగే విద్యార్థులకు ఉచితంగా కరాటే శిక్షణను అందించాలని ఆయన కోరారు. అలాంటి వారికి మాలాంటి వారు ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సూర్య లక్ష్మి డిగ్రీ కళాశాల ఆవరణలో మాస్టర్ అశోక్ కుమా మేనేజ్ మెంట్ తో మాట్లాడి ధనిక , పేద చూడకుండా విద్యార్థులకు ఉచితంగా శిక్షణ అందిస్తున్న మాస్టర్ అశోక్ వ్యక్తిగతంగా చాలా మంచి వాడని అందుకే శిక్షణ ఇప్పించేందుకు సూర్యలక్ష్మి డిగ్రీ కళాశాలలో స్థలం కేటాయించినట్లు ఆయన గుర్తు చేశారు. బెల్టులు ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో మాస్టర్ కేశవ్ గౌడ్,మాస్టర్ శివ కుమార్ యాదవ్,మాస్టర్ సాయి,మాస్టర్ అనురాధ,భావేష్ బ్రౌన్4 బెల్ట్, అఖిల్ బ్రౌన్3 బెల్ట్, అమూల్య బ్రౌన్4 బెల్ట్, శివ శంకర్ బ్రౌన్3 బెల్ట్, ప్రశంసా పత్రం బ్రౌన్ 4 బెల్ట్,కార్తిక్ బ్రౌన్3 బెల్ట్,ముకుంద బ్రౌన్4 బెల్ట్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు రాఘవరెడ్డి, రవికుమార్ గౌడ్, విద్యార్థులు మేఘన,మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మధిర మున్సిపాలిటీలో పలువురిని పరామర్శించిన లింగాల కమల్ రాజు





మధిర మే 29 (వుదయం ప్రతినిధి) మధిర మున్సిపాలిటీలో ఉంటున్న బొల్లిపోగు కృష్ణ విజయలక్ష్మిల కుమారుడు వినోదు వివాహ రిసెప్షన్ కు హాజరయ్యి వధూవరులను దీవించారు. అనంతరం దోర్నాల కృష్ణ , వేల్పుల కొండ, పగిడిపల్లి చిన్న కాశీ రావు, సంపసాల కొండ, అనారోగ్యంతో ఉండగా పరామర్శించి వారికి ధైర్యం చెప్పడం జరిగినది. స్వతంత్ర సమరయోధులు నల్లగట్ల సీతారామయ్య చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తూరు నాగేశ్వరరావు , శివాలయం మాజీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ యన్నం శెట్టి వెంకట అప్పారావు, ఎస్కే ఖాదర్, ఆళ్ల నాగబాబు, చీదిరాల రాంబాబు, వీరంశెట్టి సీతారామయ్య, లంక మల్ల నాగేశ్వరరావు, ఆరుద్ర కొండ, కిరణ్ కంభంపాటి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేక



జయశంకర్ భూపాలపల్లి మే 29(వుదయం ప్రతినిధి) ఎన్నికలకు ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేక రాసినట్లు తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర నాయకుడు అయుబుద్దిన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ 2023 సంవత్సరం అసెంబ్లీ ఎన్నికలలో మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం తో పాటు పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని 6 గ్యారంటీ హామీలలో హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు ప్రభుత్వం మేనిఫెస్టో ప్రకారం అనేక హామీలను నెరవేరుస్తూ ప్రజా పాలన కొనసాగిస్తున్నందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేయాలని సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు అవకాశం కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులను ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారులకు ఉచిత బస్సు పాస్ రవాణా సౌకర్యం కల్పించాలని లేక లో విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల నాయకులు కలికోట దేవేందర్, నట్ల సత్యనారాయణ,తోపాటు పలురు నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ కి కాంగ్రెస్ నాయకుల పాలాభిషేకం



జన్నారం, మే 29(వుదయం విలేకరి) సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి కాంగ్రెస్ పార్టీ జన్నారం మండల నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఖానాపూర్ కు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు ఆదేశాల మేరకు గురువారం వారు జన్నారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, ఎమ్మెల్యే బొజ్జు ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జన్నారం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజఫర్ అలీ ఖాన్,మేకల మాణిక్యం,మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ,కాంగ్రెస్ నాయకులు ఇసాక్, రమేష్,సతీష్ గాజుల సత్తన్న, ముజ్జు, గంగన్న, స్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో రిటైర్డ్ ఎఫ్ బీ ఓ మృతి



జన్నారం, మే 29(వుదయం విలేకరి) అనారోగ్యంతో బాధపడుతూ రిటైర్డ్ బీట్ ఆఫీసర్ నాగభూషణం చారి మృతి చెందారు. జన్నారం మండలంలోని రాంనగర్ కాలనీకి చెందిన నాగభూషణం చారి అటవీ శాఖలో బీట్ ఆఫీసర్ గా పనిచేశారు. మూడు సంవత్సరాల క్రితం ఉద్యోగ విరమణ చేశారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. గురువారం మధ్యాహ్నం నాగభూషణం చారి మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతిపై పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేట టౌన్ మే29(వుదయం ప్రతినిధి) నేటి సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. జర్నలిస్టుల ఫోరం ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన వాల్ పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో నాల్గవ స్తంభంగా పేరు ప్రఖ్యాతాలు గడించింది జర్నలిజం మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. అంతేకాక తెలంగాణ ఉద్యమంలో సైతం స్వరాష్ట్ర సాధనకు పిడికిలి బిగించి పోరాటం చేశారని చెప్పారు. తెలంగాణ జర్నలిస్టు ఫోరమ్ ఏర్పాటయి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకుంటున్న జర్నలిస్టులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాధనలో, సమాజ అభివృద్ధిలో, ప్రజా సంక్షేమంలో ముందుండే జర్నలిస్టులందరికీ తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ విలేకరులు అనంతరం,శ్రీనివాస్, టి యు డబ్లూ జే ఎచ్ 143 జిల్లా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, వారధి నవీన్ కుమార్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు అవుటి రాజశేఖర్, సభ్యులు, విష్ణు వర్ధన్ రెడ్డి,అంబదాస్,వెంకట్రాములు,రాము,శ్రీధర్,మధు సుధన్, వినోద్,జహీర్ షోఫీ,అర్షద్,నవాజ్,హాజర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు రైతులకు చేరేలా చూడాలి

### పర్వతగిరి మండల వ్యవసాయ అధికారి: ప్రశాంత్ కుమార



పర్వతగిరి, మే29 (ప్రుదయం ప్రతినిధి): పర్వతగిరి మండలంలో రాబోయే వానాకాలం పంట కు రైతులను అన్ని విధాలుగా సిద్ధం చేసే కార్యక్రమంలో భాగంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ పేరుతో ప్రతి రెవెన్యూ గ్రామాల వారిగా మే 27వడ్లకొండ, మే 26 తేదీలలో శాస్త్రీయ బృందాలుగా ఏర్పడి రైతులకు తాజా సాంకేతిక పరిజ్ఞానాలపై చైతన్యం చేసే విధంగా కార్యక్రమాలను నిర్వహించిన్నట్లు పర్వతగిరి మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మరల ఈ కార్యక్రమాలలో జూన్ 05పర్వతగిరి, జూన్ 06 చౌటపల్లి, చింత నెక్కొండ, జూన్ 12 కల్లెడ, జూన్ 13 ఏనుగల్లు గ్రామాలలో ఖరీఫ్ పంటకు సంబంధించిన పరిజ్ఞానాల గురించి రైతులకు సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడంతోపాటు సాయిల్ హెల్త్ కార్డుల ఆధారంగా పంట ఎంపికను మార్గనిర్దేశం చేయడం కోసం రైతులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. దీంతోపాటు ఎరువుల సమతుల్య వాడకాన్ని ప్రోత్సహించడం సమాచార సాంకేతిక సాధనాలను ఉపయోగిస్తూ ఆధునిక పరికరాల వినియోగంతో స్మార్ట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వ పథకాలను రైతులకు చేరేలా చూడడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గా వెల్లడించారు. రైతులు వ్యవసాయ డ్రోన్ల ప్రత్యక్ష ప్రదర్శనలను పంట వైవిధ్వీకరణ యంత్ర ఆధారిత వ్యవసాయం తో పాటు వ్యవసాయ శాస్త్రవేత్తల రైతుల పరస్పర చర్చ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని వారి ఇచ్చే సూచనలను వినియోగించుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# వర్ధన్నపేట నియోజకవర్గనికి ఇంటి గ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసిన సందర్భంగా..

### సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కె ఆర్.నాగరాజు చిత్రాపటాలకి క్షీరాభిషేకం చేసిన వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ



వర్ధన్నపేట, మే29 (ప్రుదయం ప్రతినిధి):వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలోపట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు.వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గానికి 200 కోట్లతో అత్యధిక నిధులతో సదుపాయాలతో కూడిన స్కూలును మన కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయడం గర్వకారణం అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ సాధించడంల ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు కృషి ఫలితమే నిదర్శనం అన్నారు. అత్యధిక వసతులతో కూడిన ఈప్రాజెక్టు మన నియోజకవర్గానికి రావడం గర్వకారణం అన్నారు. ఈ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మంచి బంగారు భవిష్యత్తు ప్రణాళికను రూపొందించడంతోపాటు విద్యాభివృద్ధికి, తోడ్పాటును అందించడంజరుగుతుందన్నారు. చదువుకుంటేనే భవిష్యత్తులో ప్రతిది మనంసాధించుకోగలుగుతాం అన్నారు.ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి నిరుపేద కుటుంబానికి అందించడంలో ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య,కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షులు, మైన సురేష్,ఎద్దు.సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోశాల వెంకన్న, మహమ్మద్ అప్సర్ కర్ర మాలతి రెడ్డి,వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు,పార్టీ యూత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం మండల పరిధిలోని విత్తన దుకాణాలను తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్ బృందం.



మధిర మే 29 (ప్రుదయం ప్రతినిధి) ఎర్రుపాలెం మండలంలో విత్తన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్ బృందం.ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారి బి. సాయి శివ, ఎర్రుపాలెం సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ విత్తన దుకానుదారుల లైసెన్సులు, విత్తనాల స్టాకును, ఇన్వాయిస్ లను మరియు బిల్ బుక్స్ ని పరిశీలించడం జరిగింది.ఏవో సాయి శివ మాట్లాడుతూ విత్తన చట్టం 1966 కి లోబడి క్రయ విక్రయాలు జరపాలని ఆదేశించారు.ఎస్సై రమేష్ మాట్లాడుతూ నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. నకిలీ విత్తనాలు అమ్మిన వారి పైన చట్ట పరమైన చర్యలు తప్పవని అన్నారు

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### .. పథకాల కోసం దళారులను ఆశ్రయించవద్దు..
### జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభం.. సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరుమే29 ప్రుదయం ప్రతినిధి):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకం, ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు ఎంపికను పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పథకాల అమలుపై ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, మున్సిపల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తూ సొంతింటి కలలు సాకారం చేయడమే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. నియోజకవర్గం వ్యక్తంగా 3500 ఇల్లు మంజూరు కాగా.. మొదటి విడతలో 1032 లబ్ధిదారులకు నిధుల మంజూరి పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. నేటి నుండి నియోజకవర్గంగా లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభిస్తారని తెలిపారు. శుక్రవారం పటాన్చెరు మండలం చిన్న కంజర్ల గ్రామంలో ఇల్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయంతో లబ్ధిదారులందరూ ఇళ్లను నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులందరికీ 50 వేల నుండి నాలుగు లక్షల రూపాయల రుణాలు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. జూన్ రెండున 50 వేల మరియు లక్ష రూపాయల విలువైన యూనిట్ల కోసం దరఖాస్తు చేసిన లబ్ధిదారులందరికీ మంజూరు పత్రాలు అందజేయబోతున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని లబ్ధిదారులందరూ సద్వినియం చేసుకోవాలని కోరారు. అనంతరం వివిధ పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట టౌన్ మే29(ప్రుదయం ప్రతినిధి) సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. ఈ సారి ముందస్తుగానే ముసురు వర్షాలు కురుస్తుండడంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు.

గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దోమల ద్వారా వచ్చే వ్యాధుల నివారణ కు వైద్యశాఖ అధికారులు, వైద్య సిబ్బంది ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా లాంటి వ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధుల నివారణ కు పంచాయతీరాజ్, వాటర్ సప్లై, మున్సిపల్, ఎడ్యుకేషన్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు ముందస్తు ప్రణాళిక కు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గతేడాది జిల్లాలో నమోదైన డెంగ్యూ కేసుల వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటిలలో గతేడాది ఎన్ని కేసులు నమోదు అయ్యాయి ? ఎలాంటి నియంత్రణ చర్యలు తీసుకున్నారని కమిషనర్లను అడిగి తెలుసుకున్నారు. వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.అలాగే శిథిలావస్థకు చేరిన పెద్ద పెద్ద భవనాలను కూల్చివేసేందుకు యజమానులకు నోటీసులు జారీ చేయాలన్నారు. లేనిపక్షంలో మున్సిపల్ అధికారులే వాటిని కూల్చి వేయించాలన్నారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అంతకుముందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ సిజనల్ వ్యాధుల గురించి, దోమల వల్ల వచ్చే వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పవర్ పాయింట్ ప్రజెంటెన్ ద్వారా వివరించారు. సమావేశంలో డీఈవో గోవిందరాజులు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శైలజ, డిపిఓ భిక్ష పతి, డి ఎల్ పి ఓ సుధాకర్, నారాయణపేట, మక్తల్, మద్దూర్, మున్సిపల్ కమిషనర్లు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జిఎంఆర్



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం.మే29 (ప్రుదయం ప్రతినిధి): ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామంలోని ఇషా బ్లూమ్స్ కాలనీలో 15 లక్షల రూపాయల CSR నిధులతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. హాజరైన మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ సర్పంచులు నీలం మధు, రవి, మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, మాజీ వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు.

# ప్రజల సమస్యలు సత్వరం పరిష్కరించాలి...

### జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల మే 29 (ప్రుదయం ప్రతినిధి) తహసీల్దార్లు ప్రజల సమస్యలు సత్వరం పరిష్కరిస్తూ ప్రజల అభిమానం పొందాలని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం డాక్టర్ సంజయ్ కుమార్ సూచించారు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీర్ పూర్ తహశీల్దార్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ జి సుజాత ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ రైతుల సమస్యలను తీర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి ద్వారా ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలన్నారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సుజాత తో పాటు మాజీ రెవెన్యూ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ రిటైర్డ్ తహశీల్దార్ పిసి హన్మంత రెడ్డి రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాహుల్ లు పాల్గొన్నారు

# నూతన మండల పంచాయతీ అధికారి ను కలిసిన మండల పంచాయతీ కార్యదర్శులు



పర్వతగిరి, మే29 (ప్రుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పంచాయతీ అధికారి శేషంజన్ స్వామి ను జిల్లా పంచాయతీ సెక్రటరీ ల ఫోరం అధ్యక్షులు గుగులోత్ యాకుబ్ నాయక్ తో మండల పంచాయతీ సెక్రటరీలు గురువారంమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల నూతన పంచాయతీ అధికారి గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శాలువాలతో సన్మానించారు. అనంతరం మాట్లాడారు మండల ప్రాంత ప్రజలకు ప్రభుత్వ పథకాల పట్ల తగు సూచనలు చేయాలని, కు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శుల ఫోరం నాయకులు రఘు, అశోక్, కిరణ్, సుమన్, సరిత, రమాదేవి, దివ్య, మిగత గ్రామాల కార్యదర్శులు పాలుగోన్నారు.

# జిల్లాలలో కల్తీ విత్తనాల మీద నిఘ ఊర్కొండ మండల కేంద్రంలో తనిఖీ

### –ఊర్కొండ మండల వ్యవసాయ అధికారి దీప్తి స్థానిక ఎస్సై కృష్ణదేవరా ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ షాప్ తనిఖీ



ఊర్కొండ మే29 (ప్రుదయం ప్రతినిధి): నాగర కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం నకిలీ విత్తనాలు అమ్మి రైతులకు మోసగిస్తే అట్టి యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి దీప్తి తెలియజేశారు. విత్తన ఫర్టిలైజర్ షాపు లను ఎస్సై కృష్ణదేవరా తో కలిసి మండల కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాలలో అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించి విత్తనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి దీప్తి. స్థానిక ఎస్సై కృష్ణదేవరా మాట్లాడుతూ కంపెనీ విత్తనాలను మాత్రమే దుకాణాలలో కనుగోలు చేయాలని. ఫర్టిలైజర్స్ షాపులలో మంచి క్వాలిటీ విత్తనాలను రైతులు అందించాలని సూచించారు . ఎవరైనా కల్తీ నకిలీ విత్తనాలు రైతులకు అమ్మినచో వారి పైన చట్టరీత్య చర్య షాప్ లైసెన్సులు రద్దు చేసి చర్య తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి దీప్తి. స్థానిక ఎస్సై కృష్ణదేవరా తెలియజేశారు

# నిర్దేశించిన రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తప్పవు



జయశంకర్ భూపాలపల్లి మే 29(ప్రుదయం ప్రతినిధి) మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు నిర్దేశించిన రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తీసుకుంటామని ఈడీఎం శ్రీకాంత్ తెలిపారు గురువారం రేగొండ, గణపురం మండల కేంద్రాల్లోని మీ సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు.ప్రజలు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు అంతరాయం లేకుండా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాల కర్తవ్యమని తెలిపారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించి ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మీ సేవా కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా మీ సేవా కేంద్రాల పౌరులకు అందిస్తున్న సేవలను ఆరా తీశారు.

# రైతుల నుంచి 66,030 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి మే 29(ప్రుదయం ప్రతినిధి) యాసంగి ధాన్యం కొనుగోలు ఇప్పటి వరకు 66,030 మెట్రిక్ టన్నులు రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.యాసంగి దాన్యం కొనుగోలుపై గురువారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 10,833 మంది రైతుల నుండి ఇప్పటి వరకు 66,030 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. కొనుగోలు విలువ 153.19 కోట్లు కాగా ఇప్పటి వరకు 79.30 కోట్లు రైతులకు చెల్లించామన్నారు. గత సంవత్సరం ఇదే సీజన్ లో 39,675 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, గత సంవత్సరం సీజన్ కంటే ఈ సంవత్సరం సీజన్ లో 26355 మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా కొనుగోలు జరిగిందని తెలిపారు. ఈ సీజన్ లో ధాన్యం కొనుగోలు గణనీయంగా పెరిగినట్లు ఆయన స్పష్టం చేశారు.

# వెంకటాపురంలో మా ఇంటి మణిదీపం

### కార్యక్రమం



సత్తుపల్లి / వేంసూరు మే 29 (ప్రుదయం ప్రతినిధి ) మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత రాణి ఆధ్వర్యంలో మా ఇంటి మణిదీపం కార్యక్రమం నిర్వహించారు. వెంకటాపురం గ్రామంలో దంపతులకు పాప పుట్టిన సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రశంసా పత్రాన్ని , స్వీట్ బాక్స్ అందజేసి శాలువాతో సన్మానించారు. ఆడపిల్ల పుట్టడం ఒక వరమని, ఆడపిల్ల పుట్టిన దగ్గర నుండి సరైన అవకాశమిస్తే ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందు ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు విజయ కుమారి శివమ్మ పద్మ ఆశ వర్కర్లు పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రోడ్డు గుంతలు పూడ్చాలని ప్రజల ఆందోళన



మధిర మే 29 (ప్రుదయం ప్రతినిధి) మల్లారం రొంపిమల్ల గ్రామ ప్రజలు తమ గ్రామంలోని రోడ్డు భారీ వాహనాలు తిరగడం వల్ల గుంతలు మయం అయిందని గుంతల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పట్టించుకునే నాధుడు కరువయ్యారని అధికారులు చోద్యం చూస్తున్నారని స్థానికులు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి ఈ గుంతలు పూడ్చాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున గ్రామస్తుల ఆందోళన చేస్తారని హెచ్చరించారు.స్థానికంగా తిరుగుతున్న భారీ వాహనాలను ఆపి నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మల్లారం మాజీ సర్పంచ్ ఉపేంద్ర, కొంగర రంగయ్య, మల్లారం రొంపిమల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో పండ్లు, ఔషధ మొక్కలను కూడా ఎక్కువగా నాటేలా చూడాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికాగుప్తా




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే29 వ్రుదయం ప్రతినిధి):గురువారం కలెక్టరేట్ లోని విసి హాల్ లో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి అదనపు కలెక్టరు హాజరైనారు. గ్రామీణాభివృద్ధి, అటవీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమీషన్లతో వన మహోత్సవ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ వర్షకాలం ముందుగానే మొదలైనందున ఈ సారి మొక్కలు నాటే కార్యక్రమం వన మహోత్సవం కార్యక్రమాన్ని కూడా ముందుగానే అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని అన్నారు. గ్రామీణాభివృద్ధి, అటవీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమీషన్లతో వన మహోత్సవ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని మున్సిపాలిటిలు మొక్కలు నాటేందుకు సిద్దంగా ఉండాలని అందుకు అవసరమైన కార్యాచరణ, ప్రణాళిక దిశగా వెళ్లాలని సూచించారు. జిల్లాలో 70.604 లక్షల వరకు మొక్కలను రోడ్లకు ఇరువైపుల, ప్రభుత్వ పాఠాశలలో, ప్రభుత్వ సంస్థల్లో మొక్కలను విరివిగా నాటి లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఈ మొక్కలలో పండ్లు, ఔషధ మొక్కలతో పాటు ఈత మొక్కలను తప్పనిసరిగా 10 శాతం నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కలను నాటడమే కాకుండా వాటి ప్రతిరోజు నీళ్లు అందించడం, ఎరువు వేయాలడం వంటి సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. మొక్కలు నాటేందుకు సరిపడా స్థలాలను గుర్తించాలని అధికారులకు సూచించారు. మొక్కలు నాటిన స్థలాలను జియో ట్యాగింగ్ ద్వారా TGFMIS వెబ్ సైట్ లో ప్రతిరోజు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా అటవీ శాఖాధికారి జానకిరాం, పర్యాటక శాఖాధికారి శ్రీధర్, ఆర్ అండ్ బిఈఈ శ్రీనివాస్ మూర్తి, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖాధికారి వినోద్ కుమార్, హౌజింగ్ పిడిరమణ మూర్తి, హెచ్ఎండిఏ, జిహెచ్ ఎంసి, అటవీ శాఖల అధికారులు, మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# సన్న వడ్ల బోనస్ హామీ.. రైతుల కష్టానికి తూట్లు

**ప్రభుత్వం ఇచ్చిన హామీలపై నిరాశ పడుతున్న రైతులు**



పర్వతగిరి, మే29 వ్రుదయం ప్రతినిధి):పర్వతగిరి మండలంలో యాసంగి రైతులందరు 500 బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని దీంతో రైతులు పండించిన సన్నరకం ధాన్యాన్ని బయట అమ్మ కుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించారు. క్వింటాలు ధాన్యానికి అధికంగా తరుగుపోతున్నా బోనస్ వస్తుందనే ఆశతో కొనుగోలు కేంద్రాల్లో అమ్మితే మద్దతు చెల్లిస్తోందని ఆశపడ్డారు. ధాన్యం అమ్మిన రైతులకు వెంటనే బోనస్ ఇస్తామని, రెండు రోజుల్లోనే బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి చెప్పిన మాటలను రైతులు గుర్తు చేస్తున్నారు. వడ్లు విక్రయించాక నెలల తరబడి ఎదురుచూస్తున్నా బోనస్ డబ్బులు మాత్రం వేయడం లేదని మండిపడుతున్నారు. రైతులందరు ప్రతి రోజూ బ్యాంకుకు వెళ్లి బ్యాలెన్స్ చూసుకుంటున్నామని, బోనస్ డబ్బులు రూపాయి పడలేదని బ్యాంకు అధికారులు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్దతు ధరకు పెట్టుబడి ఖర్చులు పోయినా.. క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తే రెక్కల కష్టమైనా మిగులుతుందని ఆశించామని అంటున్నారు. అందుకోసమే కాయకష్టం చేసి సన్న వడ్లు పండించామని, కష్టమైనా తీసుకెళ్లి కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం పోసి చెత్త, మట్టి లేకుండా కూలీలకు డబ్బులు ఇచ్చి తూర్పల పోసి వెండ పెట్టి విక్రయించామని చెబుతున్నారు.

# వీధి వ్యాపారుల సమగ్ర సర్వే నిర్వహించాలి.

**– జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్ డిమాండ్**




తిరుపతి, మే 29 (వుదయం ప్రతినిధి). మున్సిపాలిటీలలో పరిధిలో వీధి వ్యాపారుల ఆర్థిక స్థితిగతులపై సర్వే నిర్వహించడంలో పూర్తిగా అధికారులు వైఫల్యం చెందారని వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్ డిమాండ్ చేశారు. వ్యాపారుల సర్వే ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని అధికారులు తెలియజేస్తున్నప్పటికీ ఈ సర్వే నిర్వహించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపణ చేశారు. సుప్రీంకోర్టు గైడ్లైన్స్, అదేవిధంగా హైకోర్టు ఆదేశాలు, 2014 వీధి వ్యాపారుల చట్టం ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి వీధి వ్యాపారుల సర్వే నిర్వహించాలన్నారు. పట్టణంలో సర్వే నిర్వహించే విధానం పట్ల పూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో మెప్మా ఆధ్వర్యంలో ఫీల్డ్ లెవల్లో ప్రతి వ్యాపారి వద్దకు వచ్చి ఏం వ్యాపారం చేస్తున్నారు.. ప్రభుత్వం నుంచి రుణాలు ఏమైనా తీసుకున్నారా.. ఇన్నేళ్ల నుంచి ఈ వ్యాపారం చేస్తున్నారు. వంటి అంశాలతో సర్వే నిర్వహించి వారికి గుర్తింపు కార్డులు మంజూరు చేశారు. ప్రస్తుతం వెల్ఫేర్ సెక్రటరీస్ చేస్తున్న సర్వే పూర్తిగా భిన్నంగా ఉందని ఆఫీసుల వద్దకు వ్యాపారులను రమ్మని చెప్పడం సరైన పద్ధతి కాదన్నారు. మున్సిపాలిటీ సంబంధిత అధికారులందరూ కూడా ఫీల్డ్ లెవల్లో కీ వచ్చి రోడ్డుపై వ్యాపారం చేస్తున్న ప్రతి విక్రయదారుడును గుర్తించి అందరికీ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ఆ రకంగా సర్వే ని పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ గారిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మహేష్,అల్లాబక్షు, వీధి వ్యాపారుల సంఘం అధ్యక్షులు నజీర్, బాషా, శివకుమార్, దావుద్ తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగను స్వాగతించడనికి

# 31న ఛలో వరంగల్

**ఎమ్మార్పీఎస్ నాయకుల పిలుపు**



హుస్నాబాద్ మే29 వ్రుదయం ప్రతినిధి):పద్మశ్రీ పురస్కారం స్వీకరించి ఈనెల 31న వరంగల్ కు విచ్చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగను ఘనంగా స్వాగతించడానికి అభిమానులందరూ కదలి రావాలని ఎమ్మార్పీ ఎస్ నాయకులు పిలుపునిచ్చారు,

హుస్నాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ భారతదేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ పురస్కారాన్ని తమ జాతి బిడ్డ అందుకోవడం ఎంతో గర్వకారణం అన్నారు. ఇది మాదిగ జాతికి దక్కిన అరుదైన గౌరవం అన్నారు. 31న వరంగల్ లో జరిగే కృష్ణన్న అభినందన సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు,

కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొలుగూరి అశోక్ మాదిగ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లింగాల సాయన్న, మాజీ కౌన్సిలర్ గాదెపాక రవీందర్, లక్ష డప్పుల రాష్ట్ర కోఆర్డినేటర్ ముక్కెర సంపత్ కుమార్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు కండె సుధాకర్, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బోయిని రాజశేఖర్, మండల అధికార ప్రతినిధి పొన్నాల వినోద్ కుమార్, ప్రముఖ సినీనటులు కనకం వెంకట్, తాడూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు

# రైతులు రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి : తహశీల్దార్



బెల్లంపల్లి, మే29 (వుదయం ప్రతినిధి) భూ భారతి చట్టం (2025) అమలులో భాగంగా, వచ్చే జూన్ నెల 3వ తేదీ నుంచి తాండూరు మండలంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని, గురువారం తాండూరు తహశీల్దార్ జ్యోస్న ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ యజమానులు, రైతులు తమ భూమి రికార్డుల యందు ఏమైనా తప్పులు ఉన్నా, లేదా అర్హత ఉండి రెవెన్యూ రికార్డుల యందు పేర్లు నమోదు కాకపోయినా, మరి ఇతర భూ సమస్యలు ఉన్నా వచ్చే నెల 3వ తేదీ నుంచి నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో రైతులు సమస్యల పరిష్కారం కోసం మీ గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అమె కోరారు.

# వేణుగోపాల్ కాలనీ ఇల్లు కూల్చేసిన రౌడీలను తక్షణమే అరెస్టు చేయాలి.

**నష్టపోయిన బాధితులకు రెవిన్యూ అధికారులు నష్టపరిహారం చెల్లించాలి.**

**అఖిలపక్ష నాయకుల డిమాండ్**



తిరుపతి మే 29 (వుదయం ప్రతినిధి). తిరుపతి అర్బన్ పరిధిలో ఉన్న వేణుగోపాల్ కాలనీ లో నివాసం ఉంటున్న ఇళ్ళ ను జెసిబి లతో కూల్చేసి బాధితులను నిరాశ్రయులను చేసిన గుండాల ను తక్షణమే అరెస్టు చేసి తిరుపతిలో శాంతిభద్రతలు నెలకొల్పాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య కె రాధాకృష్ణ సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఆర్ పి ఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి అంజయ్య డిమాండ్ చేశారు గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో వేణుగోపాల కాలనీ బాధితుల పక్షాన పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి అర్బన్ తిరుమల నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని వేణుగోపాల్ కాలనీ ప్రైవేటు వ్యక్తుల ద్వారా సబ్ రిజిస్టర్ ఆఫీసు నందు రిజిస్ట్రేషన్ చేయించుకొని గత 12 సంవత్సరాల నుండి 80 కుటుంబాలు నివాసం ఉంటున్నారు ఈనెల 26వ తేదీ రాత్రి 300 మంది గూండాలు జెసిబి లు ట్రాక్టర్లను వెంట తీసుకెళ్లి కరెంట్ కట్ చేయించి బాధితుల నుండి సెల్ ఫోన్లన్నీ పగలగొట్టి అత్యంత దారుణంగా దౌర్జన్యంగా కాపురాలు ఉన్న ఇళ్లను నేలమట్టం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు కొందరు ఇళ్లల్లో బంగారు నగలు డబ్బు దోసుకెళ్లారు ఈ ఘటనకు బాధ్యులుగా సి రాజన్ బాబు ఐఆర్ఎస్ ఆఫీసర్ ఆయన భార్య నిర్మలమ్మ అడ్వకేట్ రమణారెడ్డి తదితరులు ఈ కూల్చివేతకు పాల్పడుతారని అనుమానాస్పదంగా ఉందన్నారు తిరుపతిలో అన్ని వైపులా సీసీ కెమెరాలు ఉన్న పోలీసులు మాత్రం గుండాల ను గుర్తించలేని స్థితిలో ఉండడం అత్యంత బాధాకరం అన్నారు అనంతరం తిరుపతి అర్బన్ తాసిల్దార్ భాగ్యలక్ష్మి డిప్యూటీ తాసిల్దార్ రామచంద్రయ్య ఆర్ ఐ లు కాలనీని సందర్శించి బాధితులను పరామర్శించారు ప్రభుత్వ నుండి ఏ మేరకు నష్టపరిహారం అందించగలమో ఆ మేరకు బాధితులకు నష్టపరిహారం చెల్లిస్తామని ఇళ్లను కూల్చేసిన వారిపై చర్యలు తీసుకునే విధంగా పోలీస్ వారికి కూడా తెలియజేస్తామని వారి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వేణు నాయకులు మాధవ్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ లావాదేవీలపై అవగాహన పెంచుకోవాలి



జన్నారం, మే 29(వుదయం విలేకరి) డిజిటల్ లావాదేవీలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని దండేపల్లి సిఎఫ్ఎల్ కౌన్సిలర్ వేల్పుల రవీందర్ అన్నారు.గురువారం జన్నారం మండలంలోని పోన్కల్ అనుబంధ పైడిపల్లి అటవీ ప్రాంతంలో పనిచేస్తున్న ఈజిఎస్ కూలీలకు దండేపల్లి అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో బ్యాంకు సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు ద్వారా అందిస్తున్న వివిధ సౌకర్యాలపై ఆయన వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ కూలీలు,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలి

**పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి**

**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**




హుస్నాబాద్ మే29 వ్రుదయం ప్రతినిధి): భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కి వందేళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగి ఉందని, నిరంతరం ప్రజల కోసము, ప్రజా సంక్షేమం కోసమే పోరాటాల నిర్వహిస్తుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు.. హుస్నాబాద్ లోని అణభేరి, సింగిరెడ్డి భవనం లో జరిగిన అక్కన్న పేట మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ తో కలిసి హాజరయ్యారు..ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ తహుస్నాబాద్ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ కి ఘన చరిత్ర గలదని, ఈ ప్రాంతంలో సుమారు 7సార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన పార్టీ సిపిఐ అని, ఈ ప్రాంతంలో అభివృద్ధి కోసం నిధులు తీసుకొచ్చిన పార్టీ అంటే సీపీఐ అని అన్నారు..గౌరవెల్లి, గండేపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు సీపీఐ పార్టీ హయాంలో తీసుకొచ్చామని,ఈ విషయాలను కార్యకర్తలంతా ప్రజలకు వివరించాలని,పార్టీ బలోపేతం కోసం, పార్టీ నిర్మాణం కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.. సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన సిపిఐ పార్టీ కార్యకర్తలు నిలబడడానికి సన్నద్ధం కావాలని అన్నారు.. కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పార్టీకి పునర్ వైభవం తీసుకొస్తామని ప్రజల వద్దకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులను ప్రభుత్వాన్ని నిలదీస్తామని పార్టీ బలోపేతం కోసం గ్రామ గ్రామాన శాఖ మహాసభలు మండల మహాసభలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు, అనంతరం అక్కన్నపేట మండలం నూతన కమిటీని ఎన్నుకున్నారు,అక్కన్న పేట మండల కార్యదర్శిగా కొమ్ముల భాస్కర్,మండల సహాయ కార్యదర్శిలుగా బొజ్జపురి రాజు, మిట్టపల్లి మొండయ్య లను ఎన్నుకున్నామని, వారితోపాటు 11 మంది కార్యవర్గ సభ్యులను,16 మంది మండల కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగిరి సత్యనారాయణ, ఎడల వనేశ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు జేరిపోతుల జనార్ధన్, నాయకులు మాచర్ల శ్రీను, గాంభీరపు మధు,బైరి శ్రీనివాస్ బిక్షపతి, కంది మోహన్ రెడ్డి, సహదేవ్, ఇంద్రసేనరెడ్డి, రమేష్, బొడిగే లక్ష్మి, తాళ్ల ప్రశాంత్,రాజేందర్ సంతోష్ వివిధ గ్రామాల శాఖ కార్యదర్శిలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు




పెద్దవంగర, మే 29 (వుదయం ప్రతినిధి):నకిలీ విత్తనాలు, పురుగు మందులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ వీరగంటి మహేందర్ , ఎస్సై క్రాంతి కిరణ్, వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామి నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మన గ్రోమోర్ విత్తన దుకాణంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీ లో విత్తన పురుగుమందుల ఎరువుల డీలర్ల లైసెన్స్ లు రిజిస్టర్లు వచ్చిన విత్తన స్టాక్ వివరాలు తనిఖీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రైతులు తీసుకున్న విత్తనాలు, పురుగుమందులకు కచ్చితంగా రసీదు తీసుకోవాలని అన్నారు. డీలర్లు నకిలీ విత్తనాలు రైతులకు విక్రయిస్తే కేసులు బుక్ చేస్తామని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్మోలని తెలిపారు. ఎమ్మార్పీ కంటే తక్కువ రేటుకు విక్రయించాలని తెలిపారు.

# భూభారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**: తహసిల్దార్ రాజమనోహర్ రెడ్డి**



జన్నారం, మే 29(వుదయం విలేకరి) గ్రామాలలో నిర్వహించే భూభారతి సదస్సులను ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని జన్నారం తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి సూచించారు. గురువారం జన్నారంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 3 నుండి 19వ తేదీ వరకు ఆయా గ్రామాలలో భూభారతి సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. దీనికోసం రెండు బృందాలను ఏర్పాటు చేశామని,రెవెన్యూ సదస్సులలో ఇది వరకే మీసేవ యందు ధరఖాస్తు చేసి భూ భారతి యందు ఆన్లైన్ లో పెండింగ్ ఉన్నవాళ్లు కాకుండా మిగితా వాళ్ళు కొత్త పట్టధారు పాస్ బుక్ రాని వాళ్ళు మాత్రమే మీ గ్రామం యందు రెవెన్యూ సదస్సు జరిగిన రోజున ధరఖాస్తు చేసుకోగలరు. తామే దరఖాస్తులను ఇచ్చి అర్జీలను స్వీకరించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. రెవెన్యూ సదస్సులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వండి

ఇంఫాల్ : ప్రస్తుతం రాష్ట్రపతి పాలనలో ఉన్న మణిపూర్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు బిజెపి మళ్లీ ప్రయత్నాలు మొదలు పెట్టింది. రాష్ట్రానికి చెందిన పది మంది ఎమ్మెల్యేలు బుధవారం గవర్నర్ అజరు కుమార్ భల్లాతో సమావేశమయ్యారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. గవర్నరును కలిసిన వారిలో ఎనిమిది మంది బిజెపి ఎమ్మెల్యేలు, నేషనల్ పీపుల్స్ పార్టీకి చెందిన ఒకరు, ఓ స్వతంత్ర సభ్యుడు ఉన్నారు. తమకు 22 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉన్నదని వారు గవర్నరుకు తెలిపారు. మణిపూర్ శాసనసభలో 60 మంది సభ్యులు ఉన్నారు. గవర్నరును కలిసిన అనంతరం బిజెపి ఎమ్మెల్యే తోక్చమ్ రాధేశ్యామ్ విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 44 మంది శాసనసభ్యులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

# ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి

ఏరియా జి ఎం విజయ భాస్కర్ రెడ్డి



బెల్లంపల్లి, మే29 (వుదయం ప్రతినిధి) బెల్లంపల్లి ఏరియా ఉద్యోగులు ఈ వార్షిక సంవత్సరంలో సమిష్టిగా పని చేసి ఉత్పత్తి లక్ష్యాలను అదిగమించాలని ఏరియా జనరల్ మేనేజర్ ఎం విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం ఖైరిగుర ఉపరితల గని వద్ద నూతన షావేల్ ను ఆయన ప్రారంభించారు. ఇటీవలే పుల్వామా దాడికి ప్రతీకగా ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పేరును షావెల్ కు పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యంత్రాల పనితీరును అధికారులు ఉద్యోగులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. సొంత వాహనాల మాదిరి సంస్థ యంత్రాలు, వాహనాలు చూసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి బ్రాంచి కార్యదర్శి ఎస్ తిరుపతి, ప్రాజెక్ట్ అధికారి ఎం నరేందర్ , ఎస్ ఓ టూ జీఎం కె రాజమల్లు, ఏరియా ఇంజినీర్ రామనాధం, ఏరియా సెక్యూరిటీ అధికారి ఎన్ ఉమాకాంత్, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న, మేనేజర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ సెక్యూరిటీ గార్డుపై దాడి.?

జయశంకర్ భూపాలపల్లి మే 29(వుదయం ప్రతినిధి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ సెక్యూరిటీ గార్డుపై గురువారం మద్యం మత్తులో మహారాష్ట్ర కు చెందిన వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. మహారాష్ట్ర వైపు ఉన్న గేటు వద్ద కాపలా ఉన్న సెక్యూరిటీ గార్డ్ ను గేటు తీయమని వాదించాడు. గేటు తీయకపోవడంతో కోపోద్రిక్తుడై గార్డుపై బండరాయితో తలపై బలంగా కొట్టి గాయపరిచాడు. అక్కడున్న వారు అతడిని అడ్డుకొని గాయాల పాలైన సెక్యూరిటీ గార్డును హుటాహుటిన వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది





# పర్వతగిరి పంచాయతీ అధికారి పాక శ్రీనివాస్ బదిలీ

–నూతన నూతన పంచాయతీ అధికారి గా శేషంజన్ స్వామి



పర్వతగిరి మే29 వ్రుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పంచాయతీ అధికారి పాక శ్రీనివాస్ బదిలీ కాగా ఆయన స్థానంలో మహబూబాబాద్ జిల్లా కొత్తగూడెం మండలంలో విధులు నిర్వహిస్తున్న శేషంజన్ స్వామి పర్వతగిరి మండల పంచాయతీ అధికారిగా బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న పాక శ్రీనివాస్ గీసుకొండ మండలం బదిలి చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బదిలీల ప్రక్రియలో భాగంగా పంచాయతీ అధికారులలో బదిలీలు జరిగినట్లు సమాచారం. నేడు గురువారం స్థానిక ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్ లకు మర్యాద కపూర్వకముగా మండల పంచాయితీ అధికారి శేషంజన్ స్వామి స్వీట్ అందించి కలిశారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి మే 29 (వుదయం ప్రతినిధి):మండలం శివరాంపురం,మైలారం గ్రామంలో చిర్ర సాయిలు , ఎండీ చెత్తమ్మ, బోయిని కొమురయ్య, చెడుపాక సోమ నరసయ్య ఇటీవల అనారోగ్యలతో మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి సంతోష్ గౌడ్, పరుపాటి రవీందర్ రెడ్డి, గబ్బేట కొమురయ్య, సంకినేని ఎల్లస్వామి, గాడిపెల్లి రాములు, బాధ రవి, బోయిని పెద్దులు, చిర్ర దర్గయ్య, చెడపాక యాకయ్య,తాటికాయల ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య.

సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం...

*మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..*



రాయపర్తి మే 29 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పాలకుర్తికీ సుమారు రెండు కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజురూ చేసిన శుభ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి,ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి , చిత్రపటాలు పాలాభిషేకం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ సంబరాలు మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రేడ్డి మాట్లాడుతూ నియోజకవర్గానికి రెండు కోట్ల వ్యయంతో ఆధునిక సదుపాయాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన శుభ సందర్భంగా మండల కేంద్రంలో పాలాభిషేకాన్ని నిర్వహించినట్లు తెలిపారు,ఈ ప్రాజెక్ట సాధించడంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డికృషిప్రధానంగానిలిచిందని,నియోజకవర్గ భవిష్యత్తు తరాల అభివృద్ధికి బలమైన పునాది. ఈ పాఠశాల కానుందని,గ్రామీణ పేద గ్రామీణ నిరుపేద విద్యార్థులకు సైతం నాణ్యతమైన విద్య అందించబడుతుందని అన్నారు,గత మూడు శతాబ్దాలుగా నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నా ఝాన్సీ రాజేందర్ కుటుంబం అందరికి ఆదర్శనీయం అన్ని అన్నారు,ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు మండల అధ్యక్షుడు,గ్రామ పార్టీ అధ్యక్షుడు,మండల నాయకులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హనుమన్ పల్లి లో ఎల్లమ్మ దేవాలయానికి ఆర్థిక సాయం



ధన్వాడ మండలమే06(వ్రుదయం ప్రతినిధి): కేంద్ర పరిధిలోని హనుమన్ పల్లి లో గురువారం నారాయణపేట నియోజవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ఎల్లమ్మ దేవాలయం నిర్మించడానికి 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఆమె సమావేశంలో మాట్లాడుతూ గ్రామాన్ని ఎల్లమ్మ తల్లి చల్లగా చూడాలని ఆమె మొక్కలు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# చికిత్స నిమిత్తం 2 లక్షల ఎల్ఓసి అందజేత

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



వెల్దండ మే 29 (వు దయం ప్రతినిధి) : మండల పరిధిలోని కల్యాణ వాగు తండా కు చెందిన ఆర్.కోంటి అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసు పత్రిలో చికిత్స పొందుతోంది. ఈ విషయం తెలు సుకున్న కాంగ్రెస్ నాయకులు బాణావత్ శంకర్ నాయక్,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మె ల్యే కసిరెడ్డి ప్రభుత్వం నుండి 2 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించి శంకర్ నాయక్ అందజేశా రు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడు తూ 2 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు బాధిత కుటుంబం రుణపడి ఉం టుందని అన్నారు. ఎల్ఓసి చెక్కును బాధితు రాలికి నిమ్స్ ఆస్ప త్రికి వెళ్లి శంకర్ నాయక్ అంద జేశారు.

# నూతన తహసిల్దార్ ను కలిసిన రైతు సంఘం నాయకులు.

వరికెల కిషన్ రావు.



పరకాల మే 29 (వుదయం ప్రతినిధి): నడికూడ మండల తహసిల్దార్ గా నూతనంగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన గుజ్జుల రవీందర్ రెడ్డి ని గురువారం రోజున తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మండల వ్యాప్తంగా ఉన్న రైతు సమస్యలను తహసిల్దార్ దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించారు. త్వరలోనే వివిధ విభాగాల అధికారులతో చర్చించి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

అనంతరం తహసిల్దార్ కు , శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు మరియు మండలంలోని అధ్యక్షులు వాంకే రాజు ఆరె సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు లోకేటి నగేష్ యూత్ నాయకులు నారగాని రాకేష్ గౌడ్ లోనే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల బస్టాండ్ లో ఖాళీగా షాపుల కొరకు టెండర్ల ఆహ్వానం...

డిపో మేనేజర్ మనోహర్



కోరుట్ల మే 29 (వుదయం ప్రతినిధి) కోరుట్ల బస్టాండ్ లో ఖాళీగా ఉన్న షాపుల కొరకు టెండర్ల ఆహ్వానిస్తున్నట్లు కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ కోరుట్ల కథలాపూర్ మేడిపల్లి పట్టణ పరిసర గ్రామాల ప్రజలు వర్తక వాణిజ్య వ్యాపారవేత్తలు కోరుట్ల బస్ స్టాండ్ లో ఖాళీగా ఉన్న 5 షాపులు కథలాపూర్ లో 2 షాపులు మేడిపల్లి లో 1 షాపుల కొరకు టెండర్ ఫారములు కోరుట్ల డిపో మేనేజర్ ఆఫీసులో అమ్మబడుచున్నవి కావున ఆసక్తి గల అభ్యర్థులు కావలసిన షాప్ కొరకు టెండర్లలో పాల్గొనగలరని అలాగే మరిన్ని వివరాలకై కోరుట్ల డిపో మేనేజర్ ఆఫీస్ లో సంప్రదించగలరని ఒక ప్రకటనలో తెలపడం జరిగింది

# గుడిసె వాసులకు ఇంటి స్థలాలు, పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలి

–సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి




హనుమకొండ, మే 29(వుదయం జిల్లా ప్రతినిధి) : నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు ఇంటి స్థలాలు, పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి అన్నారు. గురువారం హనుమకొండ మండలంలోని గుండ్ల సింగారంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వేసుకున్న గుడిసెల కేంద్రం వద్ద గుడిసె వాసుల సమావేశం సిపిఐ హనుమకొండ మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి హాజరై మాట్లాడుతూ ఇండ్ల స్థలాల కోసం, పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ఏండ్ల తరబడి పేదలు పోరాడుతూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలు గడుస్తున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించేందుకు స్థలం లేక, పక్కా ఇల్లు లేక దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని పరిస్థితి ఉందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇంటి స్థలంతో పాటు పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ ఇంకా రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు. పేదలకు, ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి ఇండ్ల స్థలాలు, పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎన్ ఎ స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తిని సదానందం, నాయకులు పోనుగోటి రాంగోపాల్ చారీ, కట్కూరి కృష్ణ, హరిక్రిష్ణ, మాలోత్ మంగ, నరేందర్, గుంటి రజిత, రానా, దామోదర్ గుడిసె వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకే డెయిరీ ఏర్పాటు

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి


**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాల సమితి మహాజనసభ**



హనుమకొండ, మే 29(వుదయం జిల్లా ప్రతినిధి) : పరకాల నియోజకవర్గంలోని మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకే డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాల సమితి మహాజన సభను నిర్వహించారు. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళా డెయిరీ ఏర్పాటు చేయాలనే ఆలోచన వచ్చినప్పటి నుంచి రెండు జిల్లాల కలెక్టర్ల దృష్టికి తీసుకువెళ్లగా, ప్రారంభం నుండి అంచనాకు మించి కలెక్టర్లు కోఆర్డినేట్ చేస్తున్నారని అన్నారు. మహిళా డెయిరీ ఏర్పాటుకు కృషి చేస్తున్న రెండు జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులకు అభినందనలు తెలిపారు. మహిళలు ఆర్థికాభివృద్ధి చెందడం ద్వారా ఆ కుటుంబాలు ముందుకెళ్తాయన్నారు. మహిళలు ఐక్యమత్యంగా ఉండి అనేక రంగాలలో విజయవంతంగా ముందుకు వెళ్తున్నారని అన్నారు. మహిళలు పరస్పర సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్న ములుకనూరు మహిళా డెయిరీ మహిళా శక్తికి నిదర్శనం అని పేర్కొన్నారు. ములుకనూరు డెయిరీ మాదిరిగానే పరకాల మహిళా డెయిరీ కూడా రానున్న రోజుల్లో విజయవంతంగా నడవాలన్నారు. మహిళా డెయిరీ ఏర్పాటుతో మహిళలు అభివృద్ధి సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పరకాల మహిళ పాల డెయిరీ ని విజయవంతంగా నిర్వహిస్తూ జిల్లాతో పాటు ఇతర జిల్లాలకు కూడా మార్గదర్శకంగా నిలవాలన్నారు. మహిళలు తమను తాము నిరూపించుకోవడానికి ఇదొక మంచి అవకాశం అని పేర్కొన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించిందుకే డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డెయిరీ ఏర్పాటు ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని నమ్మకం పెట్టుకున్నామని అన్నారు. పాల డెయిరీ నిర్వహణకు పట్టుదలతో పని చేసి స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. ములుకనూర్ మాదిరిగా పరకాల మహిళా డెయిరీ విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది అంటూ ఏమీ లేదన్నారు. తపన, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. డెయిరీ ఏర్పాటుకు జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ(ఎన్డిడి) సహకారం ఉంటుందన్నారు. అధికారులు అండగా ఉంటారని, మహిళలు ధైర్యంగా ముందుకెళ్లాలన్నారు. వారం రోజుల్లో కమిటీని ఏర్పాటు కావాలని సూచించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ విజయవంతంగా శిక్షణను పొందాలని అన్నారు. డెయిరీ నిర్వహణలో ప్రారంభంలో కొంత కష్టం ఉంటుందని, హార్డ్ వర్క్ చేసి డెయిరీని విజయవంతంగా నిర్వహించాలన్నారు. డెయిరీనివిజయవంతంగా నిర్వహించేందుకు సమర్థవంతమైన లీడర్లను ఎన్నుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే రుణాలను డెయిరీ సంబంధిత యూనిట్లకు ఎక్కువగా వినియోగించుకోవాలన్నారు. పాల ఉత్పత్తి రంగానికి అనుబంధంగా ఉన్న రంగాలను కూడా ఎంచుకోవాలన్నారు. వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక విజన్ తో మహిళలు అభివృద్ధి చెందడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పాల డెయిరీ నిర్వహణను మహిళలు ఛాలెంజ్ గా తీసుకోవాలని అన్నారు. మహిళలు క్రమశిక్షణ, అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళలు మాట్లాడుతూ ఇటీవల ములుకనూరు పాల డెయిరీ ని సందర్శించామని, అక్కడ డెయిరీ నిర్వహణ, పాల సేకరణ, అభివృద్ధిపథంలో సాగుతున్న డెయిరీ గురించిన ఎన్నో విషయాలు తెలుసుకుని స్ఫూర్తిని పొందామని పేర్కొన్నారు. మహిళల ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా విజయపథంలో కొనసాగుతున్న ములుకనూర్ డెయిరీ మాదిరిగానే కొత్తగా ఏర్పడుతున్న పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల సమితిని ముందుకు తీసుకెళ్తామని పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళలు పేర్కొన్నారు. పరకాల మహిళా డెయిరీ ఏర్పాటు కు ప్రత్యేక చొరవ తీసుకుంటున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ వరంగల్ జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు మేన శ్రీను, కౌసల్య దేవి, నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ అధికారులు లత, సుందర్ రావు, ఇతర అధికారులతో పాటు పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాల సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

# యుపిఎస్సీ కొత్త ఆన్‌లైన్ పోర్టల్ ప్రారంభం

న్యూఢిల్లీ: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యుపిఎస్సీ) కొత్త ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రారంభించింది. రిజిస్ట్రేషన్ మరియు దరఖాస్తు పూర్తి కోసం సిద్ధం చేయబడిన ఈ కొత్త పోర్టల్‌లో నాలుగు వేర్వేరు దశలు ఉన్నాయి. దీనిలో అభ్యర్థులు మూడు దశలను (ఖాతా సృష్టి, సార్వత్రిక రిజిస్ట్రేషన్ మరియు సాధారణ దరఖాస్తు ఫారమ్) ఎప్పుడైనా పూర్తి చేయవచ్చు. పరీక్ష నోటిఫికేషన్‌లు విడుదలైన వెంటనే పూర్తయ్యే విధంగా కొత్త పోర్టల్ యొక్క చివరి దశ ఏర్పాటు చేయబడింది. చివరి నిమిషంలో రద్దీని నివారించడం, కమిషన్ నిర్వహించే వివిధ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవడంలో సమయాన్ని ఆదా చేయడం కొత్తగా ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. దరఖాస్తుదారులందరూ https://upsconline.nic.in వెబ్‌సైట్‌ను ఉపయోగించి దరఖాస్తును పూరించాలి. కొత్తగా ప్రారంభించబడిన పోర్టల్‌లో వారి పత్రాలను అప్‌లోడ్ చేయాలని యుపిఎస్సీ ఒక ప్రకటనలో తెలిపింది. పాత వన్ టైమ్ రిజిస్ట్రేషన్ (ఓటిఆర్) మాడ్యూల్ ఇకపై వర్తించదని కూడా యుపిఎస్సీ తెలిపింది. దరఖాస్తు ఫారమ్‌ను పూరించడానికి, పత్రాలను అప్‌లోడ్ చేయడానికి వివరణాత్మక సూచనలు హోమ్ పేజీలో, అన్ని ప్రొఫైల్‌లు, మాడ్యూళ్లలో అందుబాటులో ఉన్నాయని తెలిపింది.

# బిజినెస్



## దేశవ్యాప్తంగా పలు ఎయిర్ పోర్టులు మూసివేత..!

ఆపరేషన్ సిందూర్ కింద భారతదేశం పాకిస్తాన్‌లోని జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-ఎ-తోయిబా ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుంది. ఆపరేషన్ సింధూర్‌తో అప్రమత్తమైన పాక్ సరిహద్దుల్లో కాల్పులకు పాల్పడింది. దీంతో అప్రమత్తమైన భారత ప్రభుత్వం జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్ ఎయిర్‌పోర్టును తాత్కాలికంగా మూసివేసింది. పహల్‌గామ్ ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పాక్ ఉగ్రస్థావరాలపై భారత ఆర్మీ విరుచుకుపడింది. పాకిస్థాన్‌లోని తొమ్మిది స్థావరాలపై మెరుపు దాడులు చేసింది భారత సైన్యం. అయితే అంతర్జాతీయ సరిహద్దుకు దగ్గర్లోని ఉగ్రవాదుల స్థావరాలను మాత్రమే భారత్ టార్గెట్ చేసింది. అంతర్జాతీయ సరిహద్దుకు 100 కి.మీ దూరంలోని బహవల్‌పూర్‌లో ఉన్న జైష్ ఏ మొహమ్మద్ ప్రధాన కార్యాలయం మురిద్కే, సాంబా ఎదురుగా సరిహద్దుకు 30 కి.మీ దూరంలో ఉన్న లష్కరే క్యాంప్‌పై దాడి చేసింది. అయితే ఆపరేషన్ సిందూర్‌లో 80 మందికి పైగా ఉగ్రవాదులు హతమైనట్లు తెలుస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఆపరేషన్ సింధూర్ కింద భారతదేశం పాకిస్తాన్‌లోని జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-ఎ-తోయిబా ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుంది. ఆపరేషన్ సింధూర్‌తో అప్రమత్తమైన పాక్ సరిహద్దుల్లో కాల్పులకు పాల్పడింది. దీంతో అప్రమత్తమైన భారత ప్రభుత్వం జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్ ఎయిర్‌పోర్టును తాత్కాలికంగా మూసివేసింది. కేవలం శ్రీనగర్ మాత్రమే కాదు..సరిహద్దులకు సమీపంలో ఉన్న జమ్మూ, అమృత్సర్, లేహ్, చండీగఢ్, ధర్మశాల ఎయిర్‌పోర్టులను కూడా తాత్కాలికంగా మూసివేశారు. ఈ విమానాశ్రయాల ద్వారా వెళ్లే విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. పాకిస్తాన్‌పై భారతదేశం వైమానిక దాడి చేసిన నేపథ్యంలో ఎయిర్ ఇండియా తన ప్రయాణీకులకు ఒక హెచ్చరిక జారీ చేసింది. దీని ప్రకారం ఈరోజు గమనించాలని అభ్యర్థించింది. ఈ మేరకు బికనీర్, శ్రీనగర్, జమ్మూ, అమృత్సర్, లేహ్, చండీగఢ్, ధర్మశాల సహా అనేక నగరాలకు విమానాలు రద్దు చేసినట్టుగా సోషల్ మీడియా పోస్ట్ ద్వారా ప్రకటించారు.



మధ్యాహ్నం 12 గంటల వరకు దేశవ్యాప్తంగా ఎయిర్ ఇండియా విమానాలు రద్దు చేశారు.. ఇండిగో, స్పైస్ జెట్ ఎయిర్‌లైన్స్ కూడా తమ విమానాలను రద్దు చేసుకున్నాయి. తదుపరి ప్రకటన వచ్చేవరకు ఉత్తర భారతదేశంలోని విమానాశ్రయాలు మూసివేయబడతాయని ప్రకటించాయి. పాకిస్తాన్- పిఒకెలోని ఉగ్రవాద శిబిరాలపై భారత సైన్యం దాడుల తర్వాత ఎయిర్ ఇండియా, ఇండిగో ఎయిర్‌లైన్స్, స్పైస్ జెట్ ప్రయాణీకులకు ముఖ్య ప్రకటన చేశాయి.. సోషల్ మీడియాలో పోస్ట్ ద్వారా ఎయిర్‌లైన్స్ ప్రయాణీకులు విమానాశ్రయానికి చేరుకోవటానికి ముందుగానే ఈ ప్రకటన




## బిఒబికి రూ.5,048 కోట్ల లాభాలు

గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో బ్యాంక్ ఆఫ్ బరోడా (బిఒబి) నికర లాభాలు 3 శాతం వృద్ధితో రూ.5,048 కోట్లకు చేరాయి.

ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.4,886 కోట్ల లాభాలు నమోదు చేసింది. ప్రభుత్వ రంగంలోని బిఒబి 2024-25కు గాను ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.8.35 డివిడెండ్‌ను ప్రకటించింది. ఇందుకు రికార్డ్ తేదిని 2025 జూన్ 6గా తీసుకుంది. గడిచిన క్యూ4లో బ్యాంక్ వడ్డీ ఆదాయం 3.6 శాతం పెరిగి రూ.29,583.40 కోట్లుగా చోటు చేసుకుంది. మార్కెట్ కాపిటలైజేషన్ ప్రకారం.. రెండో అతిపెద్ద పిఎస్‌యు బ్యాంక్ అయినా బిఒబి క్రితం మార్చి త్రైమాసికంలో వడ్డీ వ్యయం 10 శాతం పెరిగి రూ.19,622.39 కోట్లకు చేరింది. బ్యాంక్ స్థాల నిరర్ధక ఆస్తులు 2.26 శాతానికి దిగివచ్చాయి. గతేడాది ఇదే త్రైమాసికం నాటికి 2.92 శాతం జిఎన్‌పిఎ చోటు చేసుకుంది. ఇదే సమయంలో నికర నిరర్ధక ఆస్తులు 0.68 శాతంగా ఉండగా.. గడిచిన మార్చి ముగింపు నాటికి 10 బేసిస్ పాయింట్లు తగ్గి 0.58 శాతంగా నమోదయ్యింది. మొత్తం డిపాజిట్లు 10.3 శాతం పెరిగి రూ.14,72,035 కోట్లకు చేరాయి. గృహ రుణాలు 17.3 శాతం పెరిగి రూ.1,31,123 కోట్లకు చేరగా.. వాహన రుణాలు 20.3 శాతం పెరిగి రూ.46,549 కోట్లుగా నమోదయ్యాయి.

## రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ లవర్స్‌కు బ్యాడ్ న్యూస్..



రాయల్ ఎన్‌ఫీల్డ్ స్క్రామ్ 440 ఒక రిఫైన్డ్ 440cc LS ఇంజన్‌తో వస్తుంది. ఇది శక్తివంతమైన లో-ఎండ్ టార్క్‌ను అందించగలదు. స్క్రామ్ 411తో పోలిస్తే, ఇందులో 6-స్పీడ్ గేర్‌బాక్స్ ఉంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ స్క్రామ్ 440 బైక్‌కు సంబంధించి కస్టమర్లకు ఆందోళన కలిగించే వార్త వచ్చింది. కంపెనీ ఈ మోడల్ బుకింగ్, విక్రయాలను తాత్కాలికంగా నిలిపివేసింది. నిజానికి చాలా మంది యూజర్లు బైక్ కొంత సమయం నడిచిన తర్వాత మళ్లీ స్టార్ట్ కాకుండా ఉందని ఫిర్యాదు చేశారు. స్క్రామ్ 440ని ఈ ఏడాది జనవరిలో లాంచ్ చేశారు. ఇది స్క్రామ్ 411 అప్‌డేటెడ్ వెర్షన్. ఇది హార్లే డేవిడ్‌సన్ X440, ట్రయంఫ్ స్క్రాంబ్లర్ 400X వంటి బైక్‌లతో నేరుగా పోటీపడుతుంది. కంపెనీ ఈ సాంకేతిక సమస్యను సరిచేయడానికి త్వరలో రీకాల్ ప్రకటించవచ్చని భావిస్తున్నారు. ఈ సమస్య స్క్రామ్ 440 అన్ని యూనిట్లలో కాకుండా సుమారు 2% యూనిట్లలో మాత్రమే ఉందని కంపెనీ స్పష్టం చేసింది. అయినప్పటికీ కస్టమర్ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని కంపెనీ తాత్కాలికంగా దీని విక్రయాలను నిలిపివేసింది. సమాచారం ప్రకారం.., ఈ ఇంజన్ వైఫల్యం మాగ్నెటోలో ఉన్న వుడ్‌రఫ్‌కీ కి సంబంధించినది. ఇది చిన్నది కానీ ముఖ్యమైన కాంపోనెంట్. ఇది ఇంజన్ రొటేషన్ మెకానిజంలో సహాయపడుతుంది.

ఈ కీ సరిగ్గా పనిచేయకపోతే ఇంజన్ క్రాంక్ చేసిన తర్వాత కూడా స్టార్ట్ కాదు. ఈ సమస్య ముఖ్యంగా బైక్‌ను కొంత సమయం ఆపి మళ్లీ స్టార్ట్ చేయడానికి ప్రయత్నించినప్పుడు ఎక్కువగా కనిపించింది. రాయల్ ఎన్‌ఫీల్డ్ ఈ సమస్యను తీవ్రంగా పరిగణిస్తూ సంభావ్య రీకాల్ ప్రక్రియపై కూడా ఆలోచిస్తోంది. అలాగే, ప్రభావిత యూనిట్ల కస్టమర్లను వ్యక్తిగతంగా సంప్రదిస్తూ వారిని సర్వీస్ సెంటర్‌కు పిలిచి ఉచిత రిపేర్ ఆఫర్ అందిస్తోంది. బైక్ సైడ్ కవర్, మాగ్నెటో కవర్‌ను తెరిచి వుడ్‌రఫ్ కీని మార్చే ప్రక్రియకు సుమారు 1-2 గంటల సమయం పట్టవచ్చు. కంపెనీ అవసరమైన స్పేర్ పార్ట్‌లను ఇప్పటికే డీలర్‌షిప్‌లకు పంపింది. తద్వారా రిపేర్ పనిలో ఆలస్యం జరగదు.

## జీఎస్టీ లేకుండా దుబాయ్ రేట్లకు చీప్‌గా బంగారం ఎలా కొనాలి?

హైదరాబాద్‌లో 22 క్యారెట్ బంగారం తులం ధర ఇటీవల కొండెక్కిన సంగతి తెలిసిందే. రూ. లక్షకు చేరువై తిరిగి పెరుగుతూ తగ్గుతూ ఊగిసలాడుతోంది. ఆభరణాల కొనుగోలు సమయంలో మేకింగ్ ఛార్జీలు, జీఎస్టీ, తరుగు ఛార్జీలు కలిసి మొత్తం ఖర్చును మరింత పెంచుతాయి. భారతదేశంలో బంగారం కేవలం పెట్టుబడి కాదు, సంస్కృతి, సంప్రదాయాలతో లోతుగా ముడిపడిన భాగం. ముఖ్యంగా మహిళలు పండుగలు, వివాహాలు, శుభ సందర్భాలలో బంగారు ఆభరణాలను కొనుగోలు చేసి ధరించడానికి ఆసక్తి చూపిస్తారు. ఈ సాంప్రదాయం బంగారం డిమాండ్‌ను ఎప్పటికీ ఉన్నత స్థాయిలో ఉంచుతుంది. అయితే, భారత్‌లో బంగారం ధరలు గరిష్ఠ స్థాయిలో ఉన్నాయి. దుబాయ్‌లో బంగారం కొనుగోలు చేయడం భారతీయులకు ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది, ఎందుకంటే అక్కడ బంగారం స్వచ్ఛత ఉన్నతంగా ఉండడమే కాకుండా ధరలు రీజనబుల్ గా తక్కువగా ఉంటాయి. అదనంగా, దుబాయ్‌లో బంగారం కొనుగోలుపై పన్నులు లేకపోవడం, దిగుమతి సుంకాలు అవసరం లేకపోవడం, పోటీతత్వం వల్ల అందించే ఆఫర్లు దీనిని మరింత



లాభదాయకంగా చేస్తాయి. ఈ కారణాల వల్ల చాలా మంది దుబాయ్ నుంచి బంగారం తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తారు, కొందరు చట్టవిరుద్ధ మార్గాలను కూడా ఎంచుకుంటారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ (సీబీఐసీ) నిబంధనల ప్రకారం, దుబాయ్‌లో 6 నెలలకు పైగా నివసించిన వ్యక్తులు కస్టమ్స్ డ్యూటీ చెల్లించి 1 కిలో వరకు బంగారాన్ని తమ బ్యాగేజీలో తీసుకురావచ్చు. ఈ పరిమితిని దాటితే, బంగారం సుంకం చెల్లించినదిగా (డ్యూటబుల్ గోల్డ్) నిరూపించి, రెడ్ ఛానెల్ ద్వారా కస్టమ్స్ విధానాలను పాటించాలి. ప్రస్తుతం భారత్‌లో బంగారం దిగుమతి సుంకం 6% గా ఉంది, దీనిని కొందరు తప్పించుకునేందుకు స్మగ్లింగ్‌కు ప్రయత్నిస్తారు, ఇటీవల కన్నడ నటి రన్యా రావు 14 కిలోల బంగారంతో బెంగళూరు విమానాశ్రయంలో పట్టుబడిన సంఘటన దీనికి ఉదాహరణ. కస్టమ్స్ సుంకం చెల్లించకుండా కూడా కొంత పరిమాణంలో బంగారం తీసుకురావచ్చు, అయితే దీనికి నిర్దిష్ట పరిమితులు ఉన్నాయి. పురుషులు రూ. 50,000 విలువ కలిగిన 20 గ్రాముల వరకు బంగారాన్ని (బార్లు లేదా నాణేల రూపంలో) తీసుకురావచ్చు. మహిళలు రూ. 1 లక్ష విలువ కలిగిన 40 గ్రాముల వరకు బంగారాన్ని (ఆభరణాలు, బార్లు లేదా నాణేల రూపంలో) వ్యక్తిగత వినియోగం కోసం తీసుకురావచ్చు. 15 ఏళ్ల లోపు పిల్లలు కూడా 40 గ్రాముల వరకు బంగారాన్ని (నగలు లేదా బహుమతుల రూపంలో) సుంకం లేకుండా తీసుకురావచ్చు. అయితే, కస్టమ్స్ అధికారులు బంగారం కొనుగోలు వివరాలు, రసీదులు, పిల్లల విషయంలో తల్లిదండ్రుల గుర్తింపు వంటి డాక్యుమెంట్లను పరిశీలిస్తారు. దుబాయ్ నుంచి బంగారం తెచ్చేటప్పుడు చట్టబద్ధమైన మార్గాలను అనుసరించడం ముఖ్యం. హాల్‌మార్క్ ఉన్న బంగారాన్ని కొనుగోలు చేయడం, కొనుగోలు రసీదులను సురక్షితంగా ఉంచడం అవసరం. స్మగ్లింగ్ వంటి అక్రమ మార్గాలు చట్టపరమైన ఇబ్బందులు, జరిమానాలు లేదా జైలు శిక్షకు దారితీయవచ్చు. బంగారం కొనుగోలు సమయంలో దుబాయ్‌లో అందుబాటులో ఉన్న ఆఫర్లు, సీజనల్ డిస్కౌంట్లను వినియోగించుకోవడం ద్వారా ఖర్చును మరింత తగ్గించుకోవచ్చు. ఈ నిబంధనలను గమనిస్తూ, సరైన ప్రణాళికతో దుబాయ్ నుంచి బంగారం తెచ్చుకోవడం ఆర్థికంగా, సాంస్కృతికంగా లాభదాయకంగా ఉంటుంది.

## ఎలక్ట్రిక్ కారు కొనాలనుకునేవారికి బెస్ట్ ఆప్షన్లు..

మన దేశంలో ఎలక్ట్రిక్ కార్లకు డిమాండ్ పెరుగుతోంది. నెమ్మదిగా పర్యావరణ హిత వాహనాలు తమ ముద్ర వేస్తున్నాయి. అనేక రకాల మోడళ్లు మన దేశంలో అందుబాటులో ఉంటున్నాయి. ముఖ్యంగా సంప్రదాయ పెట్రోల్ డీజిల్ వాహనాల ధరలు పెరుగుతుండటం, వాటి మెయింటెనెన్స్ అధికమవడంతో పాటు పెట్రోల్ రేట్లు కూడా భారీ పెరగడంతో అందరూ ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గుచూపుతున్నారు. చాలా మంది ఈ కార్లపై అనేక రకాల సందేహాలు వ్యక్తపరుస్తున్నప్పటికీ వాటి సేల్స్ మాత్రం పెరుగుతూనే ఉన్నాయి. అందుకు ప్రధాన కారణం అవి మెయింటెనెన్స్ ఫ్రీ కావడంతో పాటు పూర్తి పర్యావరణ హితం కావడమే. అయితే వీటి ధరలు కాస్త ఎక్కువగానే ఉంటున్నాయి. అయితే రూ. 10లక్షల లోపు కూడా మంచి బ్రాండ్ ఎలక్ట్రిక్ కార్లు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో టాటా మోటార్స్, జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ వంటివి ఉ



న్నాయి. భారతదేశంలో అత్యంత చవకైన ఎలక్ట్రిక్ కారు ఎంజీ కామెట్ ఈవీ. ఇది రూ. 7 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరకు అందుబాటులో ఉంది. దీనిలో బ్యాటరీ-యాజ్-ఎ-సర్వీస్ (బీఏఏఎస్) ఎంపికతో వస్తుంది.

ఇది మరింత సరసమైనదిగా చేస్తుంది. ఎంజీ కామెట్ ఈవీ ఒక కాంపాక్ట్ డిజైన్‌ను కలిగి ఉంటుంది. ఇది నగర ట్రాఫిక్ లో ప్రయాణించడానికి అనువుగా ఉంటుంది. అంతేకాక రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎక్కువ ఇబ్బంది లేకుండా పార్క్ చేయడానికి వీలు కల్పిస్తుంది. ఈ ఈవీ హైవే డ్రైవింగ్‌కు తగినది కానప్పటికీ, నగరంలో, చుట్టుపక్కల రోజువారీ ప్రయాణానికి బెస్ట్ ఎంపికగా ఉంటుంది. క్యాబిన్ లోపల ఉన్న అనేక రకాల అప్ గ్రేడెడ్ ఫీచర్లు ఉంటాయి. ఇవి ఈ కారును మరింత ఆకర్షణీయంగా మారుస్తాయి. ఈ కారు భారతదేశంలో రెండవ అత్యంత సరసమైన ఎలక్ట్రిక్ కారు.

అలాగే ఇది దేశంలోనే అత్యంత సరసమైన టాటా ఎలక్ట్రిక్ కారు కూడా. ఇది రూ. 7.99 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరకు అందుబాటులో ఉంది. టాటా టియాగో ఈవీ ఒక కాంపాక్ట్ డిజైన్‌తో వస్తుంది. ఇది నగరంలో, చుట్టుపక్కల రోజువారీ ప్రయాణానికి ఉద్దేశించిన సరసమైన, డబ్బుకు విలువైన ఈవీ కోసం చూస్తున్న వినియోగదారులకు ఆచరణాత్మక ఎలక్ట్రిక్ కారుగా ఉండటానికి వీలు కల్పిస్తుంది. టియాగో ఈవీ ఒకే చార్జ్‌పై 315 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలగుతుంది. టాటా పంచ్ ధర వాస్తవానికి రూ. 10 లక్షల స్లాబ్ కింద లేద. కానీ ఈ ఎలక్ట్రిక్ కాంపాక్ట్ ఎస్‌యూవీ బేస్ వేరియంట్ ధర రూ. 9.99 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది. ఇది సాంకేతికంగా టియాగో ఈవీ, కామెట్ ఈవీలతో సమానంగా ఉంటుంది. పంచ్ ఈవీ గత రెండు నెలలుగా దేశంలో అత్యధికంగా అమ్ముడైన ఎలక్ట్రిక్ కారు కూడా ఇదే కావడం విశేషం. ఇది రెండు బ్యాటరీ ప్యాక్ ఎంపికలలో లభిస్తుంది. అవి 25 కేడబ్ల్యూహెచ్, 35కేడబ్ల్యూహెచ్. కాగా 25కేడబ్ల్యూహెచ్ వేరియంట్ 265 కిలోమీటర్ల పరిధిని అందిస్తుంది మరియు 35 కేడబ్ల్యూహెచ్ వేరియంట్ ఒకే చార్జ్‌పై 365 కిలోమీటర్ల రేంజ్ ని అందిస్తుంది.

# జాతీయం – అంతర్జాతీయం




## అన్నదాతలకు కేంద్రం శుభవార్త

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది ఖరీఫ్ పంటకాలానికి వరి ధాన్యం కనీస మద్దతు ధరను 3 శాతం పెంచింది. వరిసహా 14రకాల పంటలకు ధరలను పెంచారు. పప్పు ధాన్యాల,చమురుగింజలమద్దతు ధరలను 9 శాతం మేర పెంచారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవా రం జరిగిన కేంద్ర కేబినెట్ ఆర్థిక వ్యవహారాల కమిటీ సమావేశంలో ఈ పెంపుదలకు అనుమతిని ఇచ్చారు. ప్రత్యేకించి దేశంలో వచ్చే పండుగ సీ జన్‌కు పప్పులు , వంటనూనె అవసరాలను పరిగణనలోకి తీసుకుని వీటికి కనీస మద్దతు ధరలపై కీలక నిర్ణయం తీసుకున్నారని సమావేశం తరువా త కేంద్ర సమాచార ప్రసారాల మంత్రి అశ్విని వైష్ణవ్ విలేకరులకు తెలిపారు.

మద్దతు ధరల పెంపుదలతో ఇక ఈ 202526 ఖరీఫ్ సీజన్‌లో వ రి మద్దతు ధర మూడు శాతం అంటే క్వింటాలుకు రూ 69 చొప్పున పెరిగి ఇకపై ఇది క్వింటలుకు రూ 2369 అవుతుంది. కాగా చమురు , పప్పు ధాన్యాలకు తొమ్మిది శాతం ఎదుగుదలతో అన్ని రకాల పప్పు ధాన్యాలకు మద్దతు ధరలో గణనీయ పెరుగుదల ఉ ంటుందని మంత్రి వివరించారు. అన్ని పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని వ్యవసాయ మంత్రిత్వ శాఖ చేసిన సిఫార్సుల మేరకు ఖరీఫ్ పంట మద్దతు ధరల పెంపుదలను ఖరారు చేశారు. ఈసారి నైరుతి రుతుపవనాలు సాధారణం కన్నా ముందు రావడంతో , ఖరీఫ్ పంటలు వేయడానికి దేశంలో ఇప్పటికే సానుకూల వాతావరణం ఏర్పడింది. రైతలు అనేక ప్రాంతాలలో పంటలు వేయడానికి సిద్ధపడుతున్నారు. ఈ దశలోనే కేంద్రం మద్దతు ధరల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఖరీఫ్ పంటకు సంబంధించి రెండు కీలక నిర్ణయాలు తీసుకున్నామని , ఇది మోడీ ప్రభుత్వం రైతాంగ సంక్షేమ కోణంలో తీసుకున్న నిర్ణయం అని మంత్రి తెలిపారు.

## కేరళ, మహారాష్ట్రలో భారీ వర్షాలు



న్యూఢిల్లీ: నైరుతి రుతుపవనాల ప్రభావంతో కేరళ, మహారాష్ట్రలను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. కేరళలోని కోజికోడ్, వయనాడ్ జిల్లాలకు బుధవారం భారత వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నెల 31 వరకూ అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. అలప్పుజ, తిరువనంతపురం, కొల్లాం జిల్లాలకు అరెంజ్ అలర్టు జారీ చేసింది. భారీ వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడకుండా కేరళ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలిస్తున్నారు. ప్రత్యేక పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు.మహారాష్ట్ర రాజధాని ముంబయిలో భారీ వర్షాలకు అనేక ప్రాంతాలు జలమయమ య్యాయి. కీలకమైన జంక్షన్లలో నిలిచిపోయిన నీటిని తొలగించడానికి పంపులను ఏర్పాటు చేయడం, ఆపరేట్ చేయడంలో విఫలమైనందుకు నాలుగు మినీ పంపింగ్ స్టేషన్ల నిర్వాహకులు ఒక్కొక్కరికీ రూ 10 లక్షల చొప్పున ముంబయి అధికారులు జరిమానా విధించారు. కింగ్స్ సర్కిల్, మంత్రాలయ, దాదర్ టీటీ ఈస్ట్, పరేల్ టీటీ, కలచౌకి, వాడాలా, హిందమ్మాతా, కెంప్స్ కార్నర్, చర్చిగేట్, చించ్పోకలి, దాదర్ వంటి ప్రాంతాల్లో నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. కర్ణాటకలోనూ అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసాయి. బాధిత ప్రాంతాల్లో అవసరమైన చర్యలు చేపట్టాలని ఆ రాష్ట్ర సిఎం సిద్ధరామయ్య అధికారులను ఆదేశించారు. రాజస్థాన్‌లోనూ కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసింది. నైరుతి రుతుపవనాలు బుధవారం నాటికి ఒడిషాలోని కొన్ని ప్రాంతాలకు చేరుకున్నాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. సాధారణ సమయం కంటే దాదాపు 13 రోజులు ముందుగానే రాష్ట్రంలో వర్షాలు ప్రవేశించినట్లు తెలిపింది.

## ఇరాన్‌లో గల్లంతైన ముగ్గురు భారతీయులు

ఇరాన్ లో ముగ్గురు భారతీయులు ఆచూకీ తెలియడం లేదు. భారతీయ రాయబార కార్యాలయం వారి కుటుంబాలను సంప్రదిస్తోంది. ముగ్గురు కిడ్నాప్ అయినట్లు అనుమానిస్తున్నారు. వారు పంజాబ్ లోని సంగ్రూర్ కు చెందిన హుషన్ ప్రీత్ సింగ్, హెూషియార్ పూర్ కు చెందిన అమృత్ పాల్ సింగ్, ఎస్ బిఎస్ నగర్ కు చెందిన జస్పాల్ సింగ్ . మే 1న ఇరాన్ రాజధాని తెహరాన్ లో విమానం దిగిన తర్వాత నుంచి వారి ఆచూకీ తెలియడం లేదు. భారతీయ రాయబార కార్యాలయం వెంటనే తెహరాన్ లోని అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తెలిపింది. వారిని గుర్తించి వారి భద్రతకు హామీ ఇవ్వాలని కోరినట్లు భారత రాయబార కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.పంజాబ్ లోని ఓ ట్రావెల్ ఏజెంట్ ఈ ముగ్గురిని దుబాయ్ –ఇరాన్ మార్గం ద్వారా ఆస్ట్రేలియాకు పంపుతామని హామీ ఇచ్చి వారిని మొదట ఇరాన్ కు పంపారు. ఇరాన్ లో వారికి బస ఏర్పాటుకు హామీ ఇచ్చారు. కానీ, ఇరాన్ లో మే1న అడుగుపెట్టిన వెంటనే కిడ్నాప్ కు గురయినట్లు అనుమానిస్తున్నారు. కిడ్నాపర్లు ఒక కోటి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు వారి కుటుంబసభ్యులు తెలిపారు. ఆ ముగ్గురిని బంధించిన ఓ వీడియాను కిడ్నాపర్లు పంపారని కుటుంబసభ్యులు తెలిపారు. ఆ వీడియోలో వారు ముగ్గురిని పసుపు రంగు తాళ్లతో కట్టేసి ఉన్నాయి. చేతులనుంచి రక్తం కారుతున్నట్లు ఉంది. కోటి రూపాయలు చెల్లించకపోతే వారిని చంపివేస్తామని కూడా కిడ్నాపర్లు చెప్పినట్లు కుటుంబ సభ్యులు

## గాజాలో ఆహార పంపిణీ కేంద్రం వద్ద ఇజ్రాయిల్ కాల్పులు

ఆహార పంపిణీ కేంద్రం వద్ద తోపులాట చోటుచేసుకుందనే పేరుతో ఇజ్రాయిల్ కాల్పులు జరిపి, ముగ్గురిని బలిగొంది. ఈ కాల్పుల్లో మరో 48 మంది తీవ్రంగా గాయపడ్డారు. నెలల తరబడి ఆహారం అందక ఇబ్బందులు పడుతున్న గాజా ప్రజలు, సాయం పంపిణీకి అనుమతించడంతో మంగళవారం ఆహార పంపిణీ కేంద్రాలకు అధిక సంఖ్యలో వచ్చారు. గాజాలోని రఫా నగరంలో అంతకుముందు రోజే కొత్తగా ఏర్పాటు చేసిన అమెరికా మద్దతు గల గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్ (జిహెచ్‌ఎఫ్) పంపిణీ కేంద్రానికి గుంపులు, గుంపులుగా ప్రజలు మంగళవారం చేరుకున్నారు. వారిని చెదరగొట్టే పేరుతో ఇజ్రాయిల్ దుర్మార్గంగా కాల్పులకు తెగబడింది. దీంతో, ముగ్గురు పాలస్తీనియన్లు మరణించగా, 48మంది గాయపడ్డారని గాజా ఆరోగ్య శాఖ వర్గాలు బుధవారం తెలిపాయి. మరో ఏడుగురు గల్లంతయ్యారని పేర్కొన్నాయి. గాజాలో ప్రధాన ఆహార పంపిణీ సరఫరాదారుగా వున్న ఐక్యరాజ్య సమితిని మించి సాయాన్ని అందించాలనే లక్ష్యంతో ఆహార పంపిణీ చేపట్టినట్లు అమెరికా మద్దతు గల గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్ (జిహెచ్‌ఎఫ్) చెబుతోంది. ఈ సంస్థ కార్యకలాపాలు ఆది నుండి వివాదాస్పదమవుతునే వున్నాయి. సైనికుల తుపాకీ కాల్పుల వల్లే ఎక్కువమంది గాయపడ్డారని ఐరాస మానవ హక్కుల కార్యాలయ అధిపతి అజిత్ సన్‌ఘే జెనీవాలో విలేకర్లకు తెలిపారు. గాజాలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఆహార పంపిణీ వ్యవస్థను ఐక్యరాజ్య సమితి, ఇతర మానవతా సంస్థలు తిరస్కరించాయి. ఈ పద్ధతి వల్ల లక్షలాదిమంది ప్రజల ఆహార అవసరాలు తీరవని పేర్కొంటున్నాయి. మానవతావాద సూత్రాలను ఉ ల్లంఘిస్తోన్నందున ఈ జిహెచ్‌ఎఫ్ వ్యవస్థలో పాల్గొనడానికి ఐక్యరాజ్య సమితి, ఇతర మానవతా గ్రూపులు నిరాకరించాయి.



## ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు బాసట

ఉగ్రవాదంపై భారత్ సాగించే పోరులో తాము బాసటగా వుంటామని ఫ్రాన్స్, పనామా ప్రభుత్వాలు హామీ ఇచ్చాయి. ఈ విషయంలో ప్రజాస్వామ్య దేశాలు ఒక్క తాటిపై వుండాల్సిన అవసరం వుందని ఫ్రాన్స్ స్పష్టం చేసింది. బిజెపి నేత రవి శంకర్ ప్రసాద్ నేతృత్వంలోని అఖిల పక్ష బృందం ఫ్రాన్స్‌లో, కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ నేతృత్వంలోని అఖిల పక్ష బృందం పనామాలో పర్యటించాయి. ఈ బృందాలు తీవ్రవాదంపై పోరుకు సం బంధించి భారత ప్రభుత్వ సందేశాన్ని వారికి తెలియజేశాయి. శశిథరూర్ నేతృత్వంలోని అఖిల పక్ష బృందం పనామా నేషనల్ అసెంబ్లీ అధ్యక్షురాలు డానా కేస్టనెడాతో భేటీ అయింది. భారత్‌కు అవసరమైన తోడ్పాటు, మద్దతు తమ వైపు నుండి ఎల్లప్పుడూ వుంటుందని వారు హామీ ఇచ్చినట్లు శశిథరూర్ బుధవారం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. కృత నిశ్చయంతో పోరు సాగించాల్సిందిగా వారు భారత్‌ను కోరారని తెలిపారు. అంతకుముందు శశి థరూర్ సందర్శకుల పుస్తకంలో సంతకంచేశారు. పనామాలో గల దాదాపు 300మంది భారతీయులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఇండియా పోరుపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఫ్రాన్స్ విదేశీ, రక్షణ వ్యవహారాల కమిటీలు, భారత్, ఫ్రాన్స్ మిత్రబృంద ప్రతినిధులు అఖిలపక్ష బృందంతో వేర్వేరుగా భేటీ అయ్యారు. ఫ్రాన్స్ సెనెట్‌లోని సహచరులందరూ ముక్త కంఠంతో భారత్‌కు చేయూతనందిస్తామని హామీ ఇచ్చారని రవిశంకర్ ప్రసాద్ మీడియాకు తెలిపారు. వారందించిన తోడ్పాటుకు, వారి సహృదయతకు కృతజ్ఞతలని ప్రసాద్ చెప్పారు. ఫ్రాన్స్‌లో కూడా ఉగ్రవాదంపై పోరాడుతున్నామని భారత్, ఫ్రాన్స్ మిత్రబృంద అధ్యక్షుడు థెర్రే టెసాన్ చెప్పారు. తీవ్రవాదమనేది కేన్సర్ వంటిదని దాన్ని సమూలంగా నిర్మూలించాల్సిందేనని సెనెట్ నేతలు పేర్కొన్నారు.

## సోషల్ మీడియా ఖాతాలు పరిశీలిస్తాం



విద్యార్థులతో సహా తమ దేశానికి రావాలనుకుంటున్న వారి సామాజిక మాధ్యమ ఖాతాలను సమగ్రంగా, కూలంకషంగా పరిశీలిస్తామని, ఇందుకోసం అందుబాటులో వున్న ప్రతి సాధనాన్ని ఉ పయోగించుకుంటున్నామని ట్రంప్ ప్రభుత్వం చెప్పింది. ఈ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు కొత్తగా దరఖాస్తులు పెట్టుకున్న విద్యార్థి వీసాల షెడ్యూలింగ్‌ను తాత్కాలికంగా ఆపాల్సిందిగా విదేశాల్లోని తమ ఎంబసీలకు, కాన్సులర్ వర్గాలకు ట్రంప్ ఆదేశించినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో పొలిటికోలో వార్తా కథనం వెలువడింది. మంగళవారం విదేశాంగ ప్రతినిధి టామీ బ్రూస్‌ను విలేకర్లు దీనిపై ప్రశ్నించగా, దీనిపై నెలల తరబడి చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. 'అమెరికాకు రావాలనుకుంటున్నవారు ఎందుకు వస్తున్నారు, వారెవరు, ఏంచేస్తారు, ఇక్కడ వున్నపుడు ఏం చేస్తారు వంటి అంశాలను పరిశీలించుకోవాల్సి వుంది. ప్రతి సార్వభౌమ దేశానికి ఈ హక్కు వుంటుంది. అమెరికా కూడా అదే చేయాలనుకుంటోంది. వారు విద్యార్థులైనా, మరెవరైనా సరే ఈ ప్రక్రియ తప్పదని' స్పష్టం చేశారు. ఈ నెల 27న విదేశాంగ మంత్రి మార్క్ రూబియో సంతకాలు చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను ఈ సందర్భంగా పొలిటికో రిపోర్ట్ ఉ టంకించింది. దీనివల్ల ప్రాసెసింగ్ జాప్యాలు వుంటాయా అని ప్రశ్నించగా, వ్యక్తిగతంగా జరిగే ఆలస్యం గురించి తాను స్పందించబోనని చెప్పారు. ఈ దేశానికి రావాలనుకుంటున్న వారికి ఎలాంటి క్రిమినల్ ఉద్దేశాలు కూడా వుండకూడదన్నారు.

ఇటీవల అమెరికా విశ్వవిద్యాలయాల్లో పాలస్తీనియన్లకు మద్దతుగా వేలాదిమంది విద్యార్థులు ఆందోళనలు చేసిన నేపథ్యంలో ట్రంప్ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది.

## అగ్నిగుండంలా భూగోళం! వాతావరణ సంస్థల హెచ్చరిక

వాషింగ్టన్ : రాబోయే ఐదేళ్లలో భూగోళం మరింత ప్రాణాంతకంగా, మండుతున్న అగ్నిగోళంగా మారే ప్రమాదముందని ప్రపంచంలోనే అగ్రస్థాయిలోని రెండు వాతావరణ సంస్థలు హెచ్చరించాయి. వచ్చే ఐదేళ్లలో ఏదో ఒక ఏడాది సగటు ఉష్ణోగ్రతలు 1.5 డిగ్రీలు దాటేందుకు 86శాతం అవకాశం వుందని పరిశోధకులు, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఐదేళ్లలో అంటే 2025–2029 మధ్య కాలంలో మొత్తంగా సగటు ఉష్ణోగ్రతలు కూడా పెరిగే ప్రమాదముందని పేర్కొన్నారు. ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యుఎంఒ), బ్రిటన్ వాతావరణ సంస్థలు బుధవారం ఈ మేరకు ఐదేళ్ల అంచనాలతో కూడిన నివేదికను విడుదల చేశాయి. అంతర్జాతీయంగా సగటు ఉ ష్ణోగ్రతలు పెరగడమంటే వాటి పర్యవసానాలు, ఫలితాలు రోజువారీ జీవితంలో తీవ్ర విపత్కర పరిస్థితులకు దారి తీసే అవకాశాలు వున్నాయని కార్నెల్ యూనివర్శిటీ వాతావరణ శాస్త్రవేత్త నటాలి మాహెూవాల్డ్ చెప్పారు. ఆఫ్రికా, అర్కిటిక్ వంటి ప్రాంతాల్లో మరో మూడు నాలుగు డిగ్రీల మేరకు వేడి పెరుగుతుందని, రాత్రుళ్లలో ఉ ష్ణోగ్రత 30డిగ్రీలుగా వుండడమనేది సాధారణంగా మారుతుందని, వడగాలులు, వడదెబ్బలనేవి అత్యంత సాధారణమవుతాయని హెచ్చరించింది. మానవులు చేసే పనుల వల్లనే ఒక డిగ్రీలో పదవ వంతు వేడి పెరగడమనేది జరుగుతుంది. వాతావరణంలో వచ్చే మార్పులతో వడగాలులే కాదు, కరువు కాటకాలు, వరదలు, అగ్నిప్రమాదాలు, తుపానులు ఇలా అనేక రూపాల్లో ప్రకృతి మనల్ని హెచ్చరిస్తూనే వుంటుందని జర్మనీలోని క్లైమేట్ ఇంపాక్ట్ రీసెర్చ్ సంస్థ డైరెక్టర్ జాన్ రాక్‌స్టార్మ్ పేర్కొన్నారు. అంతర్జాతీయంగా పది కేంద్రాల్లోని శాస్త్రవేత్తలు నిర్వహిస్తున్న కంప్యూటర్ల డేటాను ఉ పయోగిస్తూ 200కి పైగా అంచనాలు రూపొందించారు. వాటి నుండి వచ్చిన సమాచారం ఇది. ఇలాంటి పరిస్థితులను మనం ఎవరూ చూడకూడదనే కోరుకుంటామని, కానీ సైన్స్ మనకు చెబుతోంది మాత్రం ఇదేనని మరో శాస్త్రవేత్త లియోన్ హెర్మాన్సన్ చెప్పారు.



## కొద్ది దూరానికే విమాన ప్రయాణమా? కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు తాళం

ఇంఫాల్ : మణిపూర్‌లో నిరసనలు బుధవారం నాలుగో రోజుకు చేరాయి. మణిపూర్ సమగ్రతపై ఏర్పడిన సమన్వయ కమిటీ (కొకోమీ) సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన ఉధృతం చేశారు. రెండు కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు తాళం వేశారు. మరోవైపు రాష్ట్రంలో జాతుల మధ్య నెలకొన్న సంక్షోభంపై దేశ రాజధాని ఢిల్లీలో సమన్వయ కమిటీ ప్రతినిధులు కేంద్ర హెూం మంత్రిత్వ శాఖతో చర్చలు కొనసాగిస్తున్నారు.

గవర్నర్ అజరు కుమార్ భల్లా క్షమాపణలు చెప్పాలన్న డిమాండ్‌తో చేపట్టిన రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా కొకోమీ విద్యార్థి విభాగానికి చెందిన వారు దక్షిణ ఇంఫాల్‌లో ఉన్న ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయానికి, జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా కార్యాలయానికి తాళం వేశారు. ఈ నెల 20న జరిగిన ఘటన ఆందోళనలకు దారితీసింది. ఓ ఉత్సవం నుండి పాత్రికేయులను తీసుకొస్తున్న ప్రభుత్వ రంగానికి చెందిన బస్సుపై 'మణిపూర్ రాష్ట్ర రవాణా' అని రాసి ఉంది. ఆ పదాలను తొలగించాలంటూ భద్రతా సిబ్బంది ఆదేశించడంతో వివాదం మొదలైంది. విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఆందోళన నిర్వహించారు. 'మణిపూర్‌కు క్షమాపణలు చెప్పండి.. లేదా వెళ్లిపోండి', 'మణిపూర్ గుర్తింపును అవమానిస్తున్న రాష్ట్రపతి పాలనను నిలిపివేయాలి' అని రాసి ఉన్న ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. ఇంఫాల్ విమానాశ్రయం నుండి కాంగ్లా ఫోర్ట్‌కు గవర్నరును సైనిక విమానంలో తరలించడం ప్రజాగ్రహాన్ని మరింత పెంచింది. కాంగ్లా ఫోర్ట్ రాజ్‌భవన్‌కు కేవలం 300 మీటర్ల దూరంలోనే ఉంది. రోడ్లను దిగ్బంధించిన నిరసనకారుల నుండి తప్పించుకునేందుకే గవర్నరును విమానంలో తరలించారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన వైఫల్యానికి ఈ ఘటన అద్దం పడుతోందని కాంగ్రెస్ విమర్శించింది. విమానాశ్రయం నుండి రాజ్‌భవన్‌కు ఆరు కిలోమీటర్ల దూరం మాత్రమే ఉన్నదని, ఈ కొద్ది దూరానికే గవర్నరును విమానంలో తరలించడాన్ని చూస్తుంటే ప్రభుత్వ యంత్రాంగం విఫలమైనట్లు అర్థమవుతోందని పేర్కొంది.

## మస్క్‌కు మళ్లీ నిరాశే గాల్లోనే పేలిన మెగా రాకెట్



ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన ఎలన్ మస్క్‌కు మళ్లీ నిరాశే ఎదురైంది. ఆయనకు చెందిన స్పేస్‌ఎక్స్ సంస్థకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఈ సంస్థ రూపొందించిన స్టార్‌షిప్ మెగా రాకెట్ మళ్లీ విఫలమైంది. తొలుత ఇది విజయవంతంగానే నింగిలోకి దూసుకెళ్లినా.. దాదాపు అరగంట తర్వాత అది గాల్లోనే పేలిపోయింది. స్టార్‌షిప్ రాకెట్ ఇలా పేలిపోవడం వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం. అమెరికా కాలమానం ప్రకారం.. మంగళవారం రాత్రి 7.36 గంటలకు టెక్సాస్‌లోని బ్రౌన్స్‌విల్ తీరంలోని వేదిక నుంచి స్పేస్‌ఎక్స్ దీనిని ప్రయోగించింది. పునర్వినియోగం కోసం అభివృద్ధి చేసిన 123 మీటర్ల పొడవైన ఈ భారీ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. కొన్ని నిమిషాల తర్వాత తొలిదశలో బూస్టర్ ఈ రాకెట్ నుంచి విడిపోయి భూమికి దిశగా ప్రయాణం మొదలుపెట్టింది. కానీ, స్పేస్‌ఎక్స్ కంట్రోలర్స్‌కు బూస్టర్‌తో సంబంధాలు తెగిపోయాయి. దీంతో ప్రణాళిక ప్రకారం.. నియంత్రిత్వ రీతిలో భూమిని తాకకుండా.. సముద్రంలో పడిపోయింది. స్టార్‌షిప్ తన ప్రయాణాన్ని కొనసాగించి.. అంతరిక్షాన్ని చేరుకుంది. కానీ, నిర్ణీత కక్ష్యలోకి చేరుకున్న తర్వాత స్టార్‌షిప్ పేలోడ్‌లోని శాటిలైట్లను ప్రవేశపెట్టేందుకు వీలుగా తలుపులు తెరుచుకోలేదు. దాదాపు అరగంట తర్వాత స్టార్‌షిప్ కూడా నియంత్రణ కోల్పోయింది. గింగిరాలు తిరుగుతూ భూ వాతావరణంలోకి ప్రవేశించింది. కాసేపటికే హిందూ మహాసముద్రంలో కుప్పకూలింది. దీనిపై స్పేస్‌ఎక్స్ స్పందించింది. దీని నుంచి పాఠాలు నేర్చుకుంటామని తెలిపింది. కాగా.. స్పేస్‌ఎక్స్ ఏడాది జనవరి, మార్చిలో చేపట్టిన ప్రయోగాల్లోనూ ఈ భారీ రాకెట్లు గాల్లోనే పేలిపోయాయి వైఫల్యాలను మూటగట్టుకున్నది.

## అది ఆవు మాంసం కాదు ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్ట్

అలీఘర్ : ఉత్తరప్రదేశ్‌లోని అలీఘర్‌లోని హార్దువాగోంజ్‌లో మూక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సంఘ్ పరివార్ గో సంరక్షకుల వాదనలు నిజం కాదని తేలింది. వాహనంలో తీసుకెళ్లిన మాంసం గేదె మాంసం అని, ఆవు లేదా దూడ మాంసం కాదని మధురలోని వెటర్నరీ ల్యాబ్‌లో జరిగిన ఫోరెన్సిక్ పరీక్షలో తేలింది. శనివారం విహెచ్పి నాయకుడు రాజ్‌కుమార్ ఆర్య, బిజెపి నాయకుడు అర్జున్ సింగ్ నేతృత్వంలోని గో సంరక్షకులు ఆవు మాంసాన్ని అక్రమంగా రవాణా చేశారనే ఆరోపణపై యువకులు అర్బాజ్, అఖిల్, కదిమ్ మరియు మున్నా ఖాన్‌లను దారుణంగా కొట్టారు. వారు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. ల్యాబ్ పరీక్షలో వాహనంలోని మాంసం ఆవు మాంసం కాదని తేలింది. దర్యాప్తు కొనసాగుతోందని రూరల్ ఎస్పీ తెలిపారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. అల్–అమర్ ఫ్రోజెన్ ఫుడ్స్ మీట్ ఫ్యాక్టరీ నుండి మాంసం తీసుకెళ్తున్న యువకులను ఆపి కర్రలు, కలప ముక్కలు మరియు మట్టితో దాడి చేశారు. మాంసాన్ని విసిరివేసి, పికప్ ట్రక్కును తగలబెట్టారు.

# చక్కని ఆరోగ్యం

## శనగలను నానపెట్టి తింటే ఇన్ని లాభాలా..?



నానబెట్టిన నల్ల శనగలు ఆరోగ్యానికి అమృతం లాంటిది. మీరు ప్రతిరోజూ ఉదయం నానబెట్టిన శనగలు తింటే బోలెడన్నీ ప్రయోజనాలు పొందుతారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే ఫైబర్, ప్రోటీన్, కాల్షియం, విటమిన్లు వంటి అనేక ఇతర పోషకాలు శరీరంలోని అనేక సమస్యలను తొలగించడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తాయి. ఫైబర్ అధికంగా ఉండే నల్ల శనగలు నానబెట్టి తినటం వల్ల జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది ప్రేగులు, కడుపులో పేరుకుపోయిన విష వ్యర్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. గ్యాస్, మలబద్ధకం,అ జీర్ణం వంటి జీర్ణ సమస్యలతో బాధపడుతుంటే ప్రతి ఉదయం నానబెట్టిన శనగలు తినడం అలవాటు చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. నల్ల శనగలలో యాంటీఆక్సిడెంట్లు ఆంథోసైనిన్‌లు, ఫైటోన్యూట్రియెంట్లు ఉంటాయి.. ఈ లక్షణాలు రక్త నాళాలను బలంగా, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి.

దీనితో పాటు, ఇందులో మెగ్నీషియం, ఫోలేట్ కూడా ఉంటాయి. ఇవి అనేక గుండె సంబంధిత వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. ప్రతిరోజు ఉదయం నానబెట్టిన శనగలు తింటే, ఎక్కువసేపు ఆకలి వేయదు. ఎందుకంటే ఇందులో ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉంటాయి. కాబట్టి, నానబెట్టిన శనగలు తినటం వల్ల చాలా సేపు నిండినట్లు అనిపిస్తుంది. దీంతో మీరు అతిగా తినడం కూడా ఉంటారు. నానబెట్టిన శనగలు తింటే కంటి ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంది. ఎందుకంటే ఇందులో బీటా కెరోటిన్ ఉంటుంది. ఈ మూలకం కంటి కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. దీని రోజువారీ వినియోగం కంటి చూపును కూడా మెరుగుపరుస్తుంది. ఒక గ్రాము శనగలలో ఐరన్ పరిమాణం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తహీనత సమస్య నుండి మిమ్మల్ని కాపాడుతుంది. ఇనుము ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచుతుంది. తద్వారా హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. రక్తహీనతను తొలగిస్తుంది.



## గుమ్మడి గింజలు ఎక్కువగా తింటున్నారా..?

గుమ్మడి గింజలతో అలెర్జీ ఉన్నవారిలో అతిగా తినటం వల్ల తీవ్రమైన గొంతు నొప్పి, తుమ్ములు వస్తాయి. గుమ్మడి గింజలు తరచుగా తినడం వల్ల కొంతమందిలో బీపీ తగ్గుతుంది. ఇప్పటికే లో బీపీ వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నవారు వీటిని తినకపోవటమే ఉత్తమం అంటున్నారు. అలాగే, చిన్న పిల్లలకు గుమ్మడి గింజలు ఇవ్వకూడదు. అవి గొంతులో ఇరుక్కుపోవచ్చు. పెద్దలు కూడా వాటిని బాగా నమిలి తినాలి.

గుమ్మడి గింజలు అనేక ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉంటాయి. అందుకే వీటిని రెగ్యులర్‌గా మనం డైట్‌లో యాడ్ చేయడం వల్ల చాలా లాభాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గుమ్మడి గింజల్లో విటమిన్ ఇ, ఫైబర్, ఐరన్, కాల్షియం, బి 2, ఫోలేట్, బీటా కెరోటిన్, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవన్నీ కూడా మన ఆరోగ్యానికి, శరీరానికి అనేక రకాలుగా ఉపయోగపడతాయి. కాబట్టి, వీటిని రెగ్యులర్‌గా తీసుకోవడం చాలా మంచిది. అయితే, ఏదైనా సరే అతిగా తినటం వల్ల అనర్థాలకు దారితీస్తుందని మనందరికీ తెలిసిందే.. గుమ్మడి గింజల విషయంలో కూడా అంతే. గుమ్మడి గింజల్ని ఎక్కువగా తినటం వల్ల తీవ్ర సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. గుమ్మడి గింజల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఎక్కువగా తినటం వల్ల తీవ్రమైన కడుపు నొప్పి, విరేచనాలు కలిగించే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, గుమ్మడి గింజలు కొంతమందిలో బరువు పెరగడానికి కారణం అవుతాయి. మరికొంత మందిలో ఇవి అలెర్జీలను కూడా కలిగిస్తాయని చెబుతున్నారు. గుమ్మడి గింజలతో అలెర్జీ ఉన్నవారిలో అతిగా తినటం వల్ల తీవ్రమైన గొంతు నొప్పి, తుమ్ములు వస్తాయి. గుమ్మడి గింజలు తరచుగా తినడం వల్ల కొంతమందిలో బీపీ తగ్గుతుంది. ఇప్పటికే లో బీపీ వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నవారు వీటిని తినకపోవటమే ఉత్తమం అంటున్నారు. అలాగే, చిన్న పిల్లలకు గుమ్మడి గింజలు ఇవ్వకూడదు. అవి గొంతులో ఇరుక్కుపోవచ్చు. పెద్దలు కూడా వాటిని బాగా నమిలి తినాలి. అయితే, వీటిని సరైన పద్ధతిలో తిన్నప్పుడు మాత్రమే వాటి పూర్తి ప్రయోజనాలు అందుతాయని నిపుణులు చెబుతున్నారు. గుమ్మడి గింజలను సలాడ్, గ్రానోలా బార్‌లు, స్మూతీలు వంటి వంటకాలలో చేర్చుకుని తీసుకొచ్చు. లేదంటే దొరగా వేయించుకుని కూడా తీసుకొవచ్చు అంటున్నారు.

## రోజుకి రెండు ఖర్జూరాలు తింటే..?



డ్రై ఫ్రూట్స్‌లో ఖర్జూరానికి ప్రత్యేక స్థానం ఉంది. ఎందుకంటే.. ఈ ఖర్జూరాల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.. ఖర్జూరాలు కమ్మటి రుచితో పాటు ఎన్నో లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఎప్పుడైనా శక్తి కోల్పోయినట్లు, నీరసంగా అనిపిస్తే ఒక్క ఖర్జూరం తిన్నా.. వెంటనే ఎనర్జీ వచ్చిన అనుభూతి కలుగుతుంది. ప్రతిరోజూ రెండు ఖర్జూరాలు తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని వైద్య నిపుణులు అంటున్నారు. ఖర్జూరంలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి.

అవి ముఖ్యంగా ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం మరియు విటమిన్ %దీ%6 లలో సమృద్ధిగా ఉంటాయి. ఇందులో కొలెస్ట్రాల్, యాంటీ ఆక్సిడెంట్స్, ఫినాలిక్ యాసిడ్ చాలా తక్కువ. కెరోటినాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్ ఎక్కువగా ఉండడం వల్ల ఇది ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి, హృదయ నాళ వాపుని తగ్గిస్తుంది. ప్రతిరోజూ రెండు ఖర్జూరాలు తినడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.

రోజూ ఖర్జూరం తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది ప్రేగు కదలికలని సులభం చేస్తుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి చాలా మంచిది. కరిగే ఫైబర్ ఇందులో ఉండడం వల్ల కడుపులో మంచి బ్యాక్టీరియాని పెంచుతుంది. ఆరోగ్యకరమైన గట్ సూక్ష్మజీవులని నిర్వహిస్తుంది. రోజుకి రెండు ఖర్జూరాలను తినటం వల్ల అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఖర్జూరం తినటం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్లు మీ కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. అంజీరా, బాదం వంటి ఇతర పండ్లతో పోలిస్తే, ఖర్జూరంలో అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్ ఉంటుంది. రోజూ ఖర్జూరం తీసుకుంటే రక్తహీనత తగ్గుతుంది. ఖర్జూరాలని రోజూ తీసుకుంటే ఐరన్ కంటెంట్ పెరిగి రక్తహీనతని దూరం చేస్తాయి. కానీ, ఇతర ఆహారాలతో పోలిస్తే, ఖర్జూరాలు తక్కువ గ్లైసెమిక్ సూచికని కలిగి ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలు చాలా నెమ్మదిగా పెరుగుతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా దీన్ని తక్కువ పరిమాణంలోనే తీసుకోవచ్చు అంటున్నారు నిపుణులు. మెదడు పనితీరును మెరుగుపరచడంలో రోజూ ఖర్జూరం తినడం ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని వైద్యులు అంటున్నారు. ప్రతిరోజూ రెండు ఖర్జూరాలు తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభించడమే కాకుండా, ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.



## పుచ్చకాయ తినడం వల్ల రక్తంలో షుగర్ లెవల్ పెరుగుతుందా?

పుచ్చపండు.. దీనిని ప్రతి ఒక్కరు ఇష్టపడతారు. ఇందులో నీటి శాతం అధికంగా ఉంటుంది. సమ్మర్ సీజన్‌లో ప్రతి ఒక్కరికి ఎంతో మంచిది. అయితే డయాబెటిస్ ఉన్నవారు ఈ పండును తినవచ్చా? ఒక వేళ తింటే రక్తంలో షుగర్ లెవల్స్ పెరుగుతాయా? మధుమేహ వ్యాధిగ్రస్తులు తీపి పదార్థాలు తినకూడదని అందరికీ తెలుసు. ఎందుకంటే అవి చక్కెర స్థాయిలను పెంచుతాయి. అటువంటి పరిస్థితిలో మధుమేహంలో అనేక పండ్లు తినొద్దని వైద్యులు చెబుతుంటారు. ఎందుకంటే వాటిలో చక్కెర స్థాయిలను పెంచే సహజ చక్కెర ఫ్రక్టోజ్ ఉంటుంది. వేసవిలో శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడంలో ప్రసిద్ధి చెందిన పుచ్చకాయను మధుమేహ వ్యాధిగ్రస్తులు తినాలా వద్దా అనే దానిపై చాలా గందరగోళం చాలా మందిలో ఉంటుంది. ఇక్కడ మీరు డయాబెటిస్‌లో పుచ్చకాయ వల్ల కలిగే ప్రయోజనాలు, హాని గురించి తెలుసుకోవచ్చు. అలాగే దానిని సరిగ్గా ఎలా తినాలో కూడా తెలుసుకోండి. సమతుల్య ఆహారంలో భాగంగా పుచ్చకాయ తీసుకుంటే చక్కెర స్థాయిలపై ఎటువంటి ప్రతికూల ప్రభావం ఉండదంటున్నారు నిపుణులు. డయాబెటిస్ ఉన్న రోగులలో గుండె జబ్బులు చాలా సాధారణం. నియంత్రిత పరిమాణంలో పుచ్చకాయ తినడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. పుచ్చకాయకు ఎరుపు రంగును ఇచ్చే లైకోపీన్ అనే భాగం శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రకారం, లైకోపీన్ హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి పనిచేస్తుంది.

## ఒక్క గ్లాసు మీ జీవితాన్ని మార్చగలదు..!



చాలా మంది ఉదయం నిద్రలేవగానే గోరువెచ్చని నీళ్లు తాగుతారు. ఈ అలవాటు చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే కాస్త వేడి నీటిని తాగడం వల్ల శరీరంలో అనేక మార్పులు జరుగుతాయని అంటున్నారు. నిజంగానే ఇలా పరగడుపునే గోరువెచ్చటి నీళ్లు తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే షాక్ అవుతారు. ఉదయం నిద్ర లేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగడం వల్ల మీ కడుపు పూర్తిగా శుభ్రపడుతుంది. ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల జీర్ణవ్యవస్థకు చాలా మేలు జరుగుతుంది. ఇది అసిడిటీ వంటి సమస్యలను తగ్గిస్తుంది.

ఖాళీ కడుపుతో వేడి నీళ్లు తాగడం వల్ల రక్తనాళాలు చురుగ్గా మారి శరీరమంతటా రక్త సరఫరా వేగవంతమవుతుందని నిపుణులు అంటున్నారు. దీంతో శరీర భాగాల పనితీరు మరింత మెరుగుపడుతుంది. గుండె జబ్బులు రాకుండా ఉంటుంది. గోరు వెచ్చని నీళ్లు జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. పేగు కండరాలను సడలించి, ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. శరీరం నిర్విషీకరణకు సహాయపడుతుంది.

గోరువెచ్చని నీరు శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. చల్లటి నీళ్ల కంటే వేడి నీళ్లు ఆహారం తొందరగా జీర్ణం అయ్యేలా చేస్తాయని తెలిపారు. ఇంకా వేడి నీళ్లు శరీర ఉష్ణోగ్రతను పెంచుతాయని.. ఫలితంగా జీర్ణప్రక్రియ ఆరోగ్యంగా మారి అధిక కేలరీలను ఖర్చు చేస్తాయని వివరించారు. ఇదే కాకుండా కడుపు నిండిన భావనను కలిగించి.. ఆహారం తీసుకునే మోతాదును తగ్గిస్తాయన్నారు. శరీరం లోపలి నుండి శుభ్రపరచబడుతుంది. చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. ఉదయాన్నే వేడి నీళ్లు తీసుకోవడం వల్ల శరీరాన్ని హైడ్రేట్రెడ్?గా ఉంచుతుంది. దీంతో ముఖంపై మొటిమలు, ముడతలను తగ్గించి చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. కొంతమంది దీనికి నిమ్మకాయ, తేనె కలుపుకుని తాగుతారు. వేడి నీరు రక్త నాళాలను విస్తరిస్తుంది. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇది గుండె ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. గుండె కండరాలపై ఒత్తిడిని తగ్గిస్తుంది మరియు రక్తపోటును నియంత్రిస్తుంది. బరువు తగ్గాలనుకుంటే గోరువెచ్చని నీరు సహాయపడుతుంది. కేలరీలు వేగంగా ఖర్చవుతాయి. సైనస్ సమస్యకు చెక్ పెడుతుంది.

## చింతలన్నీ దూరం చేసే దివ్యౌషధం..!



[illegible] తీసుకోవచ్చు. మధుమేహం ఉన్నవారు ఆహారంలో చింతచిగురు వాడితే.. శరీరంలోని గ్లూకోజ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. దీనిలో ఉండే సహజ పదార్థాలు ఇన్సులిన్ పని తీరును మెరుగుపరిచి రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. చింతచిగురు ఆకులు శరీరానికి శక్తినిచ్చే గుణాలు కలిగి ఉంటాయి. రక్తహీనత, శక్తి లోపం వల్ల వచ్చే కామెర్లకు ఇవి చాలా ఉపశమనం ఇస్తాయి. ఆకుల కషాయం లేదా రసం తాగడం వల్ల ఈ సమస్య నుండి ఉపశమనం పొందవచ్చు. చింతాకుల్లో విటమిన్ సి (ఆస్కార్బిక్ ఆసిడ్) ఎక్కువగా ఉంటుంది. ఇది స్కర్వీ అనే వ్యాధిని నివారించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా శరీరంలో విటమిన్ సి లోపం వల్ల వచ్చే మలినాలు, ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడుతుంది. చింతచిగురు రసాన్ని గాయాలపై లేదా దద్దుర్లు, చర్మ ఇన్ఫెక్షన్లపై రాస్తే అవి త్వరగా నయం అవుతాయి. దీనిలో ఉండే యాంటీ సెప్టిక్ గుణాలు చర్మంపై రక్షణ కవచంలా పని చేస్తాయి. పాలిచ్చే తల్లులు [illegible] చింతచిగురు ఉపశమనం ఇస్తుంది. దీని ఆకులను ఆహారంగా తీసుకోవడం ద్వారా గర్భాశయ సంబంధిత నొప్పులు తగ్గుతాయి. చింతచిగురు కిడ్నీ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది మూత్ర మార్గాలను శుభ్రంగా ఉంచి మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా సహాయపడుతుంది. అలాగే శరీరంలో వాయు, పిత్తం, కఫం సమతుల్యతను ఉంచడంలో చింతాకులు తోడ్పడతాయి. చింతాకుల్లో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల.. కీళ్ల నొప్పులు, వాపు వంటి సమస్యలకు చింతచిగురు సహజ చికిత్సగా ఉపయోగపడుతుంది. వృద్ధాప్యంలో వచ్చే నొప్పులకు ఉపశమనం అందించగల శక్తి దీనిలో ఉంటుంది. చింతచిగురు మన వంటల్లో మాత్రమే కాకుండా.. ఆరోగ్యానికి మేలు చేసే ఔషధంగా కూడా ఉపయోగపడుతుంది. కిడ్నీల ఆరోగ్యాన్ని కాపాడాలనుకునే వారు, శరీరంలోని వ్యాధులను నివారించాలనుకునే వారు ఈ చింతచిగురును ఆహారంలో భాగంగా తీసుకుంటే చాలా ప్రయోజనాలు పొందవచ్చు.

# సినిమా



## సూపర్ హీరో కాన్సెప్ట్‌తో ‘మిరాయ్’..

‘హనుమాన్’ సినిమాతో పాన్ ఇండియా వైడ్ గుర్తింపు తెచ్చుకున్న తేజ సజ్జా.. ఇప్పుడు మరోసారి సూపర్ హీరోగా అలరించేందుకు సిద్ధమైపోయాడు. ‘మిరాయ్’ మూవీతో రాబోతున్నాడు. తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. అలానే మూవీ కొత్త రిలీజ్ తేదీని కూడా ప్రకటించారు. తేజ సజ్జా హీరోగా నటిస్తున్న ‘మిరాయ్’లో పవర్‌ఫుల్ విలన్‌గా మంచు మనోజ్ కనిపించబోతున్నాడు. టీజర్ అయితే బందోబస్తుగా ఉంది. ప్రభాస్ ‘కల్కి’ తరహాలో త్రేతా యుగం, కలియుగం మధ్య ఏదో లింక్ ఉన్నట్లు చూపించారు. విజువల్స్ మాత్రం టాప్ నాచ్ ఉన్నాయి. అలానే లొకేషన్స్ కూడా అదిరిపోయాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ భారీ బడ్జెట్?తో నిర్మించింది. తొలుత అనుకున్నట్లు ఆగస్టు 1న కాకుండా సెప్టెంబరు 5న ఏడు భాషల్లో రిలీజ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. మరి తేజ సజ్జా ఈసారి హిట్ కొడితే.. పాన్ ఇండియా వైడ్ హీరోగా సెటిలైపోవచ్చు. విలన్‌గా మనోజ్ కూడా అంచనాలు పెంచేలా కనిపించాడు. చివర్లో రాముడి ఎంట్రీ ఉందన్నట్లు చూపించి ఆసక్తి పెంచారనే చెప్పొచ్చు.

## కథ నచ్చడంతో నేనే నిర్మించా: రూపేష్



“ప్రస్తుతం మన సినిమాల్లో స్వచ్ఛమైన ప్రేమను చూపించడం లేదు. మా ‘షష్టిపూర్తి’ చిత్రంలో కుటుంబ అంశాలతో పాటు అన్ని రకాల భావోద్వేగాలను చూపించాం. అలాగే అందమైన ప్రేమకథ కూడా ఉంది. ఇందులోని పాత్రల్ని చూస్తే తమని తాము చూసుకున్నట్టుగా ప్రేక్షకులు కనెక్ట్ అవుతారు” అని హీరో%-%నిర్మాత రూపేష్ తెలిపారు. రాజేంద్ర ప్రసాద్, అర్చన ప్రధాన పాత్రల్లో, రూపేష్, ఆకాంక్షా సింగ్ జంటగా నటించిన చిత్రం ‘షష్టిపూర్తి’. పవన్ ప్రభ దర్శకత్వంలో మా ఆయి ప్రొడక్షన్స్‌పై రూపేష్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 30న రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో రూపేష్ విలేకరులతో మాట్లాడుతూ%-% “షష్టిపూర్తి’ కథను రాజేంద్ర ప్రసాద్‌గారి కోసమే పవన్ ప్రభ రాసుకున్నారు. ఆయన కొడుకు పాత్ర కోసం నన్ను సంప్రదించారు. పవన్‌గారు చెప్పిన ఈ కథ బాగా నచ్చడంతో ఈ కథని రాజీ పడకుండా తీయాలనే ఆలోచనతో నేనే నిర్మించాను. ఔట్‌పుట్ చూసుకున్నాక... కథ విన్నప్పుడు కంటే రెండింతల సంతృప్తి కలిగింది. పవన్‌గారు అంత బాగా తెరకెక్కించారు. మా చిత్రానికి ఇళయరాజా, తోట తరణివంటి పెద్ద సాంకేతిక నిపుణులు పని చేయడంతో బడ్జెట్ అనుకున్న దాని కంటే ఎక్కువైంది. అయితే ఆ ఖర్చు అంతా తెరపై కనిపిస్తుంది. మా ఆయి ప్రొడక్షన్స్ అంటే మా అమ్మ ప్రొడక్షన్ అని అర్థం. నేను నటించిన తొలి చిత్రం ‘22’. అయితే ముందుగా ‘షష్టిపూర్తి’ విడుదలవుతోంది. ‘22’ని కూడా విడుదలకు సిద్ధం చేస్తున్నాం. నా తర్వాతి సినిమాలకు రెండు మూడు కథలు సిద్ధంగా ఉన్నాయి” అని చెప్పారు.



## ఆ సినిమాకి వెళ్తే హీరో కార్తీని థియేటర్ నుండి బయటకు నెట్టేశారా!

సూర్య తమ్ముడిగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి ఆ తర్వాత తనదైన టాలెంట్‌తో మంచి పేరు ప్రఖ్యాతలు అందిపుచ్చుకున్నాడు హీరో కార్తి. పరుత్తివీరన్ (2007) సినిమాతో నటుడిగా అడుగుపెట్టిన కార్తీ అంతకముందు మణిరత్నం దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించాడు. కార్తి సినిమాలకి తమిళంలోనే కాక తెలుగులోను మంచి క్రేజ్ ఉంది. ఆయన పలు తెలుగు సినిమాలలోను నటించి మెప్పించాడు. హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తూ పోతున్నారు కార్తి. ఇప్పుడు ఆయనకి సంబంధించిన ఒక ఆసక్తికరమైన వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. కార్తీకి చిన్నప్పటి నుండి సినిమాలు అంటే చాలా పిచ్చి. ఏ కొత్త సినిమా వచ్చిన వెంటనే చూడాల్సిందే. కాలేజీ రోజుల్లో చదువుకునేటప్పుడు ‘రంగీలా’ సినిమాని ఎన్నిసార్లు చూశానో లేక్కే లేదు అంటూ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. ఇక ఆ సినిమాలోని తన్హా తన్హా పాటకు ఫిదా అయిపోయి తరుచూ థియేటర్‌కి వెళ్లి ఆ పాటని చూసేవాడట. ఒకసారి టిక్కెట్‌కి డబ్బులు లేకపోవడం వలన దొంగచాటుగా థియేటర్‌కి వెళ్ళాను. నా హడావిడి చూసి థియేటర్ సిబ్బంది టిక్కెట్ అడగడంతో నా దగ్గర లేదని చెప్పాను. దాంతో నన్ను బయటకి గెంటేశారు. అప్పుడు పంతానికి పోయి ఆ నెక్స్ట్ షోకే టిక్కెట్ తీసుకుని మళ్లీ సినిమా చూశా అని తన చిన్ననాటి ఘటనను గుర్తుచేసుకున్నారు కార్తి. కేవలం సినిమా కోసమే కాదు, సంగీతంపై తనకున్న ఇష్టం అలా ఉండేదని కార్తి వెల్లడించారు. ఇక కాలేజీ చదివే రోజుల్లో టికెట్ లేకుండా వెళ్లిన కార్తి, ఇప్పుడు కోలీవుడ్?లో స్టార్ హీరోగా ఓ వెలుగు వెలుగున్నారు. ‘ఆవారా’ సినిమాతో అదరగొట్టిన కార్తి ఆ తర్వాత ‘యుగానికి ఒక్కడు’, ‘ఊపిరి’ ‘శకుని’, ‘ఖాకీ’, ‘ఖైదీ’ సినిమాలతో తనకంటూ ఫ్యాన్ బేస్ ఏర్పర్చుకున్నారు.

## కన్నప్ప నుంచి ‘శ్రీకాళహస్తి’ ఫుల్ సాంగ్ విడుదల




టాలీవుడ్ నటుడు మంచు విష్ణు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ‘కన్నప్ప’ చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. జూన్ 27న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, విడుదలకు నెల రోజుల సమయం మాత్రమే ఉండటంతో ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేశారు మంచు విష్ణు. ఈ నేపథ్యంలోనే సినిమాలోని ఒక ప్రత్యేక భక్తి గీతాన్ని తాజాగా విడుదల చేశారు మేకర్స్. ‘కన్నప్ప’ చిత్రం నుండి “శ్రీకాళహస్తి” అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ భక్తి గీతానికి ఒక ప్రత్యేక ఆకర్షణ తోడైంది. మంచు విష్ణు కుమార్తెలు అరియానా, వివియానా ఈ పాటను ఆలపించారు. వారి గాత్రం ఈ పాటకు మరింత ఆధ్యాత్మికతను జోడించిందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. స్టీఫెన్ దేవస్సీ ఈ పాటకు అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ఈ ఆధ్యాత్మిక గీతం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటూ, సినిమాపై అంచనాలను పెంచుతోంది. ముకేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ మరియు అవా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై నిర్మించారు.



## ఆ సినిమా ఎందుకు చేశావ్ అని అడిగారు

బిగ్‌బాస్ 2వ సీజన్‌లో పాల్గొని గుర్తింపు తెచ్చుకున్న నందిని రాయ్.. తర్వాత చాలా సినిమాల్లో నటించింది. కానీ దళపతి విజయ్ ‘వారసుడు’ చేసి మాత్రం తప్పు చేశానని అంటోంది. అందుకు గల కారణాన్ని కూడా చెప్పుకొచ్చింది. మోడల్‌గా కెరీర్ మొదలుపెట్టిన ఈమె.. మిస్ ఆంధ్రప్రదేశ్‌గానూ నిలిచింది. ప్రస్తుతం అడపాదడపా చిత్రాల్లో నటిస్తోంది. ఎక్కువగా బోల్డ్ రోల్స్ చేస్తూ ఫేమస్ అయింది. వారసుడు చిత్రంలో నటించడం గురించి మాట్లాడిన నందిని రాయ్.. ‘విజయ్ సర్ ‘వారసుడు’లో నాది చిన్న రోల్ కాదు. నెరేషన్ ఇచ్చినప్పుడు ప్రకాశ్ రాజ్ కూతురు పాత్ర, శ్రీకాంత్‌ని రెచ్చగొట్టి అతడి కుటుంబాన్ని విడదీయాలి. ఇదంతా షూటింగ్ కూడా చేశారు. కానీ ఎడిటింగ్‌లో సీన్లన్నీ తీసేశారు. మొత్తంగా చూస్తే మూవీలో 2 నిమిషాలు కూడా లేదు నా పాత్ర. రిలీజ్ తర్వాత ఎందుకు ఈ సినిమా చేశావ్ అనే ప్రశ్నలు వచ్చాయి. ఈ మూవీ చేసినందుకు మాత్రం బాధపడ్డాను. ఇదంతా నేను ఊహించలేదు. ఆ చిత్రం వల్ల నాపై నెగిటివ్ ఇంపాక్ట్ వచ్చింది. వారసుడు తరహా పాత్రలు మళ్లీ చేయను’ అని చెప్పుకొచ్చింది. 2011లో ‘040’ అనే తెలుగు సినిమాతో నందిని రాయ్ నటిగా మారింది. సుధీర్ బాబు ‘మోసగాళ్లకు మోసగాడు’ చిత్రంలో హీరోయిన్ రోల్ పడింది. కానీ పెద్దగా ఉపయోగపడలేదు. సిల్లీ ఫెలోస్, శివరంజని, సీఎస్ఐ సనాతన్, భాగ్ సాలే తదితర చిత్రాలైతే చేసింది గానీ గుర్తింపు మాత్రం అంతంత మాత్రంగానే వచ్చింది. అలానే తన అనారోగ్య సమస్యల గురించి కూడా నందిని రాయ్ బయటపెట్టింది. గతంలో స్నేహితులతో కలిసి గోవా వెళ్లినప్పుడు బీచ్‌లో ఎంజాయ్ చేస్తున్నా. నీటిలో ఒక గుడ్డ.. నా కాలికి పదేపదే తగులుతూ ఉంది. ఎన్నిసార్లు వదిలినా నా కాలికి చుట్టుకుంది. తీరా తీసి చూస్తే అందులో ఎవరికో చేతబడి చేసి రెండు బొమ్మలు, సూదులు గుచ్చి ఉన్నాయి. పువ్వులు, ఎవరిదో జుట్టు కూడా ఉంది. ఆ షాక్‌తో చాలా డిస్టర్బ్ అయ్యాను. మూడు రోజులు జ్వరంతో బాధపడ్డాను. దాని తర్వాత కొన్ని రోజులు అనారోగ్య సమస్యలు వేధించాయి. చావు మీద భయం వచ్చింది. దీంతో ఇంట్లో నుంచి బయటకు రావడానికి దాదాపు రెండేళ్లు పట్టింది. అప్పుడు సినిమా ఆఫర్స్ వచ్చినా అనారోగ్యం వల్ల చేయలేకపోయాయను. ఆ మూవీస్ చేసుంటే నాకు సక్సెస్ వచ్చి ఉండేదేమో అని భావోద్వేగానికి గురైంది.

# ఉగ్రవాదుల అంత్యక్రియల్లో ఆర్మీ అధికారులు

**సింగపూర్:** పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ బెనర్జీ ఎండగట్టారు. ఆ దేశ ఉగ్రవాదానికి సంబంధించి పబ్లిక్ డొమైన్‌లో ఎన్నో సాక్ష్యాలున్నాయని చెప్పారు. జాతీయ భద్రత, దేశ సార్వభౌమాధికారం అనేవి రాజకీయ విభేదాలకు అతీతమమని చెప్పారు. ఒక రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తిగా అధికారంలో ఉన్న ప్రభుత్వంతో తమకు విభేదాలు ఉండొచ్చని, కానీ నా దేశం, నా దేశ భద్రత విషయానికి వచ్చేటప్పటికి శక్తివంచన లేకుండా పోరాడతామని అన్నారు. దేశ ప్రయోజనాలే తమకు ముఖ్యమని, అలాంటి సందర్భాల్లో రాజకీయ ప్రయోజనాలను పట్టించుకోమని తెలిపారు. పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందనడానికి ఎన్నో సాక్ష్యాలు ఉన్నాయని, ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాక్ మిలటరీ ఉన్నతాధికారులు పాల్గొనడమే ఇందుకు బలమైన నిదర్శనమని అన్నారు. పబ్లిక్ డొమైన్‌లో అందరూ వీటిని చూశారని, ఇంతకంటే సాక్ష్యం ఏమి కావాలని ఆయన ప్రశ్నించారు. జాతీయ భద్రతకు సంబంధించిన కీలక మెసేజ్‌లను విస్తృత వ్యాప్తిలోకి తీసుకువస్తూ సోషల్ మీడియా సత్తా చాటుకుంటోదన్నారు. సంప్రదాయ దౌత్యం కంటే వేగంగా సోషల్ మీడియా దూసుకెళ్తోందని ప్రశంసించారు. ఇండియన్ హైకమిషనర్ శిల్పక్ అంబులే మాట్లాడుతూ, ఇండియా–సింగపూర్ మధ్య 60 ఏళ్ళుగా బలమైన సంబంధాలు కొనసాగుతున్నాయని అన్నారు. పరస్పరం మరింత సహకరించేదుకు డిజిటల్ స్పేస్,



స్కిల్లింగ్, హెత్, మారటైమ్, ఎయిర్ కనెక్టివిటీ, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి ఆరు కీలక రంగాలను గుర్తించామని చెప్పారు. జేడీయూ ఎంపీ సంజయ్ కుమార్ ఝా సారథ్యంలో సింగపూర్‌లో పర్యటిస్తున్న ఎంపీ ప్రతినిధుల బృందంలో అపరాజిత సారంగి (బీజేపీ), టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ, బ్రిజ్ లాలా (బీజేపీ), జాన్ బ్రిట్రాస్ (సీపీఎం), ప్రదాన్ బారుహ్ (బీజేపీ), హేమాంగ్ జోషి (బీజేపీ), సల్మాన్ ఖుర్షీద్, మోహన్ కుమార్ ఉన్నారు.


## మణిపూర్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం



**ఇంఫాల్:** మణిపూర్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ప్రభుత్వ ఏర్పాటునకు తాము సిద్ధంగా ఉన్నామని మాజీ మంత్రి తోక్చోమ్ రాధేశ్యామ్ బుధవారం ప్రకటించారు. ఈ మేరకు తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో కలిసి బుధవారం ఆయన ఆ రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లాను కలిశారు. గవర్నర్‌తో భేటీ అనంతరం రాధేశ్యామ్ మీడియాతో మాట్లాడారు. మొత్తం 44 మంది ఎమ్మెల్యేలు ప్రజాభీష్టం మేరకు మణిపూర్‌లో ప్రభుత్వ ఏర్పాటునకు సిద్ధంగా ఉన్నారు. ఈ విషయాన్ని గవర్నర్‌కు తెలియజేసేందుకు 10 మంది ఇక్కడికి వచ్చాం. అయితే ఈ విషయంలో తుది నిర్ణయం అధిష్టానం చేతుల్లోనే ఉంది" అని స్పష్టం చేశారు. సీఎం అభ్యర్థిపై ఏకాభిప్రాయం కుదిరిందా? అనే ప్రశ్నకు రాధేశ్యామ్ సమాధానం దాటవేశారు. 2023 మేలో మణిపూర్‌లో జాతుల మధ్య ఘర్షణలతో హింసాత్మక పరిస్థితులు ఏర్పడ్డాయి. దాదాపు 20 నెలలపాటు అవి కొనసాగాయి. ఈ అల్లర్లలో 250 మంది మరణించగా.. వేల మంది మణిపూర్ నుంచి ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ ఈ ఏడాది ఫిబ్రవరి 9వ తేదీన సీఎం పదవికి రాజీనామా చేశారు. అయితే.. సీఎం అభ్యర్థిపై రాష్ట్ర పార్టీలో ఏకాభిప్రాయం రాని నేపథ్యంలో రాష్ట్రపతి పాలన వైపే కేంద్రం మొగ్గుచూపింది. దీంతో ఫిబ్రవరి 13వ తేదీ నుంచి రాష్ట్రపతి పాలన అమలులోకి వచ్చింది. మణిపూర్ 2022 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 32 సీట్లు నెగ్గింది. మొత్తం 60 సీట్లకుగానూ బార్డర్ మెజారిటీ దక్కించుకున్నప్పటికీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ శాసనసభ పదవీకాలం 2027 వరకు ఉంది. అయితే హింస కారణంగా సీఎం రాజీనామాతో.. రాష్ట్రపతి పాలన విధించాల్సి వచ్చింది.

# కొవిడ్ మళ్లీ పెరగడానికి కారణమేంటీ? ఆందోళన అవసరమా?!

**ఇంటర్నెట్ డెస్క్:** దేశంలో కొవిడ్ కేసులు మళ్లీ కలకలం రేపుతున్నాయి. తాజాగా దేశంలోని పలు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు వెలుగుచూస్తున్నాయి. మంగళవారం రాత్రి నాటికి దేశంలో 1010 క్రియాశీల కేసులు ఉన్నట్లు కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ తెలిపింది. కొవిడ్ కొత్త వేరియంట్లు ఎన్‌బీ.1.8.1, ఎల్ఎఫ్.7లను భారత్‌లో గుర్తించినట్లు ఇండియన్ సార్స్–కోవ్–2 జీనోమిక్స్ కన్సార్టియం ఇదివరకే వెల్లడించింది. ఇతర దేశాలతో పోలిస్తే.. మన దగ్గర వైరస్ వ్యాప్తి తక్కువగానే ఉన్నప్పటికీ జాగ్రత్తగా ఉండాలని వైద్యరంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ మధ్య కాలంలో కొవిడ్ కేసులు పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయని నిపుణులు భావిస్తున్నారు. గతంలో ఇన్ఫెక్షన్లు సోకడం, టీకాలు వేసుకోవడం ద్వారా వచ్చిన రోగనిరోధక శక్తి క్షీణించడం కూడా ఒక కారణమని పేర్కొంటున్నారు. ఇమ్యూనిటీ క్షీణించడం ద్వారా వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వ్యక్తులు తిరిగి వైరస్ బారిన పడే అవకాశం ఉండొచ్చని విశ్లేషిస్తున్నారు. అయితే, జేఎన్.1 ఉపరకమైన ఎన్‌బీ 1.8.1 వంటి కొత్త వేరియంట్లు బాధితులపై తీవ్రమైన ప్రభావం చూపినట్లు మాత్రం ప్రస్తుతానికి ఎలాంటి రుజువల్లేవు.



### కొవిడ్ నిర్ధారణ పరీక్షలు విస్తృతం చేయాలి

ఇతర శ్వాసకోశ వ్యాధుల్లాగే కరోనా కూడా చల్లని, అధిక తేమతో కూడిన పరిస్థితుల్లో వేగంగా వ్యాప్తి చెందే లక్షణం కలిగినదే. దేశంలోని అనేక నగరాల్లో సీజనల్ ఫ్లూ, ఇతర వైరల్ ఇన్ఫెక్షన్లు పెరుగుతున్న వాతావరణం కూడా కరోనా వ్యాప్తికి అనుకూలంగా ఉన్నట్లు కనబడుతోంది. మరీ ముఖ్యంగా దేశంలోని అనేక ప్రాంతాల్లో రుతుపవనాలు ముందుగానే రావడం వల్ల గాలిలో తేమ శాతం అధికంగా ఉండటం కూడా ఈ వైరస్ మళ్లీ వ్యాప్తి చెందడానికి కారణం కావొచ్చనే విశ్లేషణలూ వినబడుతున్నాయి. దీనికితోడు ప్రస్తుత పరిస్థితుల్లో కొవిడ్ టెస్టింగ్, జన్యుపరమైన నిఘా తగ్గడం వంటివీ మరో కీలకాంశమని పలు కథనాలు పేర్కొంటున్నాయి.

కొవిడ్–19ను ఎండమిక్‌గా గుర్తించినప్పటి నుంచి సాధారణ పరీక్షలు, జన్యుశ్రేణిపై విశ్లేషణలు, పర్యవేక్షణ కొరవడిన నేపథ్యంలో ఈ వైరస్ మళ్లీ వ్యాపించడానికి కారణమని పలువురు విశ్లేషిస్తున్నారు. సింగపూర్, ఇతర ఆగ్నేయాసియా దేశాల్లో ఇటవల కేసులు పెరుగుతున్నాయి. మే మాసం తొలి రోజుల్లో సింగపూర్‌లో దాదాపు 30శాతం మేర ఇన్ఫెక్షన్లు పెరిగాయి. అయితే, భారత్‌లో మాత్రం కొవిడ్ వ్యాప్తి ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రాంతానికి పరిమితమైనట్లు కనబడుతోంది. దేశంలో ప్రస్తుతం ఉన్న క్రియాశీల కేసుల్లో ఒక్క కేరళలోనే దాదాపు 43శాతం ఉండగా.. మహారాష్ట్ర 21శాతంతో రెండో స్థానంలో, దిల్లీ, గుజరాత్ , తమిళనాడు వరుసగా 10, 8, 7శాతాలతో తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. అయితే, ప్రపంచంలో కొవిడ్ కేసులు మళ్లీ పెరుగుతుండటంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం అప్రమత్తమైంది. ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న వేరియంట్‌లలో ఏదీ ఆందోళనకరమని నిర్ధారణ కాలేదు. దేశంలో తాజా పరిణామాల నేపథ్యంలో కొవిడ్ వ్యాప్తిని కట్టడి చేసేందు వైరస్ లక్షణాలు ఉన్నవారిని గుర్తించేందుకు టెస్టులు పెంచాలని ఆరోగ్యశాఖ సూచిస్తోంది. అలాగే, 60 ఏళ్లు పైబడిన వారు, ఇప్పటికే పలు అనారోగ్యాలతో బాధపడుతున్న వారు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య రంగ నిపుణులు సూచిస్తున్నారు. రద్దీ ప్రదేశాల్లో మాస్కులు ధరించడం, చేతులను శుభ్రంగా ఉంచుకోవడం, కొవిడ్ లక్షణాలు ఏవైనా కనిపిస్తే స్వీయ నిర్బంధంలోకి వెళ్లడం వంటి చర్యలు పాటించాలని కోరుతున్నారు.

## 14 పంటలకు ఎంఎస్‌పీ పెంపు..



**దిల్లీ:** కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఖరీఫ్ సీజన్‌లో వరి సహా 14 పంటలకు మద్దతు ధర పెంపునకు ఆమోదం తెలిపింది. 2025–26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి క్వింటాల్ వరిపై రూ.69 పెంచడంతో కనీస మద్దతు ధర రూ.2369కి చేరింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. గత 10–11 ఏళ్లలో ఖరీఫ్ పంటలకు ఎంఎస్‌పీ భారీగా పెంచినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కోసం ఎంఎస్‌పీ పెంపును కేంద్ర క్యాబినెట్ ఆమోదించిందన్నారు. ఆయా పంటలకు ఎంఎస్‌పీ కోసం రూ.2.7లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. రైతులకు వడ్డీ రాయితీ కింద రూ.15,642 కోట్లుతో పాటు అన్నదాతల పెట్టుబడిపై 50శాతం మార్జిన్ ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మరోవైపు, ఏపీలోని బద్వేల్– నెల్లూరు నాలుగు వరుసల రహదారి అభివృద్ధికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,653 కోట్లతో 108.134 కి.మీల పొడవున ఈ రహదారిని అభివృద్ధి చేయనుంది. బద్వేల్‌లోని గోపవరం నుంచి నెల్లూరు జిల్లాలోని గురివిందపూడి వరకు నిర్మాణం చేపట్టే ఈ కారిడార్‌తో కృష్ణపట్నం పోర్టుకు ప్రయాణ దూరం దాదాపు 33.9 కిలోమీటర్లు తగ్గనుంది. అలాగే, ఈ కారిడార్ నిర్మాణంతో భారీగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కేంద్రం తెలిపింది.

### ఏ పంటకు ఎంఎస్‌పీ ఎంత పెంచారంటే..

వరి సహా మొత్తం 14 ఖరీఫ్ పంటలకు క్వింటాల్‌పై కనీస మద్దతు ధర కేంద్రం పెంచింది. వీటిలో వరి సాధారణ, గ్రేడ్– ఏలకు రూ.69 పెంచగా.. జొన్నలు రూ. 328బీ సజ్జలు రూ.150బీ రాగులు రూ.596బీ మొక్కజొన్న రూ.175బీ కందిపప్పు రూ.450బీ పెసర రూ.86బీ మినుములు రూ.400బీ వేరుశెనగ రూ.480బీ పొద్దుతిరుగుడు రూ.441బీ సోయాబీన్ రూ.436బీ కుసుమలు రూ.579బీ వలిశలు (గడ్డినువ్వులు) రూ.820బీ పత్తి రూ.589 చొప్పున కనీస మద్దతు ధరను పెంచారు.

# కళ్లెదుటే శత్రువున్నా వెరవని నారీమణి.. 'సిందూర్'కు సిసలైన అర్థం నేహా భండారి

**జమ్మూ:** కంటికి కన్పించేంత దూరంలో శత్రువు.. దాడుల రూపంలో ముంచుకొస్తున్న ముప్పు.. అలాంటి సమయంలో ప్రత్యర్థికి ఎదురొడ్డి పోరాడటం అంటే అంత సులువైన విషయం కాదు. కానీ, ఆమె ఎదురునిలవడమే గాక.. తన సైన్యంతో శత్రుమూకలను తరిమికొట్టింది. ఆమే అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి ఆపరేషన్ సిందూర్ వేళ ఆమె చూపిన ధైర్య సాహసాలు అసమానం. ఆ సమయంలో అంతర్జాతీయ సరిహద్దుల్లో ఒక బోర్డర్ అవుట్‌పోస్ట్‌ను కమాండ్ చేసిన ఏకైక మహిళా బీఎస్ఎఫ్ అధికారి ఆమే కావడం విశేషం.

### ఎవరీ నేహా భండారి..?

ఉత్తరాఖండ్‌కు చెందిన నేహా భండారి 2022లో సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్)లో చేరారు. ఈమెది సైనిక కుటుంబ నేపథ్యం. తాత ఆర్మీలో పనిచేయగా.. తండ్రి సీఆర్పీఎఫ్‌లో పనిచేసి రిటైర్ అయ్యారు. తల్లి కూడా ప్రస్తుతం సీఆర్పీఎఫ్ విభాగంలోనే విధులు నిర్వర్తిస్తున్నారు. వీరి కుటుంబం నుంచి సైన్యంలో చేరిన మూడో తరం వ్యక్తి ఈమె. ప్రస్తుతం జమ్మూలోని అఖ్నూర్ సెక్టార్‌లో అంతర్జాతీయ సరిహద్దు వెంబడి పోస్ట్‌లో అసిస్టెంట్ కమాండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

### 150 మీటర్ల దూరంలో శత్రువు ఉన్నా..

నేహా విధులు నిర్వర్తిస్తున్న పోస్ట్‌కు కేవలం 150 మీటర్ల దూరంలోనే పాకిస్థానీ పోస్టు ఉంది. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి తర్వాత నుంచే ఈ సరిహద్దుల్లో అలజడి వాతావరణం కొనసాగిన సంగతి తెలిసిందే. ఇక, 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాక్ రేంజర్లు మన భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకుని కాల్పులకు పాల్పడ్డారు. వాటిని నేహా నేతృత్వంలోని బృందం సమర్థంగా ఎదుర్కొంది. మరో ఆరుగురు మహిళా కానిస్టేబుళ్లతో కలిసి శత్రు దాడిని ఆమె తిప్పికొట్టారు. "అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో విధులు నిర్వర్తించినప్పటికీ.. చాలా గర్వంగా ఉంది. నా ఆధ్వర్యంలో మూడు పోస్టులు ఉన్నాయి. అక్కడి సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పాక్ దాడులను ఎదుర్కొన్నాం. శత్రు సైన్యం లొకేషన్లను టార్గెట్ చేసి అందుబాటులో ఉన్న ప్రతి ఆయుధంతో ప్రతిదాడి చేశాం. మా సిబ్బందిలో ప్రతి ఒక్కరూ ఏ మాత్రం వెరవకుండా నిలిచారు. ఎందుకంటే మేం పనిచేస్తున్నది దేశ ప్రజల రక్షణ కోసం" అని ఆమె పీటీఐతో మాట్లాడుతూ గర్వంగా తెలిపారు. "పురుష సిబ్బందితో పోలిస్తే మహిళలు ఏమాత్రం తక్కువ కాదని నిరూపించాం. నాతో పాటు 18–19 మహిళా బోర్డర్ గార్డులు ఉన్నారు. ఇందులో ఆరుగురు గన్ పొజిషన్లలో ఉంటూ శత్రు దాడిని నేరుగా ఎదుర్కొన్నారు. పాక్ వైపు నుంచి వస్తున్న డ్రోన్లు, మోర్టార్ షెల్స్‌ను మేమంతా సమర్థంగా కూల్చేశాం" అని నేహా వెల్లడించారు. వీరి బృందంపై బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శశాంక్ ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. "ఆపరేషన్ సిందూర్ సమయంలో బీఎస్ఎఫ్‌లోని మహిళా సిబ్బంది అద్వితీయ పాత్ర పోషించారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బెటాలియన్ హెడ్‌క్వార్టర్స్‌కు వెళ్లేందుకు వారికి అవకాశం ఉన్నప్పటికీ.. ఫార్వర్డ్ పోస్ట్‌లోనే ఉన్నారు. పురుష సిబ్బందితో సమానంగా విధులు నిర్వర్తించి శత్రువులకు గట్టిగా బుద్ధి చెప్పారు. 'ఆపరేషన్ సిందూర్'కు అసలైన నిదర్శనంగా నిలిచారు" అని ఆయన ప్రశంసించారు.



## పాపం కమల్ హాసన్.. సిద్ధరామయ్య సెటైర్లు

**బెంగళూరు:** కన్నడ భాష తమిళం నుంచే పుట్టిందన్న ప్రముఖ నటుడు కమల్ హాసన్ వ్యాఖ్యలపై కన్నడనాట తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం అన్నాయి. ఈ క్రమంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కమల్ కామెంట్‌పై స్పందించారు. కన్నడ భాషకు ఎంతో చరిత్ర ఉంది. పాపం కమల్ హాసన్‌కు ఆ విషయం తెలియకపోయి ఉండొచ్చు అంటూ సిద్ధరామయ్య అన్నారు. మరోవైపు కర్ణాటక బీజేపీ చీఫ్ విజయేంద్ర యడియూరప్ప సైతం కమల్ వ్యాఖ్యపై మండిపడ్డారు. "మాతృభాషను ప్రేమించడం మంచిదే అయినా.. ఇతర భాషలను అవమానించడం సరైంది కాదని అన్నారాయన. ఇది కన్నడ ప్రజలను మాత్రమే కాదు.. శివరాజ్ కుమార్ లాంటి అగ్రనటుడిని కూడా అవమానించడమే. కన్నడ ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించిన కమల్ తక్షణమే క్షమాపణలు చెప్పాలి" అని విజయేంద్ర డిమాండ్ చేశారాయన. చెన్నైలో జరిగిన థగ్ లైఫ్ చిత్ర ఈవెంట్‌లో కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్‌ను ఉద్దేశిస్తూ "మీ భాష(కన్నడ) కూడా తమిళం నుంచే పుట్టింది' అని అన్నారు. ఈ కామెంట్‌పై ఇటు రాజకీయంగా, అటు సోషల్ మీడియాలోనూ కమల్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కన్నడ పరిరక్షణ సంస్థ కర్ణాటక రక్షణ వేదిక కమల్ వ్యాఖ్యలపై భగ్గుమంది. క్షమాపణలు చెప్పకపోతే సినిమా విడుదలను అడ్డుకుంటామని హెచ్చరించింది. మణిరత్నం డైరెక్షన్‌లో కమల్ హాసన్, శింబు, త్రిష, అభిరామి లీడ్ రోల్స్‌లో నటించిన థగ్ లైఫ్ సినిమా జూన్ 5వ తేదీన విడుదల కావాల్సి ఉంది.



Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.